మీడియాకు సంబంధించిన అన్ని విషయాల కోసం 9246213493
సహాయ
మీడియా సర్వీసు రి.
3-7-255,మన్సూరాబాద్,ఎల్బీనగర్,హైదరాబాద్-68



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

అనుక్షణం
# నవభూమి
ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
Navabhoomi daily fallows..

హైదరాబాద్ | 23 గురువారం | అక్టోబర్ 2024 | పేజీలు 8-12 | వెల: రూ.6 | సంపుటి:3 సంచిక: 38







# అధ్యక్ష తరహా పాలన?

- జమిలి ఎన్నికలు అంటే అధ్యక్ష తరహా పాలన?
- ఒకే సారి ఎన్నికలు జరిగితే జాతీయ పార్టీలకే ఛాన్స్
- ఎన్నికల బరిలో ఉండేది రెండు జాతీయ పార్టీలే
- దాంతో ప్రాధాన్యత తగ్గనున్న ప్రాంతీయ పార్టీలు
- జమిలి ఎన్నికలొస్తే అధ్యక్ష పాలన అంటున్న సీపీఎం
- ప్రజా సంఘాల వారిదీ ఇదే వాదన



2



**న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో**

భారతదేశ రాజ్యాంగంలో అధ్యక్షుడు పేరున పాలన సాగుతుంది. పాలించేది ప్రధానమంత్రి. ఆయన ప్రజల నుంచి వస్తారు. భారతదేశ రాజ్యాంగంలో అధ్యక్షుడు పేరున పాలన సాగుతుంది. పాలించేది ప్రధానమంత్రి. ఆయన ప్రజల నుంచి వస్తారు. ఇది బ్రిటిష్ రాజ్యాంగం తరహాలోనిది. అక్కడ రాజు ఉంటారు. వారిని గౌరవ స్థానంలో ఉంచి ప్రధానమంత్రి వారి పేరిట పాలన చేస్తారు. ఇక అమెరికాలో అధ్యక్ష తరహా పాలన ఉంది. అలాగే చైనాలో అధ్యక్షుడే పాలకుడు. అక్కడ పూర్తి ఆధిపత్యంతో పాలన సాగుతుంది. ఇలా అనేక దేశాలు ఉన్నాయి. భారత్ మాత్రం దాదాపుగా ఎనిమిది దశాబ్దాలుగా ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఇదే తరహా పాలనా విధానం అవలంబిస్తోంది. అయితే జమిలి ఎన్నికల తరువాత అధ్యక్ష తరహా పాలన వస్తుందని పలువురు సందేహిస్తు న్నారు. నిజంగా అలా జరుగుతుందా దానికి ఎంత వరకూ అవకాశాలు ఉన్నాయని కనుక చూస్తే ముందుగా జమిలి ఎన్నికల గురించి తీసుకుంటే దేశంలోని 28 రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాలు కేంద్రంలోని లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తారు. ఈ ఎన్నికలలో జాతీయ పార్టీలదే ప్రభావం ఉంటుంది. జాతీయ పార్టీల మధ్య సమరంతో ప్రాంతీయ పార్టీలు పూర్తిగా ఇరుకున పడతాయి. అంతే కాదు ఆ పార్టీలు ఉనికి కోసం ఏదో ఒక జాతీయ పార్టీతో పొత్తు కట్టాల్సి ఉంటుంది. లేకపోతే మనుగడకే ఇబ్బంది ఎదురవుతుంది. ఈ క్రమంలో జాతీయ పార్టీలే నెగ్గుతాయి. లేదా వారు నాయకత్వం వహించే కూటములే అధి కారంలోకి వస్తాయి. దాంతో స్థానికంగా ప్రాం తీయ ఆకాంక్షలకు అవకాశం కానీ అధికారం కానీ బాగా తగ్గిపోతుంది అన్న చర్చ ఉంది. ఇక అధ్యక్ష తరహా పాలన అంటే దేశాధ్యక్షుడిని నేరుగా ప్రజలు ఎన్నుకోవడం అన్న మాట. అలా ఎన్నుకున్న తరువాత ఆయనే మంత్రి వర్గాన్ని కేంద్రంలో ఏర్పాటు చేస్తారు. తాను సిఫార్సు చేసిన వారితోనే పాలన

# చోటా రాజన్‌కు బెయిల్

- గ్యాంగ్‌స్టర్,అండర్ వరల్డ్ డాన్ చోటారాజన్‌కు బాంబే హైకోర్టు బెయిల్
- 2001లో హెూటల్ యజమాని హత్య కేసులో చోటారాజన్ దోషిగా తేలడంతో జీవిత ఖైదు విధించిన ఎంసీఓసీఏ కోర్టు
- తాజాగా శిక్షను రద్దు చేస్తూ బాంబే హైకోర్టు బెయిల్ మంజూరు

2



**దిల్లీ-నవభూమిబ్యూరో:** ఒకప్పటి అండర్‌వరల్డ్ డాన్‌గా పేరొందిన చోటా రాజన్‌కు బాంబే హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. 2001లో హెూటల్ యజమాని జయాశెట్టి హత్య కేసులో చోటా రాజన్ దోషిగా తేలడంతో జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఎంసీవోసీఏ కోర్టు వెలువరించడంతో నాటినుంచి జైలు శిక్ష అనుభవిస్తున్నారు.

తాజాగా ఆ శిక్షను రద్దు చేస్తూ బాంబే హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరుచేసింది. న్యాయమూర్తులు రేవతి మోహితే దేరే, పృథ్వీరాజ్ చవాన్‌లతో కూడిన డివిజన్ బెంచ్ చోటారాజన్‌కు బెయిల్ ఇవ్వడం కోసం రూ.లక్ష బాండ్ ఇవ్వాలని ఆదేశించింది. అయితే అతడిపై ఉన్న ఇతర క్రిమినల్ కేసుల వల్ల ఆయన ప్రస్తుతం జైల్లోనే ఉంటారని పేర్కొంది. కాగా దాదాపు 20 సంవత్సరాలుగా పరారీలో ఉన్న గ్యాంగ్‌స్టర్ ప్రసాద్ పూజారిని ఈ ఏడాది మార్చిలో ముంబయి క్రైం పోలీసులు ఎట్టకేలకు

# ఇసుక ఉచితం

- ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దు..
- దీంతో సర్కార్‌కు రూ.240 కోట్లు భారం
- శారదాపీఠం భూ కేటాయింపులు రద్దు..
- దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం
- ఫ్రీ సిలిండర్ పథకం ద్వారా సర్కారుపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం


2



**అమరావతి-నవభూమిబ్యూరో:** సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ మంత్రి వర్గం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది.నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు. ఒకేసారి 3 సిలిండర్లు తీసుకోకుండా ప్రతి 4 నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు.

# ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు

- అప్పట్లో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు
- ప్రస్తుతం స్మార్ట్ మీటర్లను బిగించేందుకు అడుగులు
- డిసెంబర్ నుంచి అన్ని ఇళ్లకు స్మార్ట్ మీటర్ల బిగింపు
- ప్రత్యేక నియామకాలు చేపట్టి,వారికి శిక్షణ



2

**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటుకు రంగం సిద్ధమైంది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ప్రస్తుత సీఎం చంద్రబాబు ఈ ప్రతిపాదన వ్యతిరేకించారు. ఇప్పుడు ఈ స్మార్ట్ మీటర్ల ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి.డిసెంబర్ నుంచి అన్ని రకాల కనెక్షన్లకు ఈ తరహా మీటర్లు అందుబాటులోకి రానున్నాయి. ఇందు కోసం ప్రత్యేకంగా నియామకాలు చేసి.. వారికి శిక్షణ ఇస్తున్నారు. టార్గెట్లు ఫిక్స్ చేసి స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రారంభించేలా కసరత్తు జరుగుతోంది.

**విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు:** ఏపీలో విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తు న్నారు. వీటి ఏర్పాటు పైన భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. రాష్ట్రంలోని పలు డిస్కంలకు ఆదానీ స్మార్ట్ మీటర్లు చేరుకున్నాయి. ఈ మీటర్లను బిగించేందుకు అవసరమైన సిబ్బంది నియామకం కోసం ప్రత్యేకంగా కన్సల్టెన్సీని ఏర్పాటు చేసారు. ఈ సంస్థ నియామక ప్రక్రియ చేపట్టింది. కాంట్రాక్టు విధనాంలో సిబ్బందిని తీసుకొని వారికి విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నారు. ప్రత్యేక సిబ్బందితో:ఎల్‌టి, హెచ్‌టిలతోపాటు ట్రాన్స్‌ఫార్మర్లను బిగించేందుకు అనుభవం ఉన్న వారికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే విజయవాడ, ఒంగోలు జిల్లాలకు అవసరమైన సిబ్బందికి ఇంటర్వ్యూలు పూర్తి చేశారు. ఇపిడిసిఎల్ పరిధిలోని రాజమండ్రిలో ఈ నెల 22వ తేదిన నిర్వహించనున్నారు. ఎంపిక చేసిన జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా మీటర్ల బిగింపు పనులను వీరు చేపట్టనున్నారు. అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో తీసుకునే వర్కర్లకు రూ.24 వేలు, సూపర్‌వైజర్లకు రూ.45 వేల ప్రారంభ వేతనం ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.

**డిసెంబర్ నుంచి:** వీరికి డిసెంబర్ ఒకటోతేదీ నుండి విధుల్లోకి హాజరవ్వాలని కన్సల్టెన్సీ ప్రతినిధులు సూచిస్తున్నారు. తొలివిడతలో సర్వే

## అమోయ్‌కుమార్‌ను
# ప్రశ్నించిన ఈడీ

- ఏడున్నర గంటలపాటు ప్రశ్నించిన ఈడీ
- గతంలో రంగారెడ్డి జిల్లా భూముల కేటాయింపులో అక్రమాలు జరిగాయన్న కేసులో అమయ్‌కు ఈడీ నోటీసులు
- నాగారంలో బూదాన్‌కు చెందిన 42 ఎకరాల భూమిని
- అక్రమంగా బదలాయించినట్లు ఆరోపణలు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** ఐఏఎస్ అధికారి ఆమోయ్ కుమార్ ఈడీ విచారణ ముగిసింది. మీడియా కంట పడకుండా ఉదయం 8గంటలకే ఆయన ఈడీ కార్యాలయానికి చేరుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5.30గంటల వరకు ఏడున్నర గంటలపాటు సుదీర్ఘంగా ఈడీ అధికారులు ఆమోయ్‌కుమార్‌ను ప్రశ్నించారు. గతంలో రంగారెడ్డి జిల్లా భూముల కేటాయింపులో అక్రమాలు జరిగాయన్న కేసులో ఆమోయ్ కుమార్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్

# నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు వద్దు

- కూల్చివేతలపై కేఏ పాల్ పిటిషన్...
- హైడ్రాకు హైకోర్టు కీలక ఆదేశాలు
- పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని
- ప్రభుత్వానికి, హైడ్రాకు ఆదేశాలు



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ అంటూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే హైడ్రా నగరంలో కూల్చివేతలు చేపడుతోందంటూ, ఈ కూల్చివేతలను ఆపేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ వేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టవద్దని హైడ్రాకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ప్రత్యామ్నాయం చూసుకునే వరకు బాధితులకు సమయం ఇవ్వాలని తేల్చి చెప్పింది.

పార్టీ ఇన్ పర్సన్‌గా కేఏ పాల్ స్వయంగా వాదనలు వినిపించారు. మూసీ బాధితులకు ఇళ్లు కట్టించిన తర్వాతే కూల్చివేతలు చేపట్టాలని హైడ్రాను హైకోర్టు ఆదేశించింది. అయితే, మూసీ బాధితులకు ఇళ్ళు కేటాయించిన తర్వాతే కూల్చివేతలు చేపడుతున్నట్లు అడిషనల్ అడ్వోకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రాకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా అనురాధ

- అనేక మంది పేర్లను పరిశీలించినా చివరకు రిటైర్డ్ ఐపీఎస్ అధికారిణి అనురాధ పేరు ఖరారు
- 2014లో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వంలో అనురాధ ఇంటలిజెన్స్ చీఫ్‌గా నియమితులైన తొలి మహిళా అధికారి
- అనురాధ ఏపీలో హెూం శాఖ కార్యదర్శిగా కీలక బాధ్యతలు

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను ఖరారు చేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు సమయం నుంచి పలువురి పేర్లు రేసులో ఉన్నాయి.రిటైర్డ్ డీజీపీల పేర్లు పరిశీలనలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల సమయంలో పరీక్షల నిర్వహణ.. ఉద్యోగాల భర్తీ పైన ఇచ్చిన హామీలిచ్చారు. దీంతో. ఏపీపీఎస్సీ కీలకంగా మారుతోంది. ఈ సమయంలో అనేక చర్చల తరువాత ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా రిటైర్డ్ ఐపీఎస్ అధికారిణి అనురాధను చంద్రబాబు ఎంపిక చేసారు.

**అనురాధ ఎంపిక:** ఏపీ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఛైర్మన్ రిటైర్డ్ మహిళా ఐపీఎస్ అనురాధను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర విభజన తరువాత 2014లో ఏర్పడిన చంద్రబాబు ప్రభుత్వంలో అనురాధ ఇంటలిజెన్స్ చీఫ్‌గా నియమితులైన తొలి మహిళా అధికారిగా నిలిచారు. అయితే, ఆ తరువాత అనురాధ స్థానంలో ఏబీ వేంకటేశ్వర రావును చంద్రబాబు నిఘా చీఫ్ గా నియమించారు. అనురాధ ఏపీలో హెూం శాఖ కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో శాంతి భద్రతల అదపు డీజీగా వ్యవహరించారు.

**ఏపీపీఎస్సీ ప్రక్షాళన:** ఐపీఎస్ అధికారిగా సమర్థవంతంగా పని చేసిన అనురాధను ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా నియమిస్తూ ప్రభుత్వం చేసిన సిఫార్సుకు గవర్నర్

# క్షమాపణ చెప్పాలి

- బండి సంజయకు కేటీఆర్ నోటీసులు
- వారంలోగా క్షమాపణలు చెప్పాల్సిందే
- బండి సంజయ్ తనపై తప్పుడు ఆరోపణలు
- బండి సంజయ్ నిరాధారణ ఆరోపణలు చేశారు



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో:**తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మంత్రి కొండా సురేఖ తన పైన చేసిన వ్యాఖ్యలతో కేసు దాఖలు చేసిన కేటీఆర్..ఇప్పుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు నోటీసులు పంపారు.

తాను డ్రగ్స్ తీసుకుంటానంటూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు.. తన పరువుకు నష్టం కలిగించాయని కేటీఆర్ ఆరోపించారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు.

బండి ఆరోపణలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కు లీగల్

# వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

**వయనాడ్-నవభూమిబ్యూరో:**కాంగ్రెస్ ప్రధాన కార్య దర్శి ప్రియాంకా గాంధీ వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే.

దానిలో భాగంగా బుధవారం ఆమె నామినేషన్ వేశారు. తల్లి సోనియా గాంధీ, సోదరుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ సీనియర్ నేతలు వెంట రాగా ఆమె నామినేషన్ పత్రాలు సమర్పించారు.

"నేను 17 ఏళ్ల వయసులో ఉన్నప్పుడు తొలిసారి -2లో



## మేడారం మీదుగా
# రైల్వే ప్రాజెక్ట్

- పనుల్లో వేగం పెంచిన కేంద్రం!



2

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణా రాష్ట్రంలో రైల్వే ప్రగతిలో పరుగులు పెడుతుంది. ఇప్పటికే తెలంగాణా రాష్ట్రంలో ప్రజల అవసరాలకు తగ్గట్టు రైళ్ళ సంఖ్యను పెంచటం, కొత్త రైల్వే లైన్లు ఏర్పాటు చేయటం చేస్తున్న రైల్వే, రాష్ట్ర వ్యాప్తంగా అనేక రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ పథకంలో భాగంగా అభివృద్ధి చేసింది.

**వేగంగా మణుగూరు-రామగుండం రైల్వే లైన్ భూసేకరణ**

ఇదే క్రమంలో తెలంగాణా రాష్ట్ర రైల్వే పురోగతికి పెద్ద పీట వేస్తున్న కేంద్రం తెలంగాణ రాష్ట్రంలోని మణుగూరు-రామగుండం రైలు మార్గంలో ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణకు అనుమతించినందున ఇప్పుడు పనులు వేగంగా జరుగుతున్నాయి.

# జగన్ బాధ్యత లేని వ్యక్తి

- వైకాపాకు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా
- జగన్‌పై తీవ్ర విమర్శలు..'గుడ్ బుక్' పేరుతో మరోసారి జగన్ మోసం
- వైకాపా పాలనలో మాజీ సీఎం జగన్ ప్రజలను అన్నివిధాలుగా మోసం

2



**గుంటూరు-నవభూమిబ్యూరో:** వైకాపాకు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ మహిళా నేత, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు ఆమె దూరంగా ఉంటున్నారు.

ఈ క్రమంలో వైకాపాను ఆమె వీడారు. రాజీనామా లేఖను వైకాపా కార్యాలయానికి వాసిరెడ్డి పద్మ పంపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా అధ్యక్షుడు జగన్‌పై తీవ్ర విమర్శలు చేశారు.

**'గుడ్ బుక్' పేరుతో మరోసారి జగన్ మోసం**

"వైకాపా పాలనలో మాజీ సీఎం జగన్ ప్రజలను అన్నివిధాలుగా మోసం చేశారు. ప్రభుత్వ మద్యం పేరిట పేద ప్రజలను దోచుకున్నారు. ఐదేళ్ల పాలనలో

# వాయువ్యదిశగా 'దానా' తుపాను

- ఉత్తరాంధ్రకు వర్ష సూచన

**అమరావతి-నవభూమిబ్యూరో:** తూర్పు మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'దానా' తుపాను గడిచిన 8గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో వాయువ్య దిశగా కదులుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. బుధవారం సాయంత్రానికి పారాదీప్(ఒడిశా)కి 460 కి.మీ, ధమ్రా(ఒడిశా)కు 490 కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 540 కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందన్నారు. ఇది వాయువ్య దిశగా కదులుతూ గురువారం (అక్టోబర్ 24) తెల్లవారుజామునకు వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని 2లో

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
2 హైదరాబాద్ గురువారం 24, అక్టోబర్, 2024


## తెలంగాణలో బీసీ కులగణనపై వీహెచ్ కీలక కామెంట్లు..



**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు (%ఎ.ఖుజబుమిళ్తుము ఖుశి%) తెలిపారు. ఈనెల 28నుంచి అధికారులు ఇళ్లకు వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు. కులగణన జరగాలని చెప్పిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, గణన జరిగితే వెనకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఎప్పుడో చెప్పారని మాజీ ఎంపీ అన్నారు. రైతులు, విద్యార్థులు ఇలా అందరి సమస్యలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. " కులగణన చేసేందుకు గ్రామాలకు, మండలాలకు అధికారులు వస్తారు. ప్రజలు వివరాలు ఇచ్చి సహకరించాలి. బీసీ కులగణన జరిగితే వారి జనాభా ఎంతో తెలుస్తుంది. ఎస్సీ, ఎస్టీలు అందరూ వారి జనాభా తెలియాలని అడుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన తెలంగాణలో మొదలుపెట్టారు. గతంలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ ఈ కార్యక్రమానికి మద్దతు ఇచ్చారు. బీసీల పిల్లలు ఐఐటీ, ఐఐఎంలో చదువుతున్నారు. అందరూ కులగణనను వినియోగించుకోవాలి. వివరాలు ఇవ్వడం ద్వారా పంచాయతీ, మేయర్ ఎన్నికల్లో అందరికీ అవకాశం ఉంటుంది. ప్రధాని మోదీ పదేళ్ల నుంచి అధికారంలో ఉన్నారు. కానీ ఆయన ఇంతవరకూ కులగణన చేయలేదు. గణన జరిగితే బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ వస్తుంది" అని చెప్పారు.



## జగిత్యాల ఎపిసోడ్‌పై మంత్రి శ్రీధర్ బాబు స్పందన



**హైదరాబాద్-నవభూమి:** జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య, ఆ తరువాత జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జగిత్యాలలో కాంగ్రెస్ నేత గంగారెడ్డి మర్డర్‌పై సీరియస్‌గా ఉన్నామన్నారు. మర్డర్ ఎవరు చేసినా.. ఎవరు చేయించినా వదిలేది లేదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని తెలిపారు. జీవన్ రెడ్డితో ఇప్పటికే పీసీసీ చీఫ్ మాట్లాడారని తెలిపారు. "జీవన్ రెడ్డితో నేను కూడా మాట్లాడుతా" అని మంత్రి చెప్పారు. జీవన్ రెడ్డి పార్టీలో అత్యంత సీనియర్ నేత అని.. ఆయన సేవలను తాము వినియోగించుకుంటామన్నారు. పార్టీలో జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలిగించమని వెల్లడించారు. చనిపోయిన బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు."జీవన్ రెడ్డి కంటే ముందే మా కుటుంబం కాంగ్రెస్‌లో ఉంది. గంగారెడ్డి హత్యకు నాకు సంబంధం లేదు" అని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. వేరే కారణాలతోనే గంగారెడ్డి హత్య జరిగిందన్నారు. గంగారెడ్డి హత్యతో కొందరు రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. తాను జగిత్యాల అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. గంగారెడ్డి హత్యపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిందే అని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు.

మరోవైపు ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గంగారెడ్డి హత్యకు నిరసనగా జగిత్యాలలో నిరసనలు కూడా చేపట్టారు. ఒకానొక సమయంలో పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు జీవన్ రెడ్డి. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడే సమయంలోనూ ఎమ్మెల్సీ అసహనం వ్యక్తం చేశారు. "నా 40 ఏళ్ల రాజకీయ జీవితానికి కాంగ్రెస్ మంచి బహుమతి ఇచ్చింది. పార్టీలో కొనసాగడం సాధ్యం కాదు. ఇంతకాలం మానసికంగా అవమానాలకు గురైనా భరించా. ఇప్పుడు భౌతిక దాడులకు పాల్పడుతురు. దయచేసి నన్ను క్షమించండి అన్నా" అంటూ జీవన్ రెడ్డి ఫోన్ కట్ చేశారు. అంతేకాకుండా... "మీ పార్టీకి.. మీకు ఓ దండం.. మీ పార్టీలో నేను ఇక ఉండను.. ఇక నైనా బతక నివ్వండి" అంటూ విప్ లక్ష్మణ్ కుమార్‌తో వ్యాఖ్యలు చేశారు.

అయితే గంగారెడ్డి హత్యతో జగిత్యాల జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. హత్యకు నిరసనగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిరసనకు దిగారు. జగిత్యాలలోని పాత బస్టాండ్ ఆవరణలో నడి రోడ్డుపై కూర్చొని ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కూడా జీవన్‌రెడ్డితో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఎమ్మెల్సీ ధర్నా చేశారు. మరోవైపు గంగారెడ్డిని హత్య చేసిన నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అలాగే నిందితుడి నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. కాల్ డేటా, వాట్సాప్ డేటాను పరిశీలిస్తున్నారు. అలాగే పోలీసులతో నిందితుడికి సంబంధాలపై విచారణ కొనసాగుతోంది.

## కాళేశ్వరం విచారణ.. ఈఎన్‌సీపై ప్రశ్నల వర్షం

**హైదరాబాద్-నవభూమి:** కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. దాదాపు మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజ్ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు.

రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలకు లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని నాగేందర్‌ను కృష్ణన్ ప్రశ్నించారు. పరిమితికి మించి బ్యారేజీలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ ఈఎన్‌సీ నాగేందర్‌ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించింది.రామగుండం ఈఎన్‌సీ నిబంధనలు పాటించలేదని కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పినట్లు తెలుస్తోంది. రామగుండం ఈఎన్‌సీ స్టేట్ అండ్ సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదన్నట్లుగా కమిషన్ ముందు చెప్పారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లనే మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయా అని కమిషన్ ప్రశ్నించగా.. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకమైన సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు. 2021 జనవరిలో ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ టీం ఫామ్ అయిన తర్వాత రామగుండం ఈఎన్‌సీకి రిపోర్టు ఇచ్చామని తెలిపారు.ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఇచ్చిన రిపోర్ట్స్ పై ఎలాంటి యాక్షన్ రామగుండం ఈఎన్‌సీ తీసుకోలేదన్నారు. ఓ అండ్ ఎం ఇన్స్ట్రక్షన్ రిపోర్టును కమిషన్‌కు ఈఎన్‌సీ నాగేందర్ సబ్మిట్ చేశారు. సీడబ్ల్యూసీ మాన్యువల్ నిబంధనలు ఫాలో చేశారని కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఫాలో చేయలేదని నాగేందర్ సమాధానం ఇచ్చారు. ' పాటించారా?" అని అడుగగా.. లేదని ఆన్సర్ ఇచ్చారు. డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించారని అధికారులను కాళేశ్వరం కమిషన్ అడిగింది. నిర్మాణ సంస్థలు అగ్రిమెంట్ ఆపరేషన్స్ ప్రోటోకాల్ డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ ఫాలో అయ్యారా అన్న ప్రశ్నకు కాలేదని నాగేందర్ సమాధానం చెప్పారు. వెథర్స్ షెడ్యూల్ ఫాలో అయ్యారా అని ప్రశ్నించగా.. దానికి కూడా కాలేదనే ఈఎన్సీ సమాధానం చేశారు.

## అమోయ్‌కుమార్‌ను ప్రశ్నించిన ఈడీ

**(1వపేజీ తరువాయి)**భూముల బదిలీపై ఈడీ విచారణ కొనసాగుతోంది. రూ.వందల కోట్ల విలువైన 42 ఎకరాల భూమిని అక్రమంగా బదిలీ చేశారని ఆమోయ్‌కుమార్‌ను ఈడీ ప్రశ్నించినట్టు సమాచారం. గత ప్రభుత్వ హయాంలో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్‌గా ఆయన పనిచేశారు. ఈ మొత్తం వ్యవహారంలో అమోయ్ కుమార్ పాత్రపై నిజానిజాలు తేల్చేందుకు ఆయన్ను విచారించినట్టు తెలుస్తోంది.

# కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్



**హైదరాబాద్-నవభూమి:** కొండా సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి.. కోర్టులో కేటీఆర్
%ఖు=% ఎ హైదరాబాద్ : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కొండా సురేఖపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో కేటీఆర్ వాంగ్మూలాన్ని 30 నిమిషాల పాటు నమోదు చేసింది నాంపల్లి స్పెషల్ కోర్టు. కోర్టులో కేటీఆర్ వాంగ్మూలం.. సుదీర్ఘకాలం పాటు ప్రజా జీవితంలో ఉన్న నాకు కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం కలిగించాయి. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏమిటి అని, వాటి గురించి వివరాలు చెప్పగలరా అని కేటీఆర్‌ను జడ్జి ప్రశ్నించారు. అయితే ఒక మహిళ పట్ల తనకున్న గౌరవం నేపథ్యంలో కొండా సురేఖ సాటి మహిళ సమంతతో పాటు నాపై చేసిన అతినీచమైన అభ్యంతరకరమైన వ్యాఖ్యలను తిరిగి చెప్పడం ఇష్టం లేదని కేటీఆర్ అన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల తాలూకు పూర్తి రాతపూర్వక ఫిర్యాదును మీ ముందుంచానని కేటీఆర్ తెలిపారు. ఆమె వ్యాఖ్యలను నేరుగా నేను తన నోటితో చెప్పలేను అని కోర్టుకు విజ్ఞప్తి చేశారు కేటీఆర్. ఒక బాధ్యత కలిగిన మంత్రి పదవిలో ఉన్న కొండా సురేఖ కుట్రపూరితంగా తనపై అసత్యపూరిత వ్యాఖ్యలు చేశారన్న కేటీఆర్.బాధ్యత గల పదవిలో ఉన్న మహిళా మంత్రి నా పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేశారు. డ్రగ్ అడిక్ట్ అని, రేవ్ పార్టీలు నిర్వహిస్తానని కొండా సురేఖ వ్యాఖ్యానించారు. సాక్షులు దాసోజు శ్రవణ్, బాల్క సుమన్, సత్యవతి రాథోడ్.. 18 ఏండ్లుగా నాకు తెలుసు. కొండా సురేఖ వ్యాఖ్యలను టీవీలో చూసి వాళ్లు నాకు ఫోన్ చేసి చెప్పారు. సురేఖ వ్యాఖ్యలతో నా పరువు, ప్రతిష్ట దెబ్బతిన్నాయి. నాతో పాటు బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేయాలని కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారని కేటీఆర్ తన వాంగ్మూలంలో పేర్కొన్నారు. ఈ కేసులో తదుపరి విచారణను ఈ నెల 30వ తేదీకి కోర్టు వాయిదా వేసింది.

# భార్యలు రోడ్డెక్కితే.. భర్తలను సస్పెండ్ చేసే చట్టం ఎక్కడా లేదు.. రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**హైదరాబాద్-నవభూమి:** భార్యలు రోడ్డెక్కితే.. భర్తలను సస్పెండ్ చేసే చట్టం ఎక్కడా లేదు అని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నిప్పులు చెరిగారు. నల్లగొండలోని 12వ బెటాలియన్‌లో కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌పై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్పీ మీడియాతో మాట్లాడారు.
పోలీసు కానిస్టేబుళ్ల సస్పెన్షన్‌ను తక్షణమే ఎత్తేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నాడు కేసీఆర్ కానిస్టేబుళ్లను మనుషులుగా చూస్తే.. నేడు రేవంత్ వాళ్ళను మరమనుషులుగా చూస్తున్నాడు. రాష్ట్రంలో హోంమంత్రి లేడు, రేవంత్ రెడ్డి దగ్గరే హోం శాఖ ఉంది. రేవంత్ రెడ్డి పోలీస్ అమరవీరుల స్మారక దినోత్సవంలో పాల్గొన్న రోజే.. పోలీస్ కానిస్టేబుళ్ల కుటుంబాలు రోడ్డు ఎక్కాయి. గతంలో కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు స్పెషల్ కానిస్టేబుల్స్ 15 రోజులు డ్యూటీ చేస్తే, 4 రోజులు సెలవులు ఉండేవి.
ఇవ్వాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక 26 రోజులు కంటిన్యూ డ్యూటీ చేస్తే, 4 రోజులు లీవ్ ఇస్తామని అంటున్నారని ఆర్ఎస్పీ తెలిపారు.ఇక రాష్ట్రంలో రోజురోజుకు శాంతిభద్రతలు దిగజారిపోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రానికి హోం మంత్రి లేడు.. సీఎం రేవంత్ రెడ్డి వద్దనే హోం శాఖ ఉంది. రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఏక్ పోలీసు నినాదం అన్నారు. మరి ఏక్ పోలీసు నినాదం ఏమైంది రేవంత్ రెడ్డి అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. హైదరాబాద్ వ్యాప్తంగా నేరాలు పెరిగిపోతున్నాయి. అంబర్‌పేటలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ లింగారెడ్డి దంపతులను దారుణంగా హత్య చేశారు. ఇప్పటి వరకు ఒక్కరిని కూడా అరెస్టు చేయలేదు. బెల్లంపల్లిలో బీఆర్ఎస్ కార్యకర్తపై గొడ్డలితో దాడి చేశారు. బీఆర్ఎస్ హయాంలో పెట్టిన సీసీ కెమెరాలు ఇప్పటి వరకు పని చేయడం లేదని ఆర్ఎస్పీ తెలిపారు.కేటీఆర్, హరీష్ రావు, బీఆర్ఎస్ సోషల్ మీడియా వాళ్లపై ఎన్ని కేసులు పెట్టారని రేవంత్ రెడ్డి రివ్యూ చేస్తున్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం రోజు డీజీపీ నాకు ఆహ్వానం పంపారు. నేను బయటకు వెళ్తానంటే పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. పోలీసు శాఖలో అశాంతి నెలకొంది. మైనంపలి హన్మంతరావు గజ్వేల్‌లో కేటీఆర్, హరీష్ రావుపై పెట్రోల్ పోసి చంపుతాను అంటే ఇప్పటి వరకు కేసు నమోదు చేయలేదు. కొల్లాపూర్‌లో శ్రీధర్ రెడ్డిని హత్య చేస్తే ఇప్పటి వరకు నింధితులను అరెస్టు చేయలేదు. జూపల్లి కృష్ణారావు హస్తం ఉందని శ్రీధర్ రెడ్డి తండ్రి డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఎస్పీని ట్రాన్స్‌ఫర్ చేసి చేతులు దులుపుకున్నారు. శ్రీధర్ రెడ్డి హత్యలో రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పాత్రపై విచారణ చేయాలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.

# వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

**(1వపేజీ తరువాయి)**నా తండ్రి కోసం ప్రచారంలో పాల్గొన్నాను. 35 ఏళ్ల నా రాజకీయ జీవితంలో నా తల్లి, సోదరుడు, నా తోటి నేతల కోసం ప్రచారంలో పాల్గొన్నాను. కానీ నాకోసం ప్రచారంలో పాల్గొనడం ఇదే తొలిసారి. వయనాడ్‌లో యూడీఎఫ్ అభ్యర్థిగా పోటీచేస్తున్న నాకు మద్దతు ఇచ్చిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, నా కుటుంబానికి కృతజ్ఞతలు. మీరు అవకాశం ఇస్తే.. మీకు ప్రాతినిధ్యం వహించడాన్ని నేను గౌరవంగా భావిస్తాను" అని ఆమె వెల్లడించారు.
కొద్దినెలల క్రితం వయనాడ్‌లో కొండచరియలు బీభత్సం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆ ప్రకృతి విపత్తులో 400 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు ఇళ్లు వదిలి సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాల్సి వచ్చింది. "నా కళ్లతో ఆ వినాశనాన్ని చూశాను. కుటుంబాలను కోల్పోయిన పిల్లల్ని చూశాను. పిల్లల్ని కోల్పోయిన తల్లుల్ని కలిశాను. సర్వస్వం కోల్పోయిన కుటుంబాలతో మాట్లాడాను. ఇంత కష్టంలోనూ ఒకరికొకరు సహకరించుకోవడం నన్ను ఆశ్చర్యపర్చింది. ఇలాంటి వ్యక్తుల మధ్య నేను భాగం కావడం గొప్ప గౌరవం" అని అన్నారు.ఈ సందర్భంగా తన సోదరిని ఉద్దేశించి ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడారు. "వయనాడ్‌కు ఇద్దరు ఎంపీలు ఉంటారు. ఒకరు అఫీషియల్, మరొకరు అనఫీషియల్. ఈ ఇద్దరు లోక్‌సభలో మీ సమస్యలను లేవనెత్తుతారు" అంటూ ప్రియాంక విజయంపై ధీమా వ్యక్తం చేశారు. వయనాడ్‌లో 2019 లోక్‌సభ ఎన్నికల్లో సీపీఐ నేత పీపీ సునీర్‌పై 4.3లక్షల మెజార్టీతో రాహుల్ గాంధీ విజయం సాధించారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్ నుంచి పోటీ చేసిన రాహుల్ గాంధీ.. సీపీఐ నాయకురాలు అన్నీ రాజాపై 3.6లక్షల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రాహుల్ రాజీనామాతో జరుగుతోన్న ఉప ఎన్నికలో ప్రియాంకను ఐదు లక్షల మెజార్టీతో గెలిపిస్తామని రాష్ట్ర కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేసింది. కేరళలో పాలక్కాడ్, చెలక్కర అసెంబ్లీ స్థానాలతోపాటు వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. నవంబర్ 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఇక సుదీర్ఘ కాలం తర్వాత కుమార్తె నామినేషన్ వేళ.. సోనియా కేరళలో పర్యటించారు.

# మేడారం మీదుగా రైల్వే ప్రాజెక్ట్

**(1వపేజీ తరువాయి)**ఈ భూసేకరణ యుద్ధ ప్రాతిపదికన కొనసాగించేందుకు కొందరు ముఖ్య అధికారులను నియమిస్తూ కేంద్రం అక్టోబర్ 16న ప్రత్యేక నోటీసులిచ్చింది.

**అధికారులకు భూసేకరణ బాధ్యతలు**

జిల్లాల్లోని వివిధ ప్రాంతాలలో ఈ రైల్వే ప్రాజెక్ట్ కోసం సేకరించాల్సిన భూములను అధికారులు గుర్తిస్తున్నారు. భూపాలపల్లి ఆర్డీఓ, కాటారం సబ్ కలెక్టర్, పెద్దపల్లి అదనపు కలెక్టర్ ఈ భూసేకరణ బాధ్యతలను చేపట్టారు. భూసేకరణకు సంబంధించి నష్ట పరిహారం ఎంత ఇవ్వాలి అన్న దానిపైన కూడా కసరత్తు చేస్తున్నారు. మల్హార్‌రావు, కాపురం మండలాలు కాటారం సబ్ కలెక్టర్ చూస్తుండగా, ఘన్‌పూర్, భూపాలపల్లి మండలాలను భూపాలపల్లి ఆర్డీఓ చూస్తున్నారు.

**మేడారం మీదుగా రైల్వే లైన్ పనులు**

ముత్తారం, మంథని, రామగిరి, కమాన్‌పూర్, పెద్దపల్లి ప్రాంతాలకు పెద్దపల్లి అదనపు కలెక్టర్ భూసేకరణ పనులు చూస్తున్నారు. కాటారం, మల్హార్‌రావు, ఘన్‌పూర్, భూపాలపల్లి మండలాల మీదుగా మేడారం నుండి మణుగూరు వరకు 207.80కిలోమీటర్ల మేర బ్రాడ్ గేజ్ రైల్వే లైన్ పనులు చేపట్టేలా రైల్వే శాఖ నివేదికలు తయారు చేసింది.

**బొగ్గు రవాణాకు కీలకంగా రైల్వే లైన్**

ఈ ట్రాక్ ఆలోచన మొదట 1999 లో రాగా, మళ్ళీ 2013-14లో దీనిపై దృష్టి సారించారు. మొదట 1,100 కోట్లకు పైగానే ఖర్చు అవుతుందని భావించిన వారు ఇప్పుడు దాదాపు 3,600 కోట్ల రూపాయలు ఖర్చవుతుందని భావిస్తున్నారు. ఈ రైలు ట్రాక్ చాలా ముఖ్యమైనదని చెప్పొచ్చు. ఎందుకంటే ఇది రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుండి భారతదేశం లోని ఇతర ప్రాంతాలకు అవసరమైన బొగ్గును రవాణా చేయటం కోసం సహాయపడుతుంది.

**సమ్మక్క ఆలయానికి సులభంగా చేరుకునే వీలు**

పర్యాటకులు వెళ్లడానికి ఇష్టపడే వివిధ ప్రాంతాలకు ప్రజలు మరింత సులభంగా ప్రయాణించడానికి కూడా ఈ రైల్వే ట్రాక్ సహాయపడుతుంది. ఈ కొత్త రైల్వే లైన్ తాడ్వాయి గుండా వెళుతుంది. దీని వలన సందర్శకులు మేడారంలోని సమ్మక్క మరియు సారలమ్మ దేవాలయాలకు చేరుకోవడం సులభం అవుతుంది.ఈ రైలు మార్గం ములుగు, భూపాలపల్లి ప్రాంతాల్లో సరకు రవాణాను సులభతరం చేయడం ద్వారా వ్యాపారాల వృద్ధికి కూడా దోహదపడుతుంది.

# చోటా రాజన్‌కు బెయిల్

**(1వపేజీ తరువాయి)**భారత్‌కు రప్పించారు. చైనా నుంచి దిల్లీకి అక్కడినుంచి ముంబయికి తీసుకొచ్చి అరెస్టు చేశారు.

**ఏమిటీ హోటల్ యజమాని కేసు?**

సెంట్రల్ ముంబయిలోని గామ్‌దేవి ప్రాంతంలో ఉన్న 'గోల్డెన్ క్రౌన్' హోటల్ యజమాని జయశెట్టిని కొందరు దుండగులు 2001న మే 4న హోటల్ మొదటి అంతస్తులో చోటా రాజన్ ముఠాలోని ఇద్దరు సభ్యులు కాల్చి చంపారు. చోటా రాజన్ గ్యాంగ్ సభ్యుడు హేమంత్ పూజారి డబ్బులు ఇవ్వాలని జయశెట్టిపై బెదిరింపులకు పాల్పడ్డారని.. డబ్బులు చెల్లించేందుకు అతడు నిరాకరించడంతో ఆయనను హత్య చేసినట్లు విచారణలో తేలినట్లు పోలీసులు పేర్కొన్నారు. ఈ హత్య కేసులో చోటా రాజన్‌తో పాటు మరికొందరిని దోషులుగా నిర్ధరించిన ప్రత్యేక కోర్టు వారికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. తన శిక్షను సస్పెండ్ చేసి, మధ్యంతర బెయిల్ మంజూరుచేయాలని చోటా రాజన్ బాంబే హైకోర్టులో అప్పీలు చేశారు.

# ఇసుక ఉచితం

**(1వపేజీ తరువాయి)** ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు కల్పించేందుకు, సభ్యుల సంఖ్య పెంచే చట్ట సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపింది.

**విశాఖ శారదాపీఠానికి భూ కేటాయింపు రద్దు..**

విశాఖకు చెందిన వివాదాస్పద పీఠాధిపతి స్వరూపానందేంద్రకు చెందిన శారదాపీఠానికి జగన్ ప్రభుత్వం అప్పనంగా కట్టబెట్టిన 15 ఎకరాల అత్యంత విలువైన భూమిని వెనక్కి తీసుకోవాలనే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. వైకాపా ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం జగన్ తన గురువు, అత్యంత సన్నిహితుడైన స్వరూపానందేంద్ర కోరిందే తడవుగా.. భీమిలి పట్టణాన్ని ఆనుకుని కొత్తవలస గ్రామ పరిధిలో, సముద్ర తీరానికి దగ్గర్లో రూ.కోట్ల విలువ చేసే భూమిని ఎకరం రూ.లక్ష చొప్పున అడ్డగోలుగా ఇచ్చేశారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమ భూ కేటాయింపులపై సమీక్షలో భాగంగా ఎన్డీయే ప్రభుత్వం దీన్ని గుర్తించింది. శారదాపీఠానికి భూముల కేటాయింపును రద్దు చేయాలని నిర్ణయించింది.

## ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు

**(1వపేజీ తరువాయి)**నిర్వహణ..ఆ తరువాత, మీటర్ల మార్పు దిశగా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసారు. అయితే, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తో విద్యుత్ ఛార్జీల భారం పెరుగుతుందని వామపక్ష పార్టీల నేతలు ఆరోపిస్తున్నారు. విద్యత్ అధికారులు మాత్రం ఛార్జీల్లో మార్పు ఉండదని చెబుతున్నారు. దీంతో..స్మార్ట్ మీటర్ల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సిన అవసరం కనిపిస్తోంది.

## ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా అనురాధ

**(1వపేజీ తరువాయి)**అబ్దుల్ నజీర్ ఆమోదం తెలిపారు. 1987 బ్యాచ్‌కు చెందిన ఏఆర్ అనురాధ భర్త నిమ్మగడ్డ సురేంద్రబాబు కూడా ఐపీఎస్ అధికారి. ఏపీపీఎస్సీ ఛైర్మన్ నియామకం సమయంలో ప్రభుత్వం పలువురి పేర్లను పరిశీలించింది. వైసీపీ హయాంలో మాజీ డీజీపీ గౌతమ్ సవాంగ్ ఏపీపీఎస్సీ ఛైర్మన్‌గా పని చేసారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆయన తన పదవికి రాజీనామా చేసారు. ఏపీపీఎస్సీ పరీక్షల నిర్వహణ.. ఉద్యోగాల కల్పన పైన ఎన్నికల సమయంలో కూటమి నేతలు కీలక హామీలు ఇచ్చారు.

**ప్రభుత్వం కసరత్తు**

ఇక, వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ పరీక్షలతో పాటుగా మూల్యాంకణం పైన ఆరోపణలు వచ్చాయి. ఇప్పుడు ఏపీపీఎస్సీని పూర్తి స్థాయిలో ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతోంది. ఇప్పటికే ప్రకటించిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా మాజీ ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పేర్లు పరిశీలించారు. పూనం మాలకొండయ్య, కేరళలో పనిచేస్తున్న కె.శ్రీనివాస్, గతంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం లో వైస్ చాన్సలర్ పనిచేసిన అప్పారావు, యలమంచిలి రామకృష్ణ పేర్లు కూడా తెరపైకి వచ్చాయి. చివరగా అనురాధను ఏపీపీఎస్సీ ఛైర్మన్ గా ఎంపిక చేసారు.

## జగన్ బాధ్యత లేని వ్యక్తి


**(1వపేజీ తరువాయి)**ఎప్పుడూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదు. వైకాపాలో మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఎన్నో అవమానాలు ఎదురైనా క్రమశిక్షణ కలిగిన నేతగా పార్టీ కోసం పనిచేశాను. మహిళలపై జరుగుతున్న దాడులను వైకాపా రాజకీయంగా వాడుకోవడం బాధాకరం. గత ప్రభుత్వం హయాంలోనూ అనేక దాడులు జరిగాయి. సీఎం హోదాలో జగన్ ఎప్పుడూ బాధితులను పరామర్శించలేదు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులను ఆయన దృష్టికి తీసుకెళ్లినా కనీస చర్యలు తీసుకోలేదు. పార్టీని నడిపించడంలో, పాలనలో జగన్‌కు బాధ్యత లేదు. నియంతృత్వ ధోరణిని ప్రజలు మెచ్చుకోరని ఎన్నికల తీర్పు స్పష్టం చేసింది. జగన్ 'గుడ్ బుక్' పేరుతో మరోసారి మోసానికి సిద్ధమయ్యారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది 'గుడ్ బుక్' కాదు 'గుండె బుక్" అని వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.
బాధ్యతల లేని వ్యక్తి అని వాసిరెడ్డి పద్మ తీవ్ర విమర్శలు చేశారు. "పార్టీని నడిపించడంలో జగన్కి బాధ్యత లేదు. పరిపాలన చేయడంలో బాధ్యత లేదు. సమాజం పట్ల అంతకన్నా బాధ్యత లేదు. అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణులు ఉన్న నాయకుడిని ప్రజలు మెచ్చుకోరనే విషయం ఈ ఎన్నికల తీర్పుతో స్పష్టమైంది"

## వాయువ్యదిశగా 'దానా' తుపాను

**(1వపేజీ తరువాయి)**పేర్కొన్నారు.
అక్టోబర్ 24 అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు పూరీ-సాగర్ ద్వీపం మధ్య జఖతార్కానికా - ధమ్రా (ఒడిశా) సమీపంలో తీవ్ర తుపానుగా తీరం దాటే అవకాశం ఉందన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తీవ్ర తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్రలో వాతావరణం మేఘావృతమై ఉండి చెదురుమదురుగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ జిల్లాల్లోని తీర ప్రాంతం వెంట గురువారం రాత్రి వరకు గంటకు 80 నుంచి 100 కి.మీ వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు.

## అధ్యక్ష తరహా పాలన?

సాగుతుంది. అంటే ఇక్కడ అధ్యక్షుడు అత్యంత పవర్ ఫుల్ అన్న మాట. అయితే భారత్ లో అధ్యక్ష తరహా పాలన రావాలీ అంటే రాజ్యాంగం సవరణలు చేయాలి. కానీ భయాలు సందేహాలను మాత్రం చాలా మంది జమిలి ఎన్నికలను చూపించి చేస్తున్నారు. లేటెస్ట్‌గా చూస్తే సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ బీవీ రాఘవులు ఇదే మాటను చెప్పారు. ఎవరు ఏ పనుల్లో అంటే..? దేశంలో చాలా పార్టీలు జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు.
అయినా సరే బీజేపీ వాటినే నిర్వహించాలని చూస్తోంది. దానికి కారణం జమిలి ఎన్నికల అనంతరం అధ్యక్ష తరహా పాలన తీసుకుని రావాలన్నదే అని స్పష్టం చేశారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలే పాలిస్తాయని వాటిని మధ్యలో రద్దు చేసే అధికారం ఎవరికీ లేదని ఆయన అన్నారు. అది ప్రజాభిప్రాయాన్ని కాలరాయడ´మే అని కూడా అన్నారు. మొత్తానికి జమిలి ఎన్నికల మీద అయితే పెద్ద ఎత్తున విమర్శలు విభిన్నమైన వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఏమి జరుగుతుందో చూడాల్సి ఉంది.





## రైతులను కన్నీళ్లు పెట్టిస్తున్న కాంగ్రెస్ పతనం తప్పదు : ఎమ్మెల్యే ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక-నవభూమి:** కాంగ్రెస్ ప్రభుత్వంలో( రైతులకు కష్టాలు, కన్నీళ్లే దిక్కయ్యా యని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి( ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలపై హడావుడి చేయడం తప్పా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం ఆసక్తి కనబరచడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం సిద్దిపేట జిల్లాలోని దుబ్బాక మార్కెట్‌యార్డును ఎమ్మెల్యే ఆకస్మికంగా పరిశీలించారు. యార్డులో ధాన్యం కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు తమ ధాన్యం కుప్పల వద్ద పడిగాపులు కాస్తున్నారు. ఈ



సందర్భంగా రైతుల సమస్యలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. గత పది రోజులుగా యార్డులో పడిగాపులు కాస్తున్నామంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతోపాటు ఆకాల వర్షంతో ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు యార్డులో ధాన్యం బస్తాలు రాలేదని, కొనుగోలు చేసేందుకు అధికారులు స్పష్టత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే ముందు గోడు వెల్లబోసుకున్నారు. ఈ సందర్భంగా రైతులకు ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. ప్రభుత్వం మెడలు వంచైనా ధాన్యం కొనుగోలు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. ముఖ్యంగా రైతులను హరిగోస పెడుతుందని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవాలతో మంత్రులు, కాంగ్రెస్ నాయకులు హడావుడి చేయడం తప్పా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన దాఖలాలు లేవని విమర్శించారు.

## మరాఠా పోల్స్.. 38 మంది అభ్యర్థులతో తొలి జాబితా ప్రకటించిన అజిత్ పవార్..

**న్యూఢిల్లీ- నవభూమి:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నవంబర్ 20న జరుగనున్నాయి. ఈ ఎన్నికలకు అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీ పార్టీ 38 మంది అభ్యర్థులతో తొలి జాబితాను బుధవారం విడుదల చేసింది. బారామతి నుంచి ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్, యోలా నుంచి ఛగన్ భుజబల్, అంబేగావ్ నుంచి దిలీప్ వాల్సే బరిలోకి దిగనున్నారు. ఇంతకు ముందు ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన పార్టీ 45 మంది అభ్యర్థులతో జాబితాను విడుదల చేసిన విషయం తెలిసిందే. సీఎం ఏక్‌నాథ్ షిండే కోప్రి-పచ్పఖాడి నియోజకవర్గం నుంచి వరుసగా నాలుగోసారి బరిలోకి దిగనున్నారు. పార్టీ పైథాన్ నుంచి విలాస్ సందీపన్ భూమారేను పోటీకిలో నిలిపింది. ఇక మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన 45 మంది అభ్యర్థులతో జాబితాను విడుదల చేసింది. మహిమ్ అభ్యర్థిగా రాజ్ ఠాక్రే తనయుడు అమిత్ ఠాక్రే పోటీ చేయనున్నారు. ఆ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ కౌన్సిలర్ సందీప్ దేశ్‌పాండే వర్లీ నుంచి పోటీ చేయనున్నారు. ఇదిలా ఉండగా.. ఈ సారి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. జూన్ 2022లో మహావికాస్ అఘాడి ప్రభుత్వాన్ని కూల్చి ఏక్‌నాథ్ షిండే బీజేపీ మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేశారు. ఆ తర్వాత ఎన్‌సీపీ విడిపోయింది. అజిత్ పవార్ ప్రభుత్వంలో చేరారు. శివసేన, ఎన్‌సీపీ పార్టీలు విడిపోయిన అనంతరం తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికలు జరుగబోతున్నాయి. 288 మంది సభ్యుల మహారాష్ట్ర శాసనసభలో నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ప్రభుత్వానికి ప్రస్తుతం 202 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉన్నది. 102 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ అతిపెద్ద పార్టీగా కొనసాగుతున్నది. అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్‌సీపీకి 40 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనకు 18 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎన్‌డీయే ప్రభుత్వానికి 14 మంది స్వతంత్రుల మద్దతు సైతం ఉన్నది. సీఎం ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వానికి మరో ఐదు చిన్న పార్టీల మద్దతు ప్రకటించారు. ప్రతిపక్ష కూటమిలో 71 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. కాంగ్రెస్‌కు 37 మంది, మాజీ ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేనకు 16 మంది, సీనియర్ నేత శరద్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీకి 12 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. సమాజ్‌వాదీ పార్టీకి ఇద్దరు ఎమ్మెల్యేలు, సీపీఎం, పీడబ్ల్యూపీఐలకు ఒక్కో ఎమ్మెల్యే ఉన్నారు. ఏఐఎంఐఎంకి చెందిన ఇద్దరు ఎమ్మెల్యేలు కూడా ప్రతిపక్ష కూటమిలో ఉన్నారు. ఇక 15 అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి.

## ఇంట్లో ఇల్లాలు.. సెట్‌లో ప్రియురాలు.. అభిషేక్ బచ్చన్ ప్రేమాయణం



**న్యూఢిల్లీ- నవభూమి:** బాలీవుడ్ స్టార్ కపుల్స్ ఐశ్వర్య రాయ్ - అభిషేక్ బచ్చన్‌లు విడిపోతున్నారంటూ గత కొన్ని రోజులుగా బాలీవుడ్ మీడియా కోడై కూస్తున్న విషయం తెలిసిందే. ధాయ్ అక్షర ప్రేమ్ కే సినిమా టైంలో ప్రేమలో పడిన ఈ జంట దాదాపు ఏడేళ్లు డేటింగ్‌లో ఉండి 2007లో పెళ్లి చేసుకున్నారు. అయితే 17 ఏండ్లు కలిసి ఉన్న ఈ జంట విడిపోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ హీరోయిన్ నిమ్రత్ కౌర్‌తో ప్రేమలో పడిన అభిషేక్ బచ్చన్ గత కొన్ని రోజులుగా ఐశ్వర్యను దూరం పెడుతున్నట్లు తెలుస్తుంది. ఐశ్వర్యకు విడాకులు ఇచ్చి నిమ్రత్‌ను పెళ్లి చేసుకోనే ఆలోచనలో బిగ్ బీ తనయుడు ఉన్నట్లు సమాచారం.

అభిషేక్ నటించిన ఇటీవల నటించిన చిత్రం దస్వి. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించింది నిమ్రత్ కౌర్ అయితే ఈ సినిమా టైం నుంచే వీరిద్దరు కలిసి తిరుగుతున్నట్లు తెలుస్తుంది. నిమ్రత్ కౌర్ కూడా 42 ఏండ్లు వచ్చిన సింగిల్‌గా ఉండడంతో ఆ బ్యూటీపై మోజుపడి తన భార్య ఐశ్వర్యరాయ్ కి విడాకులు ఇవ్వబోతున్నట్లు రూమార్స్ వస్తున్నాయి. అయితే ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు. కానీ, ప్రస్తుతం ఈ వార్త సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతోంది. మరోవైపు ఇటీవల అనంత అంబానీ-రాధిక మర్చంట్ పెళ్లి సమయంలో కూడా అభిషేక్ బచ్చన్ ఐశ్వర్యరాయ్ విడాకుల ప్రస్తావన తెర మీదకు వచ్చింది. ఐశ్వర్య తన కూతురు ఆద్యతో కలిసి హాజరవ్వగా.. అభిషేక్ బచ్చన్ మాత్రం తన తల్లిదండ్రులతో కలిసి హాజరయ్యారు. పైగా ఈ వేడుకల్లో హీరో అమితాబచ్చన్ మాజీ ప్రేయసి రేఖతో ఐశ్వర్య చనువుగా వ్యవహరించిందంట. ఈ విషయం బచ్చన్ కుటుంబ సభ్యులకు నచ్చలేదని వార్తలు వినిపిస్తాయి.

## వరంగల్‌లో దారుణం.. బాలికపై సీఐ అత్యాచారయత్నం

**వరంగల్-నవభూమి:** ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఓ బాలికపై రవికుమార్ అనే సీఐ ర్యాంక్ అధికారి అత్యాచారయత్నానికి పాల్పడినట్లుగా ఆరోపిస్తూ బుధవారం కాజీపేట పీఎస్‌లో కేసు నమోదైంది.

హన్మకొండ పట్టణం వడ్డెపల్లి ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో పొరుగున ఉండే బాలికను ఇంట్లోకి పిలిచి అత్యాచారయత్నానికి పాల్పడగా బాలిక తప్పించుకుని వెళ్లి విషయం తల్లిదండ్రులకు తెలిపింది. తల్లిదండ్రులు వెంటనే కాజీపేట పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీఐ రవికుమార్‌పై ఫిర్యాదు చేయడంతో అధికారులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.

ప్రస్తుతం సీఐ పరారీలో ఉన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఇదిలా ఉండగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న సీఐ రవికుమార్‌ను కమిషనర్ అంబర్ కిశోర్ ఝూ కొద్దిరోజుల క్రితం ఐజీకి అటాచ్ చేసినట్లు సమాచారం. పోలీస్ అధికారి బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లుగా ఆరోపణలతో కూడిన కేసు నమోదు కావడంతో సంచలనం సృష్టించింది. ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో పోలీసులపై నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు. సమాజంలో అత్యాచార ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన పోలీసులే దారుణాలకు పాల్పడటం ఏంటని స్థానిక రాజకీయ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఢిల్లీ కాలుష్యం.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు మండిపాటు..



**న్యూఢిల్లీ- నవభూమి:** ఢిల్లీ కాలుష్యంపై కేంద్రంతో పాటు పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై సుప్రీంకోర్టు మండిపడింది. పొరుగు రాష్ట్రాల్లో చెత్తను తగులబెడుతుండడంతో ఢిల్లీలో ఏర్పడే కాలుష్యాన్ని అరికట్టేందుకు కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసింది. సవరణలతో పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని కోరలేనిదానిగా మార్చారంటూ ఘాటుగా స్పందించింది. కాలుష్యాన్ని అరికట్టేందుకు కేంద్రం శిక్షాస్పదమైన చర్యలు చేపట్టడం లేదని.. కేవలం నామమాత్రపు జరిమానాలతో సరిపెడుతున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం తరపున విచారణకు హాజరైన సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి వాదనలు వినిపించారు. పది రోజుల్లో నిబంధనలు ఖరారు చేస్తామన్నారు. చట్టం పూర్తిగా అమలులోకి తీసుకువస్తామని జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా ధర్మాసనానికి హామీ ఇచ్చారు. వాయు కాలుష్యం అరికట్టేందుకు చట్టాన్ని అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం లేకుండానే ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ చట్టాన్ని రూపొందించారని ధర్మాసనం పేర్కొంది. పరిశుభ్రమైన, కాలుష్య రహిత వాతావరణంలో జీవించడం పౌరుల ప్రాథమిక హక్కు అని ధర్మాసనం స్పష్టం చేసింది. పౌరుల హక్కులను కాపాడడం కేంద్ర, రాష్ట్రాల కర్తవ్యమని చెప్పింది. ఆర్టికల్ 21 ప్రకారం ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘించిన వారికి విధించే జరిమానాను పెంచేందుకు చట్టాన్ని సవరించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది. అయితే, పంజాబ్, హర్యానా రెండు రాష్ట్రాల కార్యదర్శి (పర్యావరణ), అదనపు ప్రధాన కార్యదర్శి (వ్యవసాయం)కి షోకాజ్ నోటీసులు అందించామని ఏఎస్‌జీ తెలిపారు. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణాన్ని పరిరక్షించేందుకు సిద్ధంగా ఉంటే సెక్షన్ 15 సవరణకు ముందు ప్రతీదీ జరిగి ఉండేదని.. ఇదంతా రాజకీయం.. మరేమీ కాదని కోర్టు పేర్కొంది. మరో వైపు పంజాబ్, హర్యానా ప్రభుత్వాలపై సైతం సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం చేసింది. చెత్తను దహనం చేసిన వారిపై రెండు రాష్ట్రాలు ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోలేదని పేర్కొంది. చట్టాన్ని అమలు చేసేందుకు రాష్ట్రాలకు ఆసక్తి ఉంటే కనీసం ప్రాసిక్యూషన్ అయినా ఖచ్చితంగా జరుగుతుందని కోర్టు పేర్కొంది. సుమారు 1,080 ఎఫ్ఐఆర్‌లు, 473 మంది నామమాత్రపు జరిమానాలే విధించారని పంజాబ్ సెక్రెటరీపై సుప్రీంకోర్టు పేర్కొంది. చట్టాన్ని ఉల్లంఘించిన వారికి ఏం చేయబోమంటూ సిగ్నల్ ఇస్తున్నారా? అంటూ ప్రశ్నించింది. గత మూడేళ్లుగా ఇదే జరుగుతోందని మండిపడింది. 400 వ్యవర్థాలు దహన ఘటనలు జరిగాయని హర్యానా ప్రధాన కార్యదర్శి సుప్రీంకోర్టుకు తెలిపారు. రాష్ట్రంలో 32 ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని చెప్పగా.. సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేస్తూ.. లెక్కలపై అబద్ధాలు చెబుతున్నారని కోర్టు పేర్కొంది. కొందరికి జరిమానాలు విధించి.. మరికొందరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై కోర్టు ఆందోళన వ్యక్తం చేసినట్లు చెప్పింది. ఇక వాయు కాలుష్యం కేసును దీపావళి తర్వాత విచారించనున్నట్లు తెలిపింది. ఢిల్లీలో వాహనాలతో కాలుష్యం, నగరంలోకి భారీ ట్రక్కుల ప్రవేశం, బహిరంగ ప్రదేశాల్లో చెత్త దహనం తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటామని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## 'మై విలేజ్ షో' గంగవ్వపై కేసు నమోదు.!



**హైదరాబాద్- నవభూమి:** బిగ్ బాస్ కంటెస్టెంట్, 'మై విలేజ్ షో ఫేమ్ గంగవ్వపై పోలీస్ కేసు నమోదు అయ్యింది. ఈ కేసులో గంగవ్వ, యూట్యూబర్ రాజులు వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972ను ఉల్లంఘించారంటూ అటవీశాఖ అధికారులు కేసు నమోదు చేశారు. మై విలేజ్ షో యూట్యూబ్ ఛానల్‌లో రామ చిలుకని ఉపయోగించి యూట్యూబర్ రాజు, గంగవ్వ కలిసి ఒక వీడియో చేశారు. అయితే ఈ వీడియోలో యూట్యూబ్ ప్రయోజనాల కోసం రామ చిలుకను హింసించి వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972ను ఉల్లంఘించారంటూ స్ట్రే యానిమల్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా అనుబంధ జంతు సంరక్షణ కార్యకర్త అదులాపురం గౌతమ్ అనే వ్యక్తి జగిత్యాల అటవీశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడు. అయితే ఈ ఫిర్యాదును స్వీకరించిన అటవీశాఖ పోలీసులు గంగవ్వతో పాటు యూట్యూబ్ రాజులపై కేసు నమోదు చేశారు. అయితే వీడియో కోసం ఈ చిలుకను కొండగట్టు దేవాలయం సమీపంలోని ఓ జ్యోతిష్యుడు దగ్గర నుంచి తెచ్చినట్టు తెలుస్తోంది. అయితే దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఇదిలావుంటే గంగవ్వపై కేసు నమోదు చేసిన పోలీసులు ఆమె హౌజ్ నుంచి బయటకు వచ్చేవరకు ఆగుతారా లేదా హౌజ్‌కి నోటిసులు పంపిస్తారా అనేది తెలియాల్సి ఉంది.

## ఇండస్ట్రియల్ ఆల్కహాల్‌పై చట్టం చేసే అధికారం రాష్ట్రాలదే..

### తీర్పును వెలువరించిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం



**న్యూఢిల్లీ- నవభూమి:** ఇండస్ట్రియల్ ఆల్కహాల్‌పై చట్టం చేసే అధికారం రాష్ట్రాలకే ఉందంటూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పును వెలురించింది. సుప్రీంకోర్టు ఏడుగురు న్యాయమూర్తుల బెంచ్ గతంలో ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం బుధవారం తీర్పునిచ్చింది. రాష్ట్రాలకు ఈ విషయంలో ఉన్న అధికారాన్ని తొలగించలేమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇండస్ట్రియల్ ఆల్కహాల్ ఉత్పత్తిపై నియంత్రణపై అధికారం కేంద్రానికి లేదని ధర్మాసనం పేర్కొంది. తొమ్మిది మంది సభ్యులులతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం 8:1 మెజారిటీతో తీర్పును వెలువరించింది. అయితే, సింథటిక్స్, కెమికల్స్ కేసులో 1990లో ఏడుగురు సభ్యుల బెంచ్ ఇండస్ట్రియల్ ఆల్కహాల్ ఉత్పత్తిని నియంత్రించే హక్కు కేంద్రానికి ఉందని తీర్పు ఇచ్చింది. 2010లో ఈ అంశాన్ని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనానికి సమీక్ష కోసం పంపారు. ధర్మాసనం 'ఇండస్ట్రియల్ ఆల్కహాల్ మానవ వినియోగం కోసం కాదు' అని తీర్పు సందర్భంగా పేర్కొంది. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్‌లోని రాష్ట్ర జాబితాలోని ఎంట్రీ 8 ఆల్కహాల్ తయారీ, రవాణా, కొనుగోలు, విక్రయాలపై చట్టాలను రూపొందించే హక్కు రాష్ట్రాలకు కల్పిస్తుందని బెంచ్ పేర్కొంది. కేంద్ర, రాష్ట్ర శాసనసభలు రెండూ ఉమ్మడి జాబితాలోని విషయాలపై చట్టాలను రూపొందించే హక్కును ఉంటాయని.. అయితే రాష్ట్రచట్టం కంటే కేంద్ర చట్టానికి ప్రాధాన్యం ఇవ్వాలనే నిబంధన ఉన్నది. సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తుల ధర్మాసనంలో జస్టిస్ రిషికేష్ రాయ్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్ ఉన్నారు. బెంచ్‌లో జస్టిస్ బీవీ నాగరత్న మిగతా న్యాయమూర్తులతో వ్యతిరేకించారు.

## డైరెక్టర్‌గా సినిమాటోగ్రఫర్ డెబ్యూ.. అనూ ఇమ్మాన్యుయేల్ కొత్త ప్రాజెక్ట్ వివరాలివే



**న్యూఢిల్లీ- నవభూమి:** మజ్ను సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది యూనైటెడ్ స్టేట్స్ భామ అనూ ఇమ్మాన్యుయేల్ . ఆ తర్వాత గోపీచంద్, అల్లు అర్జున్, పవన్ కల్యాణ్, రవితేజ లాంటి స్టార్ హీరోలతో సినిమాలు చేసింది. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఈ భామ కొత్త సినిమాను ప్రకటించింది. పాపులర్ సినిమాటోగ్రఫర్ ఆండ్రీవ్ బాబు ఈ చిత్రంతో దర్శకుడిగా ఎంట్రీ ఇస్తున్నాడు. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రంలో శివ కందుకూరి లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యూనిక్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ మూవీ షూటింగ్ లండన్‌లోని అందమైన లొకేషన్లలో కొనసాగుతోంది. రెండు స్టోరీ లైన్స్ ఆధారంగా కర్మ థీమ్‌తో సమాంతరంగా థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్. విశేషం. బిగ్ మూవీ మేకర్స్ లిమిటెడ్, మై3 ఆర్ట్స్ బ్యానర్లపై లండన్ గణేశ్, డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ఊట్ల నిర్మిస్తున్నారు. సితార ఫిలిమ్స్ లిమిటెడ్ ఈ చిత్రానికి లైన్ ప్రొడక్షన్ పనులు చూసుకోనుంది. రామ్ నటించిన కందిరీగ, ఎందుకంటే ప్రేమంటే, సాయి దుర్గ తేజ్ నటించిన తేజ్ ఐ లవ్ యూ సినిమాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేశాడు. ఆండ్రీవ్ బాబు ఈ చిత్రానికి కెమెరామెన్‌గా కూడా పనిచేస్తుండటం విశేషం. గతేడాది రవితేజతో కలిసి నటించిన రావణాసుర బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది.

## కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే కాళ్లలో ఈ లక్షణాలు కనిపిస్తాయి.. జాగ్రత్త పడండి..!



**న్యూఢిల్లీ- నవభూమి:** ప్రస్తుత తరుణంలో అధిక శాతం మంది గుండె జబ్బుల బారిన పడి చనిపోతున్నారు. ఒకప్పుడు కేవలం వృద్ధాప్య దశలో ఉన్నవారికి మాత్రమే హార్ట్ ఎటాక్ వచ్చేది. కానీ ఇప్పుడు పిల్లలకు కూడా గుండె పోటు వస్తోంది. దీన్ని బట్టి పరిస్థితి ఎంత ప్రమాదకరంగా మారిందో ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవచ్చు. కనుక ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యం పట్ల కచ్చితంగా శ్రద్ధ వహించాల్సిన ఆవశ్యకత ఏర్పడింది. అయితే గుండె పోటు వచ్చేందుకు ప్రధాన కారణాల్లో ఒకటి.. శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా పేరుకుపోవడమే. దీన్ని చాలా మంది గుర్తించలేకపోతున్నారు. దీంతో హార్ట్ ఎటాక్ వస్తోంది. అయితే కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే శరీరం మనకు పలు సూచనలు ఇస్తుంది. దాన్ని బట్టి మనకు కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉందని అర్థం చేసుకోవచ్చు. ఇక కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే శరీరం తెలియజేసే ఆ లక్షణాలు ఏమిటంటే..

శరీరంలో కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే కాళ్లు, పాదాల్లో పలు సూచనలు కనిపిస్తాయి. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోతాయి. కొందరు దీన్ని థైరాయిడ్ లేదా మెగ్నిషియం లోపం అనుకుంటారు. కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నా కూడా ఇలాగే జరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉండడం వల్ల కాళ్లలో ఉండే రక్తనాళాలకు రక్త సరఫరా సరిగ్గా జరగదు. దీంతో అక్కడ భాగంలో నొప్పి మొదలై పట్టుకుపోయినట్లు అనిపిస్తుంది. ఇలా గనక రాత్రి పూట జరుగుతుందంటే కచ్చితంగా కొలెస్ట్రాల్ ఉందని అనుమానించాలి.

పాదాలు స్పర్శ లేనట్లు అనిపిస్తాయి..

ఇక కొలెస్ట్రాల్ అధికంగా ఉంటే కాళ్లు లేదా పాదాలు కొన్నిసార్లు స్పర్శ లేనట్లు అనిపిస్తాయి. అలాగే సూదులతో పాదాల్లో గుచ్చినట్లు అనిపిస్తుంది. ఇలా జరుగుతున్నా కూడా కొలెస్ట్రాల్ అధికంగా ఉన్నట్లు అర్థం చేసుకోవాలి. అలాగే పాదాలకు రక్త సరఫరా సరిగ్గా ఉండదు. దీంతో అక్కడి భాగం అంతా చల్లగా ఉంటుంది. పాదాలు తరచూ చల్లగా ఉంటున్నాయంటే కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉందేమో చెక్ చేయించుకోండి. చర్మం తరచూ దురదలు పెడుతున్నా, ఎరుపెక్కినా లేదా వేరే రంగులోకి మారినా, చర్మంలో తరచూ మార్పులు వస్తున్నా శరీరంలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉందని అర్థం చేసుకోవాలి. అదేవిధంగా కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటే ఛాతిలో పట్టేసినట్లు అనిపిస్తుంది. ఈ లక్షణాలన్నీ కొలెస్ట్రాల్ అధికంగా ఉందని తెలియజేసేవే. కనుక ఈ లక్షణాలు ఎవరిలో అయినా ఉంటే ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలి. కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నట్లు తేలితే డాక్టర్ సూచన మేరకు చికిత్స తీసుకోవాలి. దీంతో కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. దీని వల్ల గుండె పోటు రాకుండా అడ్డుకోవచ్చు.

మద్యం మానేయాలి..

కొలెస్ట్రాల్ లెవల్స్ అధికంగా ఉన్నవారు మద్యం ఎట్టి పరిస్థితిలోనూ సేవించకూడదు. కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, నట్స్, విత్తనాలను రోజూ ఆహారంలో భాగం చేసుకోవాలి. రోజూ ఒక యాపిల్ పండును తినడం వల్ల లేదా ఒక దానిమ్మ పండును తినడం వల్ల కొలెస్ట్రాల్ లెవల్స్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.

## రోలెక్స్ కోసం వెయిటింగ్.. కంగువ ప్రమోషన్స్‌లో సూర్య



**న్యూఢిల్లీ- నవభూమి:** కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కాంపౌండ్ నుంచి వస్తోన్న ప్రయోగాత్మక చిత్రం కంగువ సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. పీరియాడిక్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం నవంబర్ 14న తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడులవుతుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ అండ్ సూర్య టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా సూర్య చిట్ చాట్‌లో ఆసక్తికర విషయం చెప్పి అభిమానుల్లో జోష్ నింపుతున్నాడు కమల్ హాసన్ టైటిల్ రోల్‌లో నటించిన విక్రమ్ సినిమా ఏ రేంజ్‌లో హిట్‌గా నిలిచిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. విక్రమ్‌లో ఏ పాత్రకు రానంత భారీ రెస్పాన్స్ రోలెక్స్‌కు వచ్చిందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ రోల్‌కి పూర్తిస్థాయి సినిమా కూడా వచ్చే అవకాశాలున్నాయంటూ ఇప్పటికే నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇదే టాపిక్ గురించి మాట్లాడాడు సూర్య. విక్రమ్‌లో పాపులర్ అయిన రోలెక్స్ పాత్ర గురించి చెప్పాడు సూర్య. రోలెక్స్ లాంటి చిన్న కామియో పాత్రకు ఇంత భారీ స్థాయిలో స్పందన వస్తుందని నేనెప్పుడూ ఊహించలేదు. కేవలం హాఫ్ డేలో రోలెక్స్ పాత్రను షూట్ చేశాం. రోలెక్స్ పాత్ర ఐకానిక్‌గా నిలిచిపోతుందని అనుకోలేదు. రోలెక్స్‌ను కల్ట్ క్యారెక్టర్‌గా మార్చిన క్రెడిట్ దర్శకుడు లోకేశ్ కనగరాజ్‌కే దక్కుతుందన్నాడు. తాను రాబోయే కాలంలో పూర్తి స్థాయి రోలెక్స్ పాత్రలో కనిపించాలని వెయిట్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చాడు సూర్య. ఇంకేంటి మరి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు లోకేశ్ కనగరాజ్ కథ రెడీ చేయడమే తరువాయి అని సూర్య కామెంట్స్ చెప్పకనే చెబుతున్నాయి. లోకేశ్ కనగరాజ్ ప్రస్తుతం రజినీకాంత్‌తో కూలీ సినిమా చేస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. సూర్య ఖాతాలో సూర్య 43, కార్తీక్ సుబ్బరాజు డైరెక్షన్‌లో చేస్తున్న సూర్య 44, ఆర్జే బాలాజీ దర్శకత్వంలో చేయబోతున్న సూర్య 45 ప్రాజెక్టులున్నాయి.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
4 హైదరాబాద్
గురువారం
24 । అక్టోబర్ । 2024



## ఆయిల్ ట్యాంకర్‌లో అక్రమంగా మద్యం రవాణా.. తర్వాత ఏం జరిగిందంటే?



**న్యూఢిల్లీ- నవభూమి:** ఆయిల్ ట్యాంకర్‌లో అక్రమంగా మద్యం రవాణా చేస్తున్నట్లు ఎక్సైజ్ శాఖకు సమాచారం అందింది. దీంతో ఆ ట్యాంకర్‌ను వెంబడించారు. ఈ నేపథ్యంలో ఆ వాహనాన్ని వదిలి డ్రైవర్, వ్యాపారి పారిపోయారు. దీంతో ఆయిల్ ట్యాంకర్‌లో ఉన్న 200 కార్టన్ల మద్యాన్ని ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో మద్యంపై నిషేధం ఉంది. అయినప్పటికీ మద్యం రవాణా, అమ్మకాలు అక్రమంగా కొనసాగుతున్నాయి.కాగా, నాగాలాండ్‌లో రిజిస్టర్ అయిన ఆయిల్ ట్యాంకర్‌లో మద్యం అక్రమంగా రవాణా చేస్తున్నట్లు బీహార్ ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సమాచారం అందింది. దీంతో ఆ వాహనాన్ని అడ్డుకునేందుకు రహదారిపై బారికేడ్లు ఏర్పాటు చేశారు. గమనించిన ట్యాంకర్ డ్రైవర్ ఆ వాహనాన్ని జాతీయ రహదారి వైపు మళ్లించాడు. దీంతో ఎక్సైజ్ పోలీసులు ఆ ట్యాంకర్‌ను వెంబడించారు. ఈ నేపథ్యంలో ఆ వాహనాన్ని వదిలేసి డ్రైవర్, వ్యాపారి పారిపోయారు.మరోవైపు ఆయిల్ ట్యాంకర్ వద్దకు చేరుకున్న ఎక్సైజ్ పోలీసులు లోపల తనిఖీ చేశారు. అందులో ఉన్న 200 కార్టన్ల మద్యం బా టి ల్స్ న ం స్వాధీనం చేసుకున్నారు. సీజ్ చేసిన మద్యం అరుణాచల్ ప్రదేశ్‌కు చెందినట్లుగా గుర్తించారు. మద్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న స్థానిక వ్యాపారిని అరెస్ట్ చేస్తామని ఎక్సైజ్ శాఖ అధికారి తెలిపారు. కాగా, ఆయిల్ ట్యాంకర్ నుంచి మద్యం కార్టన్లను బయటకు తీస్తున్న వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.



## ఆర్మీ చేతిలో బంగ్లా భవిష్యత్తు.. భారత్‌కు మంచిదేనా?

మైక్రోఫైనాన్స్‌లో ఆర్థిక సాధికారత అంశంపై చేసిన విశేష కృషికి గానూ 2006లో నోబెల్ పురస్కారం అందుకున్న మొహమ్మద్ యూనస్ బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ సారథ్య బాధ్యతలు చేపట్టారు. ఆయన మధ్యంతర ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుగా నియమితులయ్యారు. ఇది ప్రధానమంత్రికి సమానమైన హోదాగా చెప్తున్నారు. సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న బంగ్లాదేశ్‌కు ఈ పరిణామం కొంతవరకు ఊరట కలిగించేదే. రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలను ఆయన కొత్త పుంతలు తొక్కిస్తారేమో చూడాలి. అయితే ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్జమాన్ రంగంలోకి దిగి, మధ్యంతర ప్రభుత్వానికి యూనస్ సారథ్యం వహించేలా చేసిన తీరు మాత్రం బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య భవిష్యత్తుకు శ్రేయస్కరం కాదు.

బంగ్లాదేశ్‌లో రాజకీయ అధికారాన్ని రుచి మరిగిన సైన్యాధిపతి వకార్ ఉజ్జమాన్ చిక్కినట్టే చిక్కి చేజారిపోతున్న దాన్ని అంత సులువుగా వదలకపోవచ్చు. ఈ పరిస్థితుల్లో ఆయన వెనకడుగు వేసే అవకాశం లేదనే చెప్పాలి. పాకిస్థాన్‌లో మాదిరిగా ఆయన కూడా కుట్రపెత్తనానికి పాల్పడవచ్చు. ఆగస్టు 5న హసీనా రాజీనామా తర్వాత బంగ్లాదేశ్ అధ్యక్షుడు మొహమ్మద్ షహాబుద్దీన్ పార్లమెంట్‌ను రద్దు చేశారు. ఈ నేపథ్యంలో మధ్యంతర ప్రభుత్వం ఆర్మీకి పబ్లిక్ ఫ్రంట్‌గా పనిచేయనున్నది. ప్రపంచంలోనే అత్యధిక కాలం ప్రధానిగా పనిచేసిన హసీనా తన సుదీర్ఘ రాజకీయ జీవితానికి విషాదకరమైన రీతిలో ముగింపు పలికారు. ప్రాణాలను కాపాడుకునేందుకు బలవంతంగా తన పదవికి రాజీనామా చేసి, దేశం విడిచి పారిపోవాల్సి వచ్చింది. షేక్ హసీనా తండ్రి, బంగ బంధు షేక్ ముజీబుర్ రెహ్మాన్ హత్యకు గురై ఆగస్టు 15 నాటికి 50 ఏండ్లు పూర్తవుతాయి. ఈ 50 ఏండ్లలో బంగ్లాదేశ్‌లో సుమారుగా 30 తిరుగుబాట్లు చోటుచేసుకున్నాయి. ఆర్మీ చీఫ్ వకార్ ఉజ్జమాన్ ఒత్తిడి కారణంగా షేక్ హసీనా బలవంతంగా ప్రధాని పదవిని వదులుకోవాల్సి వచ్చింది. ఇది తాజా తిరుగుబాటుగానే చెప్పుకోవాలి. ఆ వెంటనే బంగ్లాదేశ్ నేషనల్ పార్టీ (బీఎన్‌పీ), జాతీయ పార్టీ, జమాత్- ఈ- ఇస్లామీలతో ఆయన చర్చలు జరిపారు. ఈ పరిణామం మధ్యంతర ప్రభుత్వ ఏర్పాటుకు దారితీసింది.దేశం విడిచి వెళ్లేందుకు షేక్ హసీనాకు వకార్ 45 నిమిషాల సమయమిచ్చారు. దీంతో హసీనా ఆర్మీ విమానమెక్కి ఢిల్లీ శివార్లలో ఉన్న ఉత్తరప్రదేశ్‌లోని హిండన్ విమానాశ్రయంలో దిగారు. దిగ్భ్రాంతికరమైన పరిస్థితుల నేపథ్యంలో తన భవిష్యత్తు ప్రణాళికల గురించి కూడా షేక్ హసీనా ఆలోచించుకోలేని స్థితిలో ఉన్నారు. భారత్‌లో హసీనా ఆశ్రయం పొందడం ఇది మొదటిసారి కాదు. 1975లో హసీనా తండ్రి ముజీబ్ సహా యావత్తు కుటుంబసభ్యులు దారుణ హత్యకు గురయ్యారు. ఆ సమయంలో జర్మనీలో ఉన్నందున హసీనా, ఆమె సోదరి ప్రాణా లు దక్కించుకున్నారు. 1975-1981 మధ్యకాలంలో హసీనా భారత్‌లో ఆశ్రయం పొందారు. బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఆగస్టు 5 నుంచి ఆమె రెండోసారి మన దేశంలో ఆశ్రయం పొందుతున్నారు.1947లో భారత్, పాకిస్థాన్‌లకు ఒకే సమయంలో స్వాతంత్ర్యం వచ్చింది. అప్పటినుంచి భారత్‌లో ప్రజాస్వామ్య మూలాలు వేళ్లూనుకుపోయాయి. పాకిస్థాన్‌లో వలె 1971లో ఆవిర్భవించిన పొరుగుదేశం బంగ్లాదేశ్ కూడా నియంతృత్వంలో కూరుకుపోవడం విచారకరం. జనరల్ అయూబ్ ఖాన్ నుంచి యాహ్యా ఖాన్, జనరల్ జియా- ఉల్- హక్ నుంచి జనరల్ పర్వేజ్ ముషారఫ్ వరకు అనేకమంది సైనిక నియంతల పాలనను పాకిస్థాన్ చవిచూసింది. పాక్ ఆర్మీ ఇప్పటికీ రాజకీయాలపై ఆధిపత్యం కొనసాగిస్తూనే ఉన్నది. స్వాతంత్ర్య పోరాటం కారణంగా 1971లో ఆవిర్భవించిన బంగ్లాదేశ్‌లోనూ ప్రజాస్వామ్యం పట్టాలు తప్పినప్పుడు ఆ దేశం నియంతృత్వంలోకి జారుకున్నది.1947లో స్వాతంత్ర్య పోరాటం నుంచి ఆవిర్భవించిన భారత నాయకత్వం ఎంతో శ్రమకోర్చి దేశంలో ప్రజాస్వామ్యానికి నారుపోసి, నీరుపోసి సంరక్షిస్తూ వచ్చింది. అయితే 1971లో స్వాతంత్ర్యం సాధించిన నాలుగేండ్ల కంటే తక్కువ సమయంలోనే బంగ్లాదేశ్ తిరుగుబాటును చూసింది. ఇది ఆ దేశం ఎదుర్కొన్న తిరుగుబాట్లలో మొదటిది. 1975లో బంగ బంధు షేక్ ముజీబుర్ రెహ్మాన్ హత్య తర్వాత ఖోండ్‌కర్ ముస్తాక్ అహ్మద్ అధికారంలోకి వచ్చారు. ఆ తర్వాత ఖోండ్‌కర్ ముస్తాక్‌ను గద్దె దించేందుకు బ్రిగేడియర్ ఖాలెద్ ముషారఫ్ తిరుగుబాటు చేశారు. ఆపై హుస్సేన్ మొహమ్మద్ ఇర్షాద్ కూడా తిరుగుబాటు ద్వారానే అధికారంలోకి వచ్చారు. ఆయన తర్వాత జియా- ఉర్-రెహ్మాన్ వంతు. షేక్ హసీనా రాజకీయ ప్రత్యర్థి బీఎన్‌పీ నేత బేగం ఖాలెదా జియా గత 17 ఏండ్లు జైలు జీవితం గడిపారు. ఇటీవల దేశాధ్యక్షుడి ఆదేశాల మేరకు ఆమె విడుదలయ్యారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఆర్మీ ఇప్పటికీ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషిస్తుండటంతో దేశంలో ప్రజాస్వామ్యం మళ్లీ పరిఢవిల్లే అవకాశం అంతంతమాత్రమేనని, ఆ మాటకొస్తే అసలు లేదనే చెప్పాలి.1972లో బంగ బంధు ముజీబ్ తీసుకొచ్చిన కోటానే ప్రస్తుత వివాదానికి మూలం. బంగ్లాదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల కోసం ఆయన అప్పట్లో ఓ కోటాను తెచ్చారు. అంతేకాదు, స్వాతంత్ర్య సమరం జరిగిన సమయంలో పాక్ సైనికుల చేతుల్లో చిత్రహింసలకు గురైన మహిళల కోసం కూడా ఒక కోటాను ఏర్పాటు చేశారు. పాకిస్థాన్ ఆర్మీతో పోరాడుతూ దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన, ఇబ్బందులు ఎదుర్కొన్నవారికి కొత్త దేశం న్యాయం చేస్తుందని ముజీబ్ అప్పట్లో హామీ ఇచ్చారు. అయితే ప్రస్తుత సంక్షోభానికి కారణం 2018లో జరిగిన కోటా వ్యతిరేక ఉద్యమమనే చెప్పుకోవాలి. 1972 నుంచి కొనసాగుతున్న ఈ ప్రత్యేక కోటా చట్టబద్ధతను సవాలు చే స్తూ దాఖలైన పిటిషన్‌ను 2018 మార్చి 8న బం గ్లాదేశ్ హైకోర్టు కొట్టేసింది. ఈ నేపథ్యంలో 1971 నుంచి స్వాతంత్ర్య పోరాట యోధుల వారసులకు లబ్ధి చేకూర్చుతున్న ఈ కోటాలను కొనసాగిస్తానని షేక్ హసీనా ప్రకటించారు. తన తండ్రి వారసత్వాన్ని ముందుకుతీసుకెళ్లే క్రమంలో ఈ అంశం హసీనాకు భావోద్వేగపూరితమైనది.కానీ, ఆమె నిర్ణయం విద్యార్థుల్లో ఆందోళనకు దారితీసింది. ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వుల ద్వారా బంగ్లాదేశ్ సివిల్ సర్వీసెస్‌లో కోటా కనుమరుగైంది. మొదట్లో విద్యార్థులు కోటాలను సంస్కరించాలని కోరారు. వాటిని రద్దు చేయాలని కోరలేదు. కానీ, షేక్ హసీనా నిర్ణయం మాత్రం స్వాతంత్ర్య సమరయోధుల పిల్లలకు కోటా దక్కకపోతే, మరెవరికీ దక్కవనే సంకేతాలను ఇచ్చింది. ఆ తర్వాత రెండేండ్ల పాటు చర్చలు జరిగినప్పటికీ హసీనా తన నిర్ణయాన్ని మార్చుకోలేదు. అనంతరం 2020లో ఎగ్జిక్యూటివ్‌ఆర్డర్ అమల్లోకి వచ్చింది.యోగ్యత, సామర్థ్యం కంటే వ్యక్తిగత సంబంధాలు, కుటుంబ సంబంధాలకు విలువిచ్చే వ్యవస్థలో జరుగుతున్న అన్యాయంపై విద్యార్థుల్లో నిరసన వ్యక్తమైంది. వాస్తవానికి స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలకు ఇస్తున్న కోటా అసలు సమస్య కానే కాదు. దీనిని మొదటినుంచీ వారు ఆశ్రిత పక్షపాతంగా చూడటమే సమస్యకు అసలు కారణం. ప్రస్తుత సంక్షోభం నేపథ్యంలో ఆగ్రహానికి గురైన హసీనా.. స్వాతంత్ర్య పోరాటం సమయంలో పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచిన రజాకార్లతో నిరసనకారులను పోల్చారు.

# ఢిల్లీలో గాలి నాణ్యత మెరుపడేదెప్పుడు ?



దేశ రాజధాని ఢిల్లీలో రోజు రోజుకి గాలి నాణ్యత క్షీణిస్తుంది. గాలి నాణ్యత వాతావరణ అంచనా పరిశోధన వ్యవస్థ (సిస్టమ్ ఆఫ్ ఎయిర్ క్వాలిటీ అండ్ వెదర్ ఫోర్కాస్టింగ్ అండ్ రీసెర్చ్- సఫార్)

రియల్ టైమ్ డేటా ప్రకారం గాలి నాణ్యత సూచిక (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ - ఏక్యూఐ) 21 అక్టోబర్ ఉదయం 8 గంటలకు 317 వద్ద ఉంది. గాలి నాణ్యత చాలా పేలవమైన స్థితిలో ఉందని దీనర్థం. ఊపిరితిత్తులను అడ్డుకుని అనేక వ్యాధులకు కారణమయ్యే సూక్ష్మ ధూళి కణాలు పర్టిక్యులేట్ మేటర్ (పీఎం) 2.5 స్థాయి 306గా ఉంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా రాబోయే రోజుల్లో ఢిల్లీ రోజువారీ సగటు ఏక్యూఐ చాలా పేలవమైన స్థితిలో ఉంటుందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. ఎక్యూఐ అనేది ఒక ప్రాంతంలో గాలి నాణ్యతను తెలియజేసే సూచిక. ఇది ఆ ప్రాంతంలో ఉండే గాలి ఎంత కలుషితమై ఉందనే విలువను తెలియజేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువుల బట్టి తెలుసుకోవచ్చు. గాలిలో ఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవడం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు. వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తించబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతా ప్రమాణాల ఆధారంగా వాయునాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మేటర్ (పియం) అనేది గణనీయమైన కాలుష్య కారకం. గాలిలో పియం 2.5, పియం 10 లను కొలవడం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు ఉండే కణాల సాంద్రతను తెలియజేస్తుంది. 2.5 మైక్రోన్లు లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను పియం 2.5 అని, 10 లేదా అంతకంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను పియం 10 అని అంటారు. ఈ కణాలు ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాల నుండి వెలువడి గాలిలో కలుస్తాయి. ఇవి గాలిలో ఘనకణాలు, ద్రవబిందువుల మిశ్రమం రూపంలో ఉంటాయి. ధూళి, పొగ, మసి వంటి కొన్ని కణాలు మన కళ్ళకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. 2021లో చట్టబద్ధమైన సంస్థగా స్థాపించబడిన వాయు నాణ్యత నిర్వహణ కమీషన్ (సిఏక్యూఎం) నేషనల్ క్యాపిటల్ రీజియన్ (ఎన్సిఆర్) పరిసర ప్రాంతాలలో వాయు నాణ్యత నిర్వహణను పర్యవేక్షిస్తుంది. ఇది ఏక్యూఐ పరిమితుల ఆధారంగా నాలుగు దశలను కలిగి ఉంది. "పేలవమైన" గాలికి స్టేజ్ 1 (201-300), "చాలా పేలవమైన" (301-400) స్టేజ్ 2, "తీవ్రమైన" కోసం స్టేజ్ 3 (401-450), "అతి తీవ్రమైనవి"(450 కంటే ఎక్కువ) స్టేజ్ 4 గా వర్గీకరించడం జరిగింది.



తీసుకుంటున్న చర్యలు:

వాయునాణ్యత నిర్వహణ కమిషన్ అక్టోబర్ 22 ఉదయం 8 గంటల నుండి జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్సిఆర్) అంతటా అక్టోబర్ 14 నుండి ఉన్న గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ (జిఆర్ఎపి) మొదటి దశ కార్యాచరణ ప్రణాళికతోపాటుగా పదకొండు అంశాలతో జిఆర్ఎపి రెండవ దశను కఠినంగా అమలుచేయాలని సూచించింది. దీనిలో భాగంగా జాతీయ రాజధాని ప్రాంతంలో బొగ్గు, కట్టెలు, డీజిల్ జనరేటర్ సెట్ల వాడకంపై ఆంక్షలు విధించారు. నిర్దేశిత రోడ్లపై రోజూ యాంత్రికంగా ఊడ్చడం, నీరు చల్లడం, నిర్మాణ, కూల్చివేత స్థలాల్లో దుమ్ము నియంత్రణ చర్యలు అమలు చేయాలి. ట్రాఫిక్ రద్దీని తగ్గించడానికి, కీలక పాయింట్ల వద్ద ట్రాఫిక్ సిబ్బందిని నియమించి, ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించేందుకు పార్కింగ్ ఫీజులను పెంచనున్నారు. అదనపు బస్సు, మెట్రో సర్వీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు. ప్రజలు ప్రజా రవాణాను ఉపయోగించాలని, వ్యక్తిగత వాహనాల వాడకాన్ని తగ్గించాలని, వాహన ఎయిర్ ఫిల్టర్లను క్రమం తప్పకుండా మార్చాలని, దుమ్మును ఉత్పత్తి చేసే నిర్మాణ కార్యకలాపాలను అక్టోబర్ నుంచి జనవరి వరకు పరిమితం చేయాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ రద్దీ పాయింట్ల వద్ద తగినంత సిబ్బందిని మోహరిస్తారు. మెట్రో సేవల ఫ్రీక్వెన్సీని పెంచారు. ఢిల్లీ ఎన్సిఆర్ అంతటా ఘన వ్యర్థాలు బయోమాస్ను బహిరంగంగా కాల్చడం పూర్తిగా నిషేధించబడింది. 97 ట్రాఫిక్ రద్దీ ప్రాంతాల్లో అదనంగా 1,800 మంది ట్రాఫిక్ సిబ్బందిని నియమించనున్నారు. కాలుష్య హాట్ స్పాట్లలో వాటర్ స్ప్రేయింగ్ పెంచడానికి ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మరో 6,200 మంది కార్మికులను నియమించింది. హర్యానా, యూపీ, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి ఢిల్లీలోకి డీజిల్ బస్సుల ప్రవేశాన్ని నిలిపివేయడమో లేదా పరిమితం చేయడమో చేయనున్నారు. వాటి నుండి వచ్చే ఉద్గారాలను నియంత్రించడానికి కఠిన నిబంధనలు అమలు చేసే అంశాన్ని పరిశీలిస్తున్నారు.

**కారణాలు:**

ఢిల్లీ పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ లలో పంట వ్యర్థాలను కాల్చడం కాలుష్యానికి ప్రధానకారణం. పంట దహనానికి పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకోవడంలో హర్యానా, పంజాబ్ విఫలమయ్యాయని అక్టోబర్16న సుప్రీంకోర్టు విమర్శించింది. ఇంకా గాలి వేగం తక్కువగా ఉండటం, పండుగల సమయంలో టపాసులు పేల్చడం వంటి వివిధ కారణాల వల్ల గాలి ముఖ్యంగా విషపూరితంగా మారుతుంది. పవర్ ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్య కారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యల ద్వారా ప్రమాదకర రేణువులు ఉత్పత్తి అవుతున్నాయి. ఇంధన చెక్క ముక్కలు, ఎండుగడ్డి, ఆకులు, పశువుల పేడ తడి మిశ్రమం నుండి తయారు చేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటడానికి భూమిని త్వరగా సిద్ధం చేయడానికి పంట కోత తర్వాత అవశేషాలను కాల్చడం, బయో మాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ పైరోలిసిస్ ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటివలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి.

**ప్రభావాలు:**

ఐదేళ్లలోపు పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులు, రోగనిరోధక తక్కువగా ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమవుతారు. ఇంకా ఆటో డ్రైవర్లు, రిక్షా పుల్లర్లు,ట్రాఫిక్ పోలీసులు వంటి వారికి ప్రమాదం. అలాగే వీధి వ్యాపారులపై ప్రభావం చూపుతుంది. ఒకవేళ పాఠశాలలకు సెలవులు ప్రకటిస్తే విద్యార్థులు చాలా నష్టపోతారు.

**జాగ్రత్తలు:**

ఆరుబయట వెళ్ళడం మానుకోవాలి. ఎన్ 95 మాస్కులు వాడాలి. ఎయిర్ ప్యూరిఫైయర్లను ఉపయోగించాలి. కారు కిటికీలను తెరవకూడదు. పరిశుభ్రమైన ఇంధనాలను వాడాలి. వంటకు బొగ్గు, కలపను ఉపయోగించకూడదు.

**పరిష్కారాలు :**

వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటల్కి మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెష్నర్లు, డియూడరెంట్లు వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ఎనర్జీ స్టార్ సర్టిఫికేట్ పొందిన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ఎంచుకోవాలి. కాలుష్య కారకాల ఉత్పత్తులను తగ్గించుకోవాలి.

**జనక మోహన రావు దుంగ**
**8247045230**

# మోల్ డే: సెలబ్రేషన్ ఆఫ్ కెమిస్ట్రీ



రసాయన శాస్త్రంలో ప్రాథమిక కొలిచే యూనిట్ జ్ఞాపకార్థంగా నేషనల్ మోల్ డే సృష్టించబడింది. ఇది 6.02 ఐ 10ిట అనే యూనిట్, దీనిని అవోగాడ్రో సంఖ్య అని పిలుస్తారు. రసాయన శాస్త్రం కొలిచే యూనిట్‌కు ఒక ప్రత్యేక రోజును సృష్టించడం కొంత అసాధారణంగా అనిపించవచ్చు. కానీ, ఇది కేవలం ఒక యూనిట్ గురించినది మాత్రమే కాదు, దీని ప్రాధాన్యత చాలా విస్తృతంగా ఉంది.అవోగాడ్రో సంఖ్య (6.02 ఐ 10ిట) ను జ్ఞాపకంగా ఉంచుకోవడానికి, నేషనల్ మోల్ డే ఫౌండేషన్ అక్టోబర్ 23న ఉదయం 6:02 నుండి సాయంత్రం 6:02 వరకు ఈ రోజును నిర్వహిస్తుంది. ఈ రోజు ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో రసాయన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడం, అలాగే మోల్ యూనిట్ చుట్టూ ఉన్న ఆసక్తికరమైన విషయాలను తెలియజేయడం.మోల్ డే అనేది రసాయన శాస్త్రవేత్తలు, రసాయన శాస్త్ర అభిమానులు విద్యార్థుల కోసం ఒక ఆహ్లాదకరమైన, అనధికారిక సెలవుదినం. ఇది అక్టోబర్ 23న ఉదయం 6:02 నుండి సాయంత్రం 6:02 వరకు జరుగుతుంది. ఈ రోజు అవోగాడ్రో సంఖ్యను (6.02 10) స్మరించడానికి నిర్వహిస్తారు, ఇది రసాయన శాస్త్రంలో ముఖ్యమైన స్థిరాంకం. ఈ సంఖ్య ఒక పదార్థంలోని ఒక మోల్‌లో ఎన్ని కణాలు (అణువులు లేదా ఐన్లు) ఉన్నాయో తెలియజేస్తుంది. స్టోయికియోమెట్రీ రసాయన గణనలకు ఇది చాలా అవసరమైనది. మైక్రోస్కోపిక్ మాక్రోస్కోపిక్ ప్రపంచాల మధ్య సంబంధాన్ని అన్వేషించడంలో శాస్త్రవేత్తలకు ఇది సహాయపడుతుంది.

**మోల్ డే చరిత్ర:** మోల్ డే అనేది 1980ల ప్రారంభంలో విస్కాన్సిన్‌కు చెందిన ఉన్నత పాఠశాల కెమిస్ట్రీ ఉపాధ్యాయుడు మారిస్ ఓహ్లెర్ రసాయన శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించడానికి స్థాపించారు. నేషనల్ మోల్ డే ఫౌండేషన్ 1991లో ఈ వేడుకను లాంఛనంగా విస్తృతంగా నిర్వహించడానికి స్థాపించబడింది, దీని ముఖ్య ఉద్దేశ్యం కెమిస్ట్రీని సరదాగా అందరికీ చేరువగా ఉంచడం. తేదీ, అక్టోబర్ 23 (10/23), అవోగాడ్రో సంఖ్యకు అనుగుణంగా ఉంటుంది, సమయం, 6:02 నుండి 6:02 వరకు, దాని సంఖ్యా విలువ (6.02 10)ను ప్రతిబింబిస్తుంది.

మోల్ భావన:

సిస్టమ్‌లోని ఏడు ముఖ్యమైన బేస్ యూనిట్‌లలో మోల్ ఒకటి, ప్రత్యేకంగా ఒక పదార్థం పరిమాణాన్ని కొలవడానికి రూపొందించబడింది. ఇంటర్నేషనల్ సిస్టమ్ ఆఫ్ యూనిట్స్ ద్వారా 1971లో ప్రవేశపెట్టబడింది, 12 గ్రాముల స్వచ్ఛమైన కార్బన్-12లో దాదాపు 6.02 10 రేణువులలో ఉన్నటువంటి పరమాణువులు లేదా అణువుల వంటి అనేక ప్రాథమిక అంశాలను కలిగి ఉన్న ఏదైనా పదార్థం మొత్తాన్ని మోల్ సూచిస్తుంది

**రసాయన శాస్త్రంలో మోల్ ప్రాముఖ్యత:**

1.స్టోయికియోమెట్రీ ప్రాథమికంగా మోల్‌పై ఆధారపడి ఉంటుంది, ఇది రసాయన ప్రతిచర్యలను లెక్కించడానికి కీలకమైన యూనిట్‌గా పనిచేస్తుంది. ఈ భావన రసాయన శాస్త్రవేత్తలు అణువులు లేదా పరమాణువుల సంఖ్యను గ్రాముల వంటి స్పష్టమైన కొలతకు కనెక్ట్ చేయడానికి వీలు కల్పిస్తుంది, తద్వారా ప్రతిచర్యల సమయంలో పదార్థాల ప్రవర్తనకు సంబంధించి ఖచ్చితమైన అంచనాలను సులభతరం చేస్తుంది.

ఇంటర్నేషనల్ సిస్టమ్ ఆఫ్ యూనిట్స్ ఏడు ప్రాథమిక యూనిట్లలో, మోల్ ఒక పదార్థం పరిమాణాన్ని లెక్కించడానికి కీలకమైనది. ఈ యూనిట్ 1971లో నిర్వచించబడింది, 12 గ్రాముల స్వచ్ఛమైన కార్బన్-12లో సుమారు 6.02 10 కణాలు ఉంటాయనే భావనకు అనుగుణంగా, అణువులు లేదా మాలిక్యూల్స్ వంటి అనేక ప్రాథమిక కణాలను కలిగి ఉన్న ఏదైనా పదార్థం పరిమాణానికి మోల్ అనుగుణంగా ఉంటుంది.

**2.బ్యాలెన్సింగ్ సమీకరణాలు:** మోల్‌లను ఉపయోగించడం రసాయన సమీకరణాలను సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది, ప్రతి మూలకం అణువుల సంఖ్య ప్రతిచర్యకు ముందు తర్వాత సంరక్షించబడిందని నిర్ధారిస్తుంది.

**3.మోలార్ ద్రవ్యరాశి :** మోలార్ ద్రవ్యరాశి అనేది గ్రాములలో వ్యక్తీకరించబడిన పదార్థం ఒక మోల్ ద్రవ్యరాశిని సూచిస్తుంది. ఇది పరమాణు ద్రవ్యరాశి యూనిట్లు గ్రాముల మధ్య వారధిగా పనిచేస్తుంది.

4. Gas Laws అవోగాడ్రో చట్టం ప్రకారం, ఒకే ఉష్ణోగ్రత పీడనం వద్ద సమాన పరిమాణంలో ఉన్న వాయువులు ఒకే సంఖ్యలో అణువులను కలిగి ఉంటాయి. ఈ భావన, ప్రతిచర్యలలో వాయువు ప్రవర్తనను అర్థం చేసుకోవడంలో కీలకమైనది.

**మోల్ డే ఎలా జరుపుకుంటారు?:**

మోల్ డేని కెమిస్ట్రీ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగల వ్యక్తులు వివిధ విద్యా వినోద కార్యక్రమాల ద్వారా జరుపుకుంటారు. పాఠశాలలు కెమిస్ట్రీ క్లబ్‌లు తరచుగా అనేక నేపథ్య కార్యక్రమాలను నిర్వహిస్తాయి, అవి:

**1. మోల్-థీమ్ గేమ్‌లు క్విజ్‌లు:**

మోల్-సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి లేదా రసాయన సమీకరణాలను సమతుల్యం చేయడానికి పోటీలు నిర్వహించబడతాయి.

**2.ప్రయోగశాల ప్రయోగాలు:**

వాయువుల మోలార్ ద్రవ్యరాశిని నిర్ణయించడం లేదా విద్యుద్విశ్లేషణ ద్వారా అవోగాడ్రో సంఖ్యను లెక్కించడం వంటి మోల్ భావన ఆచరణాత్మక అనువర్తనాలను ప్రదర్శించడానికి ప్రత్యేక ప్రయోగాలు నిర్వహించబడతాయి.

**మోల్ డే థీమ్స్:** ఏటా, మోల్ డే కోసం ఒక థీమ్‌ను ప్రతిపాదిస్తుంది, ప్రతి ఒక్కరినీ వారి ఉత్సవాల్లో ఉపయోగించమని ప్రోత్సహిస్తుంది. ఈ థీమ్‌లు తరచుగా "మోల్" ("మోలార్ ఎక్లిప్స్" "మోలార్ ఎక్స్‌ప్రెస్" వంటి) పేర్లను కలిగి అనేక సృజనాత్మక వ్యక్తీకరణలకు దారితీస్తాయి.

**అవగాడ్రో వారసత్వం:** మోల్ డే ఒక ఉల్లాసమైన స్మారక చిహ్నంగా పనిచేస్తుంది, అయినప్పటికీ రసాయన శాస్త్ర రంగంలో అమెడియో అవోగాడ్రో చేసిన ముఖ్యమైన కృషికి ఇది ఏకకాలంలో నివాళి అర్పిస్తుంది. ఒకే విధమైన ఉష్ణోగ్రత పీడనం వద్ద సమాన పరిమాణాల వాయువులు సమాన సంఖ్యలో కణాలను కలిగి ఉంటాయని అతని సంచలనాత్మక సిద్ధాంతం, సమకాలీన రసాయన శాస్త్రానికి మూలస్తంభం.మోల్ డే విద్యార్థులు కెమిస్ట్రీ గురించి తెలుసుకోవడానికి సబ్జెక్ట్‌తో నిమగ్నమవ్వడానికి మార్గాన్ని అందిస్తుంది. అవోగాడ్రో సంఖ్య వంటి సంక్లిష్ట ఆలోచనలను ప్రాక్టికల్ కార్యకలాపాలు వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం ద్వారా, ఇది విద్యార్థులకు ముఖ్యమైన రసాయన ఆలోచనలను బాగా అర్థం చేసుకోవడంలో శాస్త్రం పట్ల ఆసక్తిని పెంచుకోవడంలో సహాయపడుతుంది.

**మొహమ్మద్ అక్బర్**
**మహబూబాబాద్**



# దీపావళి ఏ రోజు?

భక్తి

చిన్నాపెద్ద తారతమ్యం లేకుండా ఆనందోత్సాహాల నడుమ కష్టాల చీకట్లు తొలగించి సుఖాల వెలుగులు ప్రసాదించాలని కోరుతూ ఉత్సాహంగా జరుపుకునే పండుగ దీపావళి. ఆనంద దీపాలను మదిలో వెలిగించుకుని సుఖసంతోషాల జీవితానికి స్వాగతం పలుకుతూ దీపావళిని ఎంతో సరదాగా జరుపుకుంటారు. ఇంటిని దీపాలతో అలంకరించి లక్ష్మీదేవికి స్వాగతం పలికి అష్ట ఐశ్వర్యాలు ఉండాలని కోరుకుంటూ భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగే దీపావళి. దీపాల వెలుగులతో నిండే దివాళికి చిన్నాపెద్దా సిద్ధమవుతున్నారు. దీపావళి సంబరం అంబరాన్ని అంటేలా జరుపుకునేందుకు రెడీ అవుతున్నారు. అయితే ఈసారి అందరి మదిని తొలిచేస్తున్న ప్రశ్న ఒకటి ఉంది. అదే దీపావళి ఏ రోజు అనేది. కొందరేమో అక్టోబర్ 31న అంటుండగా.. మరికొందరు నవంబర్ 1నే దీపావళి పండగ అని చెబుతున్నారు. మరి **ఇందులో నిజమేంటి.**

అక్టోబర్ 31వ తేదీ గురువారం ఉదయాత్ పూర్వం చతుర్దశి తిథి ఉన్నందున నరక చతుర్దశిగా, దీపావళి పండుగను జరుపుకోవచ్చు. మళ్ళీ ఇదే రోజు గురువారం సాయంకాలానికీ అమావాస్య తిథి ఉన్నందున ధనలక్ష్మి పూజలు ఆచరించవచ్చు. అంటే 31వ తేదీనే రెండు తిథులు ఉన్నందునా రెండు పండుగలు దీపావళి, ధనలక్ష్మిపూజలు ఒకే రోజు జరుపుకోవచ్చని రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా అందోల్ డివిజన్ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, చిదిరె శ్యామ్ నాథ్ శర్మ చెప్పారు. పండగకు సంబంధించి ఆయన తెలిపిన మరిన్ని వివరాలు..

**వేద క్యాలెండర్లో..**

సాధారణంగా దీపావళి పండుగను ఏటా అశ్వయుజ మాసంలో అమావాస్య రోజు జరుపుకుంటారు. వేద క్యాలెండర్ ప్రకారం(తెలుగు రాష్టాల్లో) అక్టోబర్ 31 మధ్యాహ్నం 3 గంటల 52 నిమిషాలకు అమావాస్య మొదలవుతుంది. ఈ అమావాస్య నవంబర్ 1 సాయంత్రం 6 గంటల 16 నిమిషాలకు ముగుస్తుంది. దాని తరువాత పాడ్యమి మొదలవుతుంది. దీంతో అక్టోబర్ 31నే పండగ జరుపుకోవాలని శ్యామ్ నాథ్ శర్మ చెప్పారు.

**పూజా సమయాలు**

లక్ష్మీ పూజ ముహూర్తం: అక్టోబర్ 31, 2024న సాయంత్రం 05:36 నుండి 06:16 వరకు

అమావాస్య తిథి ప్రారంభం: అక్టోబర్ 31, 2024న మధ్యాహ్నం 03:52

అమావాస్య తిథి ముగింపు: నవంబర్ 01, 2024న సాయంత్రం 06:16 గంటలకు

ధృక్ పంచాంగం ప్రకారం కొన్ని ప్రాంతాల్లో దీపావళి వేడుకలు నవంబర్ 1వ తేదీన జరుపుకుంటారు.




శాకాహారులు ఎదుర్కొనే ప్రధాన సమస్య బి12 లోపం. కొన్ని స్పష్టమైన లక్షణాల రూపంలో ఈ లోపం బయటపడుతూ ఉంటుంది. వాటిని గమనిస్తూ, వైద్యుల సూచన మేరకు బి12ను భర్తీ చేస్తూ ఉండాలి.నాడుల ఆరోగ్యం, ఎర్ర రక్తకణాల ఉత్పత్తి, మెదడు పనితీరులకు బి12 అవసరం. ఈ విటమిన్ లోపిస్తే, పలు రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. భిన్నమైన లక్షణాలు, మూల కారణాన్ని కచ్చితంగా కనిపెట్టే వీలు లేకుండా, అయోమయానికి గురి చేస్తాయి. కాబట్టి బి12 లోపంతో తలెత్తే లక్షణాల మీద అవగాహన ఏర్పరుచుకోవడం అవసరం.

**చేతుల్లో, పాదాల్లో చిత్రమైన సమస్య**

విటమిన్ బి12 లోపం ప్రారంభంలో చేతుల్లో, పాదాల్లో సూదులతో పొడుస్తున్నట్టు అనిపిస్తుంది. ఈ చిత్రమైన లక్షణానికి కారణం బి12 లోపం మూలంగా, నాడీ కణాలు సమర్థంగా పని చేయకపోవడమే! ఈ సమస్యను నిర్లక్ష్యం చేస్తే, నాడులకు మరింత నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.. కాబట్టి చేతుల్లో, పాదాల్లో సూదులతో గుచ్చుతున్నట్టు అనిపిస్తే, వెంటనే వైద్యుల దృష్టికి తీసుకువెళ్లాలి.

గుండె దడ దడ..విటమిన్ బి12 తగ్గితే, రక్తంలో ఆక్సిజన్ మోతాదు కూడా తగ్గుతుంది. దాంతో రక్తాన్ని సరఫరా చేయడం కోసం గుండె అవసరానికి మించి కష్టపడవలసి వస్తుంది. దాంతో గుండె దడ పెరుగుతుంది. అకస్మాత్తుగా గుండె వేగంగా కొట్టుకోవడం మొదలుపెట్టినా, గుండె వేగంలో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నా బి12 లోపంగా భావించాలి.

## వాజ్‌పాయ్ కిచిడీ వండితే.. ఉపవాస దీక్షలో ఉన్నవాళ్లు కూడా వ్రతభంగం చేసుకునేవాళ్లట!







రాజకీయ నాయకులకు విషయ పరిజ్ఞానం, వాక్చాతుర్యం ఎక్కువగా ఉంటాయనుకుంటాం. సినీ తారల దృష్టంతా తమ అందచందాల మీదే అని భావిస్తాం. కానీ, వారికీ కొన్ని ఇష్టాలు ఉంటాయి. కొందరు ఆహారాన్ని ఆస్వాదించడంలో రారాజులైతే, మరికొందరు గరిట తిప్పడంలో నలభీములమేనని బలంగా చెప్పుకొంటున్నారు. పలువురు బాలీవుడ్ నటులు, ప్రముఖ నేతలు పాకశాస్త్రంలో తాము ప్రవీణులమని కుండబద్దలు కొట్టి చెబుతున్నారు. రుచులను ఆస్వాదించంలోనే కాదు, శుచిగా వండటంలోనూ తాము భీమసేనుడి వారసులమని సగర్వంగా ప్రకటిస్తున్నారు.

%వంటలు వండటం ఒక కళ. పాకశాస్త్రం అనుభవం కొద్దీ వచ్చే విద్య కాదు. అనురాగంతో నేర్చుకోవాల్సిన కళ అంటారు పాకయాజులు. ఒక్కసారి వంట పట్టు చిక్కిందా.. స్వయం పాకం రుచి చూస్తే గానీ తృప్తి కలగని మహానేతలు ఎందరో! భారత మాజీ ప్రధాని వాజ్‌పాయ్ కూడా ఆ తరహా వ్యక్తే! మంచి హస్తవాసి ఉన్న వంటవాడు. వాజ్‌పాయ్ కిచిడీ వండితే.. ఆ రోజు ఉపవాస దీక్షలో ఉన్నవాళ్లు సైతం.. వ్రతభంగం చేసుకునేవాళ్లట. తన ఇంటికి అద్వానీ కలవడానికి వస్తే.. ప్రేమగా కిచిడీ వండిపెట్టేవారట. సీ ఫుడ్ వండటంలోనూ ఈ కవినేత సిద్ధహస్తుడే!! కిచిడీ అంత చక్కగా వండేవాడు కాబట్టే.. కిచిడీ లాంటి సంకీర్ణ ప్రభుత్వాన్ని సమర్థంగా నిర్వహించారని అప్పట్లో పొలిటికల్ జోక్ వినిపించేది! ఇటీవల వాజ్‌పాయ్ బయోపిక్ 'మై అటల్ హూ' విడుదలైంది. అందులో అటల్ పాత్ర పోషించిన పంకజ్ త్రిపాఠి.. షూటింగ్ జరిగినన్ని





రోజులూ కిచిడీ మాత్రమే తిన్నాడంటే.. వాజ్‌పాయ్‌కీ, కిచిడీకి ఎంత అవినాభావ సంబంధం ఉందో తెలుసుకోవచ్చు.

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మాంచి ఆహారప్రియుడు. వివిధ రుచులను ఆయన పరిచయం చేసిన విధానం.. ఆ పదార్థం కన్నా మిన్నగా ఉంటుంది. 'ఒకసారి పుణెలో రాత్రి పది గంటలు దాటింది. అక్కడ ఫలానా హొటల్‌లో చేసే ఆలూ పకోడీ తినాలనిపించింది. అప్పటికప్పుడు బయల్దేరా..' ఇలా ఆ పదార్థాన్ని చేజిక్కించుకున్న వైనాన్ని ఆసక్తికరంగా పంచుకుంటారు గడ్కరీ. అక్కడితో ఆగిపోరు. సదరు పదార్థం ఎలా చేస్తారో కూడా చవులూరేలా వర్ణిస్తారు. ఇప్పుడు సోషల్ మీడియా రీల్స్‌లో ఆయన పొలిటికల్ స్టేట్‌మెంట్ల కన్నా.. వంటకాల ముచ్చట్లే ఎక్కువ వైరల్ అవుతున్నాయి.

ఒకప్పటి యాక్షన్ హీరో జాకీష్రాఫ్ గొప్ప భోజనప్రియుడని ఈ మధ్యకాలంలో సోషల్ మీడియా వెలికి తీసింది. ఆయనగారు తినడంలోనే కాదు.. వండటంలోనూ మహారాజే! పాకశాస్త్ర అనుభవాలను తెలుసుకోవడానికి ఆయన్ను ఇంటర్వ్యూలు చేస్తున్నారంటే అతిశయోక్తి కాదు. తన ఫామ్‌హౌజ్‌లో పాత్రికేయులకు ఏయే పదార్థాలు ఎలా వండాలో విడమర్చి చెప్పిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. 'వంకాయ బడితం' చేసే విధానాన్ని జాకీష్రాఫ్ వర్ణించిన వైనానికి నెటిజన్లు ఫిదా అయ్యారు. ఆ ఒక్క రీల్.. లక్షల్లో వ్యూస్ కొల్లగొట్టింది. తరచూ వంటింటి చిట్కాలు చెబుతుంటారు కూడా! ఏ పాకంలో ఎంత ప్రమాణంలో పదార్థాలు వేయాలో వివరిస్తుంటారు జాకీ!

ఫ్యామిలీ స్టార్ అజయ్ దేవ్‌గణ్‌ను చేసుకున్నందుకు తాను అదృష్టవంతురాలినని కాజోల్ పలు సందర్భాల్లో చెబుతూ ఉంటుంది. ఆయన చేయి కాల్చుకోకుండా వంట చేయడంలో దిట్ట కావడం కూడా ఒక కారణమని తేలింది. శ్రీమతి అంటే ప్రేమ ఉన్న అజయ్.. మొఘలాయీ రుచులు ఆమెకు ప్రేమగా వండిపెడతాడట. మటన్ వెరైటీలు చేయడంలోనూ తనను కొట్టేవాడు లేడని మీసం మెలేస్తుంటాడు అజయ్ దేవ్‌గణ్.

బాలీవుడ్ యాక్షన్ హీరో అక్షయ్‌కుమార్ తినడం తక్కువే! కానీ, వండటంలో ఆయనకు మంచి పేరుంది. థాయ్ వెరైటీలు చేయడంలో అక్షయ్ కింగ్ అని బాలీవుడ్ టాక్. షూటింగ్ లేనప్పుడు.. వంటింట్లోనే కాలక్షేపం చేస్తాడట. ఆ రోజు థాయ్ రుచుల

## తలకు రాద్దాం మందారతైలం



'ఎందుకో తెలియదు... జుట్టు రాలిపోతోంది...' అనేవారే ఎక్కువ ఇప్పుడు. దానికీ కారణాలుంటాయి. అవేంటీ... జుట్టు రాలే సమస్యను ఎలా అధిగమించాలో చూద్దామా.

ఒత్తిడి, నిద్రలేమి, రసాయనాలున్న ఆహారం తీసుకోవడం... వంటి సమస్యల ప్రభావంతో జట్టు రాలడం, బాల మెరుపు, చుండ్రు లాంటివి ఇబ్బంది పెడతాయి. వీటన్నింటికి తోడు వ్యక్తిగత శరీర ప్రకృతి, ఆహారపుటలవాట్లు, జీవనశైలి వంటివీ ఉంటాయి. శిరోజాలు ఆరోగ్యంగా ఉండాలంటే సరైన ఆహారంతోపాటు, పలు రకాల నూనెల్ని వాడాలి. అప్పుడే పట్టులాంటి జుట్టును సొంతం చేసుకోవచ్చు.

జుట్టుకి శారీరక, మానసిక ఆరోగ్యం కూడా అవసరమే. సమయానికి ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా కూరగాయలు, పండ్లు, మొలకెత్తిన గింజలు ఉండేలా చూసుకోవాలి. ఫాస్ట్‌ఫుడ్స్‌లో శరీరానికి హాని కలిగించే రసాయనిక పదార్థాలు, కొవ్వులుంటాయి. ఇవి దుష్ప్రభావాన్ని చూపిస్తాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. డైటింగ్ పేరుతో సన్నబడాలనే దిశగా సరైన ఆహారం తీసుకోకపోవడం కూడా సరికాదు.

మానసిక ఒత్తిడి జుట్టుపై ప్రభావం చూపి, రాలిపోయేలా చేస్తుంది. కాబట్టి యోగా, ధ్యానం, వ్యాయామం వంటివి చేయాలి. అవి మనసును ప్రశాంతంగా ఉంచుతాయి. రోజులో చేసే పనులను సమయానుకూలంగా కేటాయించుకుని పూర్తి చేస్తూ, ఒత్తిడిని తగ్గించుకోవడం కూడా అవసరమే.

యష్టిమధు..దీన్ని అతి మధురం అని కూడా అంటారు. ఇది జుట్టుకు ఔషధంలా పని చేస్తుంది. గ్లాసు నీటిలో నాలుగు లేదా అయిదు చెంచాల యష్టిమధు చూర్ణం వేసి సగం నీరు ఆవిరైపోయేలా మరిగించాలి. మిగిలిన దానిని మెత్తని వస్త్రంలో వడపోసి ఉంచుకోవాలి. తలస్నానం చేసేటప్పుడు ఆఖరి మగ్గు నీళ్లు పోసే ముందు తలను ఈ కషాయంతో తడపాలి. రెండు నిమిషాలు ఆరనిచ్చి ఆ తరువాత చివరి మగ్గు నీటిని తలపై పోసుకుంటే చాలు. జట్టు రాలడం తగ్గుతుంది.

ఇంటి చిట్కాలు...మందార: ఈ పూల రసాన్ని ప్రతిరోజూ కొబ్బరినూనె రాసుకున్నట్లుగా తలకు పట్టిస్తే జుట్టు రాలే సమస్య అదుపులో ఉంటుంది. దీనికోసం ఎండబెట్టిన మందార పూలను నీళ్లలో వేసి మరిగించి, సన్నటి వస్త్రంలో వడకట్టి చల్లార్చుకోవాలి. ఆ రసాన్ని తలకు రాసుకోవాలి.

మందార తైలం: నాలుగు కప్పుల మందార పూల రసం లేదా కషాయానికి కప్పు కొబ్బరినూనె కలపాలి. ఆ తరువాత నూనె మాత్రమే మిగిలేలా సన్నటి మంటపై కాచి చల్లార్చాలి. దీనిని వడకట్టి శుభ్రమైన గాజు సీసాలో భద్రపరుచుకొని తలనూనెగా వాడుకోవాలి. దీంతో జుట్టు రాలడం తగ్గి, నల్లగా నిగనిగలాడుతుంది.ఉసిరి: ఇది తలకు ఔషధంలా పని చేస్తుంది. తలస్నానం చేసేటప్పుడు చివరి మగ్గు నీళ్లు పోసుకునే ముందు అరకప్పు ఉసిరి రసంతో తలను తడపాలి. తరువాత ఆఖరి మగ్గు నీళ్లను తలపై పోయాలి. దీంతో జుట్టు రాలడం తగ్గుముఖం పడుతుంది. మ ృదువుగా, ఒత్తుగా తయారవుతుంది.ఆమ్ల తైలం: నాలుగు కప్పుల ఉసిరి రసం లేదా కషాయానికి కప్పు కొబ్బరి నూనె కలిపి సన్నటి మంటపై నూనె మాత్రమే మిగిలేలా కాచాలి. చల్లారిన తరువాత వడపోసి సీసాలో భద్రపరుచుకోవాలి. దీన్ని నిత్యం తలకు వాడితే జట్టు రాలే సమస్య చాలామటుకూ తగ్గుతుంది.

## జపనీయులు ఎక్కువకాలం జీవించడానికి కారణం ఏంటో తెలుసా?.. వారిని మనమూ అనుసరిస్తే పోలా?

భూమ్మీద అతి ఎక్కువ కాలం జీవించే మనుషులు ఎక్కడ ఉన్నారని ఎవరైనా అంటే వెంటనే గుర్తుకువచ్చే పేరు జపాన్. ప్రత్యేకమైన జీవనవిధానం, సామాజిక, సాంస్కృతిక సంబంధాల కారణంగా జపనీయులకు సుదీర్ఘ జీవిత ప్రాప్తి కలిగింది. ఆ దేశస్తుల ఆరోగ్యకరమైన సుదీర్ఘ జీవితం వెనక కొన్ని అలవాట్లు ఉన్నాయి.

నడక ప్రాధాన్యం

చాలామంది జపాన్ దేశస్తులు పని ప్రదేశాలకు, విద్యాసంస్థలకు సాధ్యమైనంత వరకు నడిచి గానీ, సైకిల్ మీదగానీ వెళ్తారు. మరీ దూరం అనుకుంటే ప్రజా రవాణా ఉపయోగించుకుంటారు. ఇలా వారి జీవితంలో నడక, సైక్లింగ్ విడదీయరాని భాగాలు. ఇలా చేయడం వారి గుండె ఆరోగ్యానికి, కండరాల పటుత్వానికి, మంచి ఫిట్‌నెస్‌కు దోహదపడుతున్నది.

**హరా హచి బు**

జపాన్ ఆహార విధానంలో 'హరా హచి బు'ను విస్తృతంగా అనుసరిస్తారు. అంటే కడుపు నిండా కాకుండా%"% 80 శాతం నిండే వరకే తినాలని అర్థం. ఇది ఎక్కువమొత్తంలో తినకుండా నియంత్రిస్తుంది. మెరుగైన అరుగుదలకు సహకరిస్తుంది. అలా జపనీయులు ఆరోగ్యకరమైన బరువును నిలుపుకొంటారు. రోగాల ముప్పును తగ్గించుకుంటారు.

**చాయ్ ప్రేమికులు**

తేనీరులో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం. ఇక ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాటానికి గ్రీన్ టీ సాయపడుతుంది. జీవక్రియల రేటును మెరుగుపరుస్తుంది. గుండెజబ్బులు, క్యాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. రోజూ గ్రీన్ టీ తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో!

**శాంతి సామరస్యాలు**

జపాన్‌లో 'వ' అనే అంశానికి ప్రాధాన్యం ఉంది. ఇది సమాజంలో శాంతియుత సహజీవనాన్ని ప్రోత్సహిస్తుంది. అందరితో కలివిడిగా ఉండటం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. మానసిక ఆరోగ్యం బాగుపడుతుంది. తోటివారితో సత్సంబంధాలు ఏర్పడతాయి.

**ఇకిగాయ్**

ఇది జపనీయుల రోజువారీ జీవితంలో తమకంటూ ఏదో ఒక ప్రయోజనం వెతుక్కునేలా చేస్తుంది. దాంతో వాళ్లు తమ పనిలో సంతృప్తి చెందుతారు. ఒత్తిడిని తగ్గించుకుంటారు. మానసిక ఆరోగ్యం మెరుగ్గా ఉంచుకుంటారు. జపనీయుల దీర్ఘకాల జీవితంలో ఇకిగాయ్ అండ ఎంతో!

పరిశుభ్రతే ప్రధానం

వ్యక్తిగతం మొదలుకుని పరిసరాల వరకు జపనీయులు పరిశుభ్రతకు చాలా ప్రాధాన్యం ఇస్తారు. రోజూ స్నానం చేయడం, తరచుగా చేతులు కడుక్కోవడం, శుభ్రమైన పరిసరాల్లో జీవించడం పట్ల వాళ్లెంతో శ్రద్ధ చూపుతారు. అలా మంచి ఆరోగ్యానికి హామీ ఇచ్చుకుంటారు.

షిన్‌రిన్-యోకుఅంటే అడవిలో స్నానం చేయడం అని అర్థం. పచ్చటి ప్రకృతిలోగడిపితే రక్తపోటు, ఒత్తిడి హార్మోన్ల ఊట తగ్గుతుంది. మూడ్ మెరుగుపడుతుంది.బంధాలకు జై జపనీయులు సామాజిక సంబంధాలకు ప్రాధాన్యం ఇస్తారు.

## రక్తపోటు తగ్గిస్తుంది!



మనకు క్యాల్షియం, ఇనుము వంటి వాటి అవసరమేంటో ఎంతో కొంత తెలుసు. కానీ అంతే ప్రాధాన్యం ఉన్న మెగ్నీషియం ఏ సమయాల్లో ఉపయోగపడుతుందో తెలుసా? గర్భధారణ, మానసిక సమస్యల్ని అదుపు చేయడం మొదలుకుని మరెన్నో కీలక విషయాల్లో మెగ్నీషియం అవసరం ఉంది. అవేంటో చూద్దాం...

- మనసులో ఆందోళనా... మెడా, భుజాల నొప్పులూ, వికారం, గుండెదడ వంటి లక్షణాలు కనిపిస్తే దానికి కారణం మెగ్నీషియం లోపం కూడా కావొచ్చు. మనలో వ్యాధినిరోధక శక్తిని పెంచి ఎముకలు గుల్లబారి పోకుండా చేయడానికి ఈ ఖనిజం ఎంతగానో ఉపయోగపడుతుంది. కండరాలూ, నాడీవ్యవస్థ ఆరోగ్యానికి ఇదెంతో మేలు చేస్తుంది.
- కాల్షియం లోపం ఉన్నప్పుడు మాత్రమే ఆస్టియోపొరోసిస్ వస్తుందని అనుకుంటాం. కానీ మెగ్నీషియం కూడా అవసరమే. దీన్ని సరిపడా తీసుకున్నప్పుడే శరీరంలో విటమిన్ డి, క్యాల్షియం, రాగి, జింక్ పోషకాలను ఆహారం నుంచి శరీరం స్వీకరిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి దోహదపడుతుంది.
- గర్భధారణ సమయంలో తగినంత మెగ్నీషియంని తీసుకోవడం వల్ల ప్రసవ సమయంలో అధిక రక్తపోటు అదుపులో ఉంటుంది. సుఖప్రసవం అయ్యేలా చూస్తుంది. గర్భిణులకే కాకుండా ఎవరికైనా మెగ్నీషియం సల్ఫేట్ ఉన్న పదార్థాలు అధిరక్తపోటు రాకుండా చేస్తాయి.
- ఇంతకీ మెగ్నీషియం ఏయే పదార్థాల నుంచి పుష్కలంగా అందుతుందో తెలుసా.. దంపుడు బియ్యం, పాలకూర, సోయాబీన్స్, జీడిపప్పు, బాదంపప్పు, అరటిపండ్లూ, అంజీర, అవిసె గింజలూ, గుమ్మడి గింజలూ, పనీర్‌ల నుంచి ఈ పోషకాన్ని పుష్కలంగా పొందవచ్చు.

## ఆర్కిడ్స్‌తో అందలానికి



కేరళకు చెందిన సబీరా మొహమ్మద్, కాలక్షేపం కోసం మొదలుపెట్టిన పూల మొక్కల పెంపకం, కేరళ రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'ఉద్యాన వన శ్రేష్ఠ' పురస్కారాన్ని అందుకునే స్థాయికి ఎదిగింది. విదేశాల నుంచి ఆర్కిడ్స్‌ను దిగుమతి చేసుకుంటూ, నెలకు నాలుగు లక్షలు ఆర్జిస్తున్న సబీరా ఆసక్తికరమైన కథనమిది.

యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో ఏడేళ్ల పాటు జీవించి, స్వస్థలమైన కేరళలోని పాలక్కాడ్‌కు తిరిగొచ్చినప్పుడు సబీనాకు రోజులు గడవడం కష్టంగా మారింది. భర్త పనికీ, పిల్లలు బడికీ వెళ్లిపోయాక, ఖాళీ సమయాన్ని ఎలా గడపాలో ఆమెకు అర్థమయ్యేది కాదు. దాంతో తనకెంతో ఇష్టమైన గార్డెనింగ్‌తో కాలక్షేపం చేయాలని నిర్ణయించుకుంది సబీరా. అందుకోసం తన టెర్రస్‌నే తగిన ప్రదేశంగా ఎంచుకుంది. అలా 1998లో మల్లె, జాజి పూల మొక్కల పెంపకంతో మొదలైన సబీరా పూల మొక్కల పెంపకం ప్రయాణం ఎన్నో మలుపులు తిరిగింది. అప్పటి రోజులను గుర్తు చేసుకుంటూ... "నేను దేశం నలుమూలల నుంచీ పూల మొక్కలను సేకరించేదాన్ని. కొరియర్ ద్వారా కొన్ని మొక్కలనూ, స్వయంగా నర్సరీలను సందర్శించడం ద్వారా ఇంకొన్ని మొక్కలనూ సేకరించేదాన్ని. మొక్కలు దొరకని సందర్భాల్లో విత్తనాలనూ, మొక్కల నమూనాలనూ సేకరించి పెంచుతూ ఉండేదాన్ని. క్రమేపీ నా టెర్రస్ మొత్తం రకరకాల పూల మొక్కలతో నిండిపోయింది. ఆ తర్వాత నా ఆసక్తి అర్కిడ్ ప్లాంటేషన్ మీదకు మళ్లింది." అంటూ పూల మొక్కల పట్ల తన ఆసక్తిని పంచుకుంది సబీరా.

**ఉద్యాన శ్రేష్ఠ అవార్డు అందుకుని...**

సబీరా, ఆర్కిడ్ ప్లాంటేషన్ కోసం పాలక్కాడ్‌లోని కృష్ణ భవన్ నుంచి శాంప్లింగ్స్‌ను సేకరించింది. ఆర్కిడ్ కల్టివేషన్ గురించి లోతుగా అధ్యయనం చేసి, లెక్కలేనన్ని కొత్త వంగడాలనూ సేకరించింది. అలా ఆర్కిడ్ ప్లాంటేషన్‌లో ప్రత్యేకమైన గుర్తింపు పొందినందుకు గాను, 2006లో కేరళ రాష్ట్ర ప్రభుత్వం 'ఉద్యాన శ్రేష్ఠ' పురస్కారంతో సత్కరించడం విశేషం. అ అవార్డుతో సబీరా పూల తోట ఎంతోమంది దృష్టిని ఆకర్షించింది. రాష్ట్రవ్యాప్త పూల ప్రియులందరూ ఆమె టెర్రస్‌ను సందర్శించడం మొదలుపెట్టారు. ఆమె భర్త మొహమ్మద్ మూసా కూడా భార్యను ప్రోత్సహిస్తూ ఆర్కిడ్స్ పెంపకంలో సహాయపడడం మొదలుపెట్టాడు. అలా సబీరా థాయిల్యాండ్ నుంచి కూడా కొత్త రకం ఆర్కిడ్స్‌ను దిగుమతి చేసుకోవడం మొదలుపెట్టింది. ప్రస్తుతం ఆమె దగ్గర 1300 రకాల ఆర్కిడ్స్ ఉన్నాయి.

**టెర్రస్ నుంచి నర్సరీ వరకూ...**

టెర్రస్ మొత్తం మొక్కలతో నిండిపోవడంతో, సబీరా తన మొట్టమొదటి నర్సరీ కోసం ఎకరం స్థలాన్ని కొనుగోలు చేసింది. "నేను మొదట థాయిల్యాండ్ నుంచి, తర్వాత చైనా, తైవాన్, ఆగ్నేయాసియా దేశాల నుంచి ఆర్కిడ్ మొక్కలను దిగుమతి చేసుకోవడం మొదలుపెట్టాను" అంటూ ఆర్కిడ్ మొక్కల పట్ల తనకున్న ఆసక్తి గురించి వివరించింది. సబీరా ఆ ఒక్క నర్సరీతో ఆగిపోకుండా, పాలక్కాడ్ జిల్లాలోనే రెండో నర్సరీ మొదలుపెట్టి, దానికి పర్ల్ ఆర్కిడ్స్ అనే పేరు పెట్టింది. "ఆర్కిడ్స్‌ను పెంచడం కాస్త కష్టమైన పనే! అయినా టిష్యూ కల్చర్ ద్వారా నేను వాటిని సమర్థంగా పెంచగలిగాను.

మంచి బ్రీడర్ నుంచి టిష్యూ కల్చర్ సహాయంతో పెరిగిన ఆర్కిడ్స్‌ను కూడా కొనుగోలు చేశాను. వాణిజ్యపరమైన సాగుకు ఇలాంటి మొక్కలే ఉపయోగకరంగా ఉంటాయి" అని వివరిస్తున్న సబీరా నాణ్యమైన మొక్కల కోసం పేరున్న బ్రీడర్స్‌నే ఎంచుకుంటూ ఉంటుంది. అలాగే కస్టమర్లకు విక్రయించే ముందు, మొక్కల ఎదుగుదలను పరిశీలిచడానికి వీలుగా 50 వేల మొక్కలు ఉంచే ఒక క్వారంటీన్ ఫెసిలిటీ కేంద్రాన్ని కూడా నెలకొల్పింది.

**ఏడాదికి నాలుగు లక్షలు...**

ఔషధాల తయారీ కోసం, అలంకరణ ప్రయోజనాల కోసం ఆర్కిడ్స్ వాడకం ఇటీవలి కాలంలో విపరీతంగా పెరిగింది. కాబట్టి సబీరా తన పెర్ల్ ఆర్కిడ్స్ నర్సరీ సహాయంతో ఒక్కొక సీడ్లింగ్‌ను రకాన్ని బట్టి, 80 నుంచి 100 రూపాయలకు విక్రయిస్తోంది. ఎదిగిన మొక్కలను 250 నుంచి 350 రూపాయలకు విక్రయిస్తోంది. మొక్కలను సేకరించే అభిరుచి కలిగినవాళ్లు, గార్డెనర్లు, రైతులు, హోల్‌సేల్ నర్సరీలు సబీరా నుంచి ఆర్కిడ్స్‌ను కొనుగోలు చేస్తూ ఉంటారు. ఆ మొక్కల పెంపకం గురించి వివరిస్తూ... "పాటింగ్ మిక్స్‌ను తెప్పించుకుని, హైడ్రోక్లోరిక్ యాసిడ్‌తో దాన్ని శుభ్రపరిచి, వారం రోజుల పాటు నీళ్లతో కడిగి, తర్వాత ఎండలో ఆరబెట్టి వాడుకుంటామనీ, ఆ ప్రక్రియ మొత్తానికీ 8 నుంచి 9 రోజుల సమయం పడుతుంది" అంటూ వివరిస్తోంది సబీరా. శుభ్రం చేయని మిక్స్‌ను కిలోకు 100 రూపాయల చొప్పున, శుభ్రం చేసిన మిక్స్‌ను కిలోకు 150 రూపాయల చొప్పున విక్రయుస్తూ అదనపు ఆదాయాన్ని కూడా ఆర్జిస్తోందామె. ఇలా మొక్కల ద్వారా నెలకు దాదాపు నాలుగు లక్షల ఆదాయాన్ని ఆర్జిస్తున్నట్టు కూడా వివరించింది.

## నిద్రమత్తును వీడండిలా!



రాత్రి మత్తుగా నిద్రొస్తే ఓకే. కానీ ఆఫీసుకెళ్లాక మధ్యాహ్న భోజనం కాగానే నిద్రొస్తే మహా ఇబ్బంది. పనివేళల్లో కునుకుపాట్లతో తిప్పలు పడుతుంటారు. ఆ సమస్యను అధిగమించాలంటే ఈ చిట్కాలు పాటించండి.

-మధ్యాహ్నసమయంలో నిద్రను కంట్రోల్ చేయడానికి సహజమైన పరిష్కారాలు ఉన్నాయి. మీరు కూర్చునే డెస్క్ దగ్గర స్వల్ప వ్యాయామాలు చేయడం ద్వారా ఈ సమస్యను అధిగమించవచ్చు. -ఆఫీసులో పగటి భోజనం ముగియగానే నిద్ర వస్తున్నట్టు అనిపిస్తే, వెంటనే కుర్చీలోంచి లేచి కొద్దిదూరం చురుకైన నడకను ఆరంభించండి. ఐదు నుంచి పది నిమిషాలు అలా నడిస్తే నిద్రమత్తు కొంతవరకు తగ్గిపోతుంది.

-కుర్చీలో నిటారుగా కూర్చుని శ్వాసను లోతుగా తీసుకుని వదులుతూ ఉండాలి. నాభిపై ఒత్తిడి కలిగిందని అనిపించేవరకు ఇలా చేస్తూనే ఉండాలి. రెండు, మూడు నిమిషాలు ఇలా చేస్తే ఫలితం కనిపిస్తుంది.-మధ్యాహ్నం పనివేళల్లో నిద్ర వచ్చినట్టు అనిపిస్తే మసాజ్ చేసుకోవడం ఉత్తమం. నుదురు శిఖరం, ఆలయప్రాంతం చుట్టూ చర్మాన్ని కొద్దిసేపు మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల ఒత్తిడి తొలిగిపోయి మనసు తాజాగా ఉంటుంది.

-డెస్క్ దగ్గరే కూర్చుని కొద్దిసేపు వ్యాయామం చేయడం ద్వారా నిద్రమత్తును నియంత్రించవచ్చు.-ఒకే స్థానంలో ఎక్కువసేపు కూర్చోవడం వల్ల శక్తిస్థాయి తగ్గుతుంది. కాబట్టి మెడ వ్యాయా మం చేస్తే అవసరమైన శక్తిని అందుతుంది. నిద్ర తేలిపోతుంది.

-నిద్రమత్తులో కూరుకుపోయిన మనసును సడలించేలా చేయాలంటే చిన్నగా భుజాన్ని తిప్పాలి. భుజాలను చిన్నగా పైకెత్తి , మెడను కదిలించండి. ఇలా రెండు నిమిషాలు చేస్తే రిలాక్స్‌గా ఉంటుంది.

# చివరిగంటలో అమ్మకాల ఒత్తిడి.. నష్టాల్లో ముగిసిన స్టాక్



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిశాయి. ఉదయం మంచి లాభాలతో మొదలైనా.. చివరిగంట లో అమ్మకాల ఒత్తిడితో మార్కెట్లు నష్టాల్లోకి జారుకున్నాయి. అంత ర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల పవనాలతో నష్టాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే కొనుగోళ్లతో మార్కెట్లు లాభాల్లోకి దూసుకెళ్లాయి. చివరి సెషన్‌లో అమ్మకాల ఒత్తిడికి గురయ్యాయి. ఉదయం సెన్సెక్స్ 79,921.13 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలవగా.. ఇంట్రాడేలో 80,646.31 పాయింట్ల గరిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఒక దశలో 79,891.68 పాయింట్ల కనిష్ఠానికి పడిపోయింది. చివరకు 138.74 పాయింట్ల నష్టంతో 80,081.98 వద్ద ముగిసింది. నిఫ్టీ 36.60 పాయింట్ల పతనంతో 24,435.50 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీలో బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, టాటా కన్స్యూమర్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఇక ఎంఅండ్ఎం, సన్ ఫార్మా, ఎన్‌టీపీసీ, పవర్ గ్రిడ్ కార్ప్, శ్రీరామ్ ఫైనాన్స్ నష్టపోయాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం, స్మాల్ క్యాప్ సూచీలు ఒకశాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. సెక్టార్లలో ఐటీ ఇండెక్స్ 2 శాతానికి పైగా పెరగ్గా.. క్యాపిటల్ గూడ్స్, పవర్, ఫార్మా ఒకశాతం చొప్పున పతనమయ్యాయి.




# 24K డిజిటల్ గోల్డ్‌పైన ఉత్సాహపూరిత క్యాష్‌బ్యాక్ ప్రకటించిన ఫోన్‌పే

**న్యూఢిల్లీ–నవభూమి:** ఈ దంతేరస్, దీపావళి పండుగలను పురస్కరించుకుని 24K డిజిటల్ గోల్డ్‌పైన ఉత్సాహపూరిత క్యాష్‌బ్యాక్ ఆఫర్లను ఫోన్‌పే ప్రకటించింది. ఫోన్‌పే నుండి యూజర్లు కనీసం 1500 విలువ చేసే బంగారం కొనుగోలుపై INR 2000 వరకు గ్యారంటీడ్ క్యాష్‌బ్యాక్‌ను అందుకోవచ్చు. వన్–టైమ్ లావాదేవీలకోసం (ఒక యూజర్ కు ఒకసారి చెల్లుతుంది) 29 అక్టోబర్ నుండి 1 నవంబర్ 2024 వరకు ఈ ఆఫర్ వర్తిస్తుంది. ఫోన్‌పే తన యూజర్లకు తమ ఇంటినుండే డిజిటల్ గోల్డ్‌ను 24 ×7 వేళల్లో అందుకునే సౌకర్యాన్ని అందిస్తోంది. వన్ టైమ్ కొనుగోలు మాత్రమే కాక ఫోన్‌పే ద్వారా డిజిటల్ రూపంలో గోల్డ్ లో పెట్టుబడి పెట్టేలా ప్రతి భారతీయుడిని శక్తిమంతం చేస్తూ, తన కస్టమర్లకు ఒక క్రమ పద్ధతిలో దీర్ఘకాలికంగా పెట్టుబడి పెట్టడంలో కూడా కస్టమర్లకు సహాయం చేస్తోంది. కస్టమర్లు తమకు నచ్చిన రీతిలో ఎంత మొత్తంలో అయినా డిజిటల్ గోల్డ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇలా సేకరించుకున్న గోల్డ్ యూజర్ అకౌంట్‌లో డిజిటల్‌గా నిల్వ చేయబడి, సురక్షితమైన ఖజానాలో భౌతిక రూపంలో గోల్డ్ నిల్వ చేయబడుతుంది. ఏ సమయంలో అయినా గోల్డ్‌ను విక్రయించినప్పుడు యూజర్లు 48 గంటల్లో దానికి సంబంధించిన డబ్బును తమ అకౌంట్ లోకి క్రెడిట్ చేయించుకోవచ్చు. యూజర్లు ఫోన్‌పే ప్లాట్ ఫారంలో 99.99% స్వచ్ఛమైనదిగా ధృవీకరించిన 24K డిజిటల్ గోల్డ్‌ను సేఫ్ గోల్డ్, క్యారట్ లేన్ లాంటి డిజిటల్ గోల్డ్ రంగంలోని ప్రముఖ, విశ్వసనీయమైన సంస్థల నుండి కోనుగోలు చేసుకోవచ్చు. భారతదేశంలోని 19,000కు పైగా పోస్టల్ కోడ్లలో నివసిస్తున్న 1.2 కోట్ల మందికి పైగా కస్టమర్లు ఎలాంటి తయారీ ఖర్చులు లేకుండా పారదర్శకమైన ధరలతో ఫోన్‌పే ప్లాట్ ఫారంలో అత్యంత స్వచ్ఛమైన 24K గోల్డ్‌ను కొనుగోలు చేశారు. ఫోన్‌పేలో గోల్డ్ కొనే సమయంలో ఈ ప్రత్యేక క్యాష్‌బ్యాక్‌ను అందుకునేందుకు దశలవారీ మార్గదర్శకం: హోమ్ పేజీలోని కొనుగోళ్లు విభాగం కింద ఉన్న 'గోల్డ్'పై క్లిక్ చేయండి. 'వన్ టైమ్ కొనండి' పై క్లిక్ చేయండి. Buy in Rupeesరూపాయలలో కొనండి"ని ఎంచుకోవడం ద్వారా ముందుకెళ్లి, కనీసం 1500 రూపాయల విలువ చేసే 24K గోల్డ్ చేర్చండి. మీ గోల్డ్ కొనుగోలు తుది వివరాలను చెక్ చేసి, »%Proceed to Pay చేసేందుకు ముందుకెళ్లు'పై క్లిక్ చేస్తే చాలు. పని పూర్తయినట్టే.

# 39 దేశాలకు సోవరిన్ రేటింగ్ ప్రారంభం..గ్లోబల్ స్కేల్ రేటింగ్‌లలోకి ప్రవేశాన్ని ప్రకటించిన కేర్‌ఎడ్జ్ భారతదేశానికి BBB రేటింగ్ కేటాయించబడింది

**హైదరాబాద్–నవభూమి:** కేర్‌ఎడ్జ్ గ్లోబల్ లిమిటెడ్, భారతదేశంలోని ప్రముఖ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీలలో ఒకటైన రేటింగ్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ 39 దేశాలకు సోవరిన్ రేటింగ్స్ ఆఫ్ గ్లోబల్ ఎకానమీస్‌పై తన నివేదికను ఆవిష్కరించింది. రేటింగ్ ఏజెన్సీ భారతదేశానికి కేర్‌ఎడ్జ్ దీర్ఘకాల విదేశీ కరెన్సీ రేటింగ్‌ను కేటాయించింది. దీనితో, దాని అనుబంధ సంస్థ యుకేర్‌ఎడ్జ్ గ్లోబల్ లిమిటెడ్ ద్వారా గ్లోబల్ స్కేల్ రేటింగ్స్ స్పేస్‌లోకి ప్రవేశించిన మొదటి భారతీయ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీగా అవతరించింది. పాండమిక్ తరువాత దేశం బలమైన ఆర్థిక పునరుద్ధరణ మౌలిక సదుపాయాల అభివృద్ధిపై పెరిగిన ప్రాధాన్యత కారణంగాకేర్‌ఎడ్జ్ గ్లోబల్ భారతదేశానికి దీర్ఘకాలిక విదేశీ కరెన్సీ రేటింగ్‌ను అందించింది. ఔట్‌లుక్ సాధారణ ప్రభుత్వ రుణంలో అంచనా వేయబడిన తగ్గింపుకు కారణమవుతుంది, అయినప్పటికీ క్రమంగా, ఆరోగ్యకరమైన నామ మాత్రపు వృద్ధికి సహాయం చేస్తుంది ఆర్థిక ఏకీకరణపై దృష్టిని కొనసాగించింది. CareEdge ప్రకారం, GDPకి సాధారణ ప్రభుత్వ రుణం దాని ప్రస్తుత స్థాయి దాదాపు 80% నుండి 78% FY30 నాటికి 35 నాటికి 73.5%కి పడిపోతుంది. అయినప్పటికీ, ఇప్పటికీ ఎలివేట్ చేయబడిన సాధారణ ప్రభుత్వ రుణం బలహీనమైన రుణ స్థోమత కీలకమైన క్రెడిట్ పరిమితులుగా మిగిలి ఉన్నాయని విశ్వసిస్తోంది. కేర్‌యుఎడ్జ్ గ్లోబల్ ప్రకారం, భారతదేశం క్రెడిట్ మదింపు దాని పెద్ద విభిన్న ఆర్థిక నిర్మాణంతో పాటు దాని ఆరోగ్యకరమైన వృద్ధి పనితీరు ద్వారా లాభాలను పొందుతుంది. రాబోయే కొన్ని సంవత్సరాలలో వృద్ధిని 6.5–7% పరిధిలో అంచనా వేస్తోంది. అదనంగా, భారతదేశం అధిక విదేశీ మారక నిల్వలు తక్కువ స్థాయి బాహ్య రుణాలు దాని మొత్తం క్రెడిట్ ప్రొఫైల్‌కు మద్దతు ఇచ్చే అనుకూలమైన బాహ్య స్థితికి దోహదం చేస్తాయి. అయినప్పటికీ, మొత్తం ప్రభుత్వ రుణం అధిక స్థాయి తక్కువ రుణ స్థోమత కారణంగా ఈ ప్రయోజనాలు ప్రతిసమతుల్యతను కలిగి ఉంటాయి. చమురు దిగుమతులపై ఎక్కువగా ఆధారపడటం (సుమారు 85%) తక్కువ తలసరి ఆదాయం కారణంగా, దేశం ప్రపంచ చమురు ధరలకు షాక్‌లకు గురయ్యే అవకాశం ఉంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మిస్టర్ మెహుల్ పాండ్యా, గ్రూప్ కేర్‌యుఎడ్జ్ ఇలా అన్నారు, "ప్రపంచ నాలెడ్జ్–ఆధారిత సంస్థగా మారే దిశగా మా ప్రయాణంలో ఇది మాకు ఒక ముఖ్యమైన మైలురాయి. భారతదేశం ఆర్థిక ప్రభావం పెరిగేకొద్దీ, భారతీయ కంపెనీ ఈ డొమైన్‌లోకి ప్రవేశించడం సమయానుకూలమైనది సముచితమైనది. ఈ వెంచర్‌కు గొప్ప బాధ్యత ఉందని అర్థం చేసుకుని, స్వతంత్ర నిష్పాక్షికమైన అంచనాలను అందించడం పట్ల మేము పూర్తి నిబద్ధతతో ఉన్నాము. కేర్‌యుఎడ్జ్ రేటింగ్‌లు అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల గురించిన సూక్ష్మ అవగాహనను ప్రదర్శిస్తాయి – ఇది నేటి సంక్లిష్ట ప్రపంచ ఆర్థిక వాతావరణంలో అమూల్యమైన దృక్పథం. సార్వభౌమాధికార రేటింగ్‌ల పద్ధతిలో, ముఖ్యంగా ఆర్థిక వ్యవస్థల వృద్ధి సామర్థ్యాన్ని పెట్టుబడి అవసరాలను అంచనా వేయడంలో పారదర్శకతను కలిగి ఉండటం చాలా ముఖ్యం అని మేము విశ్వషిస్తున్నాము. ఇది మేము కేటాయించిన రేటింగ్‌లలో ప్రతిబింబిస్తుంది. దాని మొదటి సోవరిన్ రేటింగ్ చర్యలో, కేర్‌యుఎడ్జ్ గ్లోబల్ 39 దేశాలకు క్రింది రేటింగ్‌లను కేటాయించింది: AAA నుండి జర్మనీ, నెదర్లాండ్స్, సింగపూర్ స్వీడన్‌బీ AA+ ఆస్ట్రేలియా, కెనడా USAకి AA- ఫ్రాన్స్, జపాన్, కొరియా, UAE UK A+ పోర్చుగల్, %A% నుండి చైనా స్పెయిన్‌బీ A-, మలేషియా థాయిలాండ్‌బీ BBB నుండి బోట్స్వానా, ఇండియా ఫిలిప్పీన్స్‌బీ BBB నుండి ఇండోనేషియా, ఇటలీ మారిషస్‌బీ BBB- మెక్సికో, మొరాకో పెరూబీ నుండి బ్రెజిల్, కొలం బియా, గ్రీస్ వియత్నాంబీ నుండి దక్షిణాఫ్రికాకు నుండి టర్కీకిబీ నుండి నైజీరియాబీ నుండి ఈక్వెడార్ ఈజిప్ట్‌బీ CCC+ నుండి బంగ్లాదేశ్‌కు CCC నుండి అర్జెంటీనాకు నుండి ఇథియోపియాకు. శ్రీమతి రేవతి కస్తూరే, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, కేర్‌యుఎడ్జ్ రేటింగ్స్ ఇలా అన్నారు, "మా మెథడాలజీ పటిష్టంగా ఉంది అన్ని దేశాలలో స్థిరమైన థ్రెషోల్డ్‌లను ఉపయోగించడం ద్వారా అభివృద్ధి చెందిన అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు సమానమైన విధానాన్ని నిర్ధారిస్తుంది. మా విధానం ద్వారా ఉత్పత్తి చేయబడిన రేటింగ్‌లు పెట్టుబడిదారులకు మద్దతునివ్వడంతో పాటు వివిధ దేశాలు మార్కెట్‌లపై దృక్కోణాల పరిధిని మెరుగుపరుస్తాయి. కేర్‌ఎడ్జ్ సోవరిన్ రేటింగ్స్ మెథడాలజీలో సోవరిన్ క్రెడిట్ యోగ్యతను నిర్ణయించడానికి ఐదు విస్తృత అంశాల కింద విశ్లేషణ ఉంటుంది. ఈ అంశాలు ఆర్థిక నిర్మాణం – స్థితిస్థాపకత (25% వెయిటేజీ), ఆర్థిక బలం (25% వెయిటేజీ), బాహ్య స్థానం –లింకేజీలు (16.67% వెయిటేజీ), ద్రవ్య –ఆర్థిక స్థిరత్వం (16.67% వెయిటేజీ), ఇన్‌స్టిట్యూషన్స్ క్వాలిటీ ఆఫ్ గవర్నెన్స్ (16.67% వెయిటేజీ). ఈ అంశాల్లోప్రతిదాని అంచనా అనేక పారామితుల చారిత్రక ఊహించిన భవిష్యత్ ధోరణుల పరిశీలనపై ఆధారపడి ఉంటుంది. రజనీ సిన్హా, చీఫ్ ఎకనామిస్ట్, కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ ఇలా అన్నారు, "ఇటీవలి సంవత్సరాలలో భారతదేశం డిజిటల్ ఇండియా, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్, గతి శక్తి వంటి అనేక కార్యక్రమాల అమలుతో బలమైన సంస్కరణ నిబద్ధతను ప్రదర్శించింది. ఆర్థిక వ్యవస్థ పోటీతత్వాన్ని బలోపేతం చేయడం, పెరుగుతున్న అంతర్జాతీయ వాణిజ్యం మౌలిక సదుపాయాల వ్యయంపై పెరిగిన శ్రద్ధపై ప్రభుత్వం దృష్టి సారించడం సానుకూలాంశాలు.

# ఎడెల్విస్ లైఫ్ వారి సిడిఓ: వినియోగదారుడి ప్రాప్యతను మెరుగుపరచుటకు భౌగోళిక నైపుణ్యాలతో భాగస్వాములను కలుపుకోవడం



**న్యూఢిల్లీ– నవభూమి:** తన పంపిణీ సామర్థ్యాలను బలోపేతం చేసుకునే ఆలోచనతో, ఎడెల్విస్ జీవిత బీమా దేశవ్యాప్తంగా తన ఫుట్‌ప్రింట్ ను విస్తరించుటకు వినియోగదారుడి ప్రాప్యతను పెంచడం కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాలను చేసుకుంటోంది, అని చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ అనూప్ సేథ్ అన్నారు. నిర్దిష్ట ప్రాంతాలలో లేదా చిన్న వినియోగదారు విభాగాలలో నైపుణ్యాన్ని అందించే సంస్థలపై కంపెనీ దృష్టి సారిస్తోంది. "చిన్న రంగాలలో ప్రత్యేకత కలిగిన లేదా భౌగోళిక నైపుణ్యాలు కలిగిన సంస్థలతో భాగస్వామ్యం కలుపుకోవడం ద్వారా మా ఉనికిని మరింతగా విస్తరించాలని మేము ఆలోచిస్తున్నాము. మా అనుభవములో, మా వినియోగదారులకు మరింత వ్యక్తిగతీకరించబడిన, అవసర–ఆధారిత ఆఫర్లను రూపొందించుటకు ఇటువంటి భాగస్వాములు మాకు ప్రత్యేకమైన పోటీ ప్రయోజనాన్ని ఇస్తూ అవగాహనలను అందిస్తారు," అని సేథ్ అన్నారు. ఇటీవలి కాలములో, లైఫ్ ఇన్సూరర్ ఈస్?ఏఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లతో 2 బ్యాంక్?అస్యూరెన్స్ భాగస్వామ్యాలను చేసుకుంది. ఈ రెండు బ్యాంకులు వరుసగా, కేరళ పంజాబ్ లలో భౌగోళికంగా మంచి పట్టు ఉంది. ఎఫ్?వై24లో, కంపెనీ బ్యాంక్?అస్యూరెన్స్ ఛానల్ వ్యాపారములో 21% వరకు వ్యాపారము చేశారు. "ప్రస్తుతం మాకు ఆరోగ్యకరమైన సమతుల్యమైన పంపిణీ మిక్స్ ఉంది. మా భాగస్వామ్యాలను విస్తరించడముపై దృష్టి ఉంచుతూ, అదే సమయములో మేము ప్రస్తుతం ఉన్న మా భాగస్వాములలో ఉత్పాదకతను పెంచడము గురించి కూడా దృష్టి సారిస్తున్నాము. వినూత్న ఉత్పత్తులు సర్వీస్ ఉత్కృష్టతల సమ్మేళనము ఆన్ బోర్డింగ్ నుండి అమ్మకాల–అనంతర సర్వీస్ వరకు – మమ్మల్ని ఉన్నత స్థానము వైపుకు నడిపించుటలో కీలక పాత్ర పోషించింది. నిరంతర వినియోగదారు అనుభవాన్ని క్రియాశీలకం చేయుటకు మా భాగస్వాములు అందరికి ఉన్నతమైన సేవలను అందించుటకు మేము కట్టుబడి ఉన్నాము," అని సేథ్ చెప్పుకొచ్చారు. ఎఫ్‌వై24 లో, కంపెనీ తన అత్యధిక క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి, 99.23% ని, ఒక 13వ నెల పెర్సిస్టెన్సీ రేషియోను 56 నెట్ ప్రమోటర్ స్కోర్ నివేదించింది.

# రెండు ప్రపంచాల మధ్య: తల్లిదండ్రులు పిల్లలకు ఆర్థిక ప్రణాళికను సమతుల్యం చేయడం

**అనూప్ సేథ్, చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్, ఎడెల్విస్ లైఫ్ ఇన్సూరెన్స్**

**న్యూఢిల్లీ– నవభూమి:** 40లలో నా జీవిత ప్రయాణము అనేక మెలికలు మలుపుతో సాగింది. నా కెరీర్, వ్యక్తిగత లక్ష్యాలు కుటుంబము అన్నీ క్రమబద్ధంగా ఉన్నాయని నేను అనుకునేంతలో కొత్త సవాళ్ళు ఎదురయ్యేవి. నా పిల్లలు వృద్ధులవుతున్న నా తల్లిదండ్రులకు ఒక సురక్షితమైన భవిష్యత్తును నిర్ధారించడం వీటిన్నటిలోకి చాలా పెద్దది. వృద్ధులవుతున్న తల్లిదండ్రుల సహకరించడం పెరుగుతున్న పిల్లల డిమాండ్స్ మధ్య నలిగిపోయే ఈ 'శాండ్విచ్ జనరేషన్' లో చాలామందికి ఇది తెలిసిన సత్యం. ఈ వాస్తవంలో జీవిస్తూ, ఇది అంత సులభమైనది కాదని నేను చెప్పగలను. మన పొదుపులను మించిపోయే ప్రమాదం అతి పెద్ద ఆందోళన. స్వల్పకాలిక దీర్ఘకాలిక బాధ్యతలను సమతుల్యం చేసుకుంటూ పెరుగుతున్న జీవన ఖర్చులను ఎదుర్కోవాలి, ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో. ఈ సమతుల్యం చేయడం అనే చర్యకు కేవలం పెట్టుబడులే కాకుండా అంతకుమించిన సమగ్ర ప్రణాళిక అవసరం ఉంటుంది.

ఈ సంతులనములో మీకు మార్గదర్శకంగా ఉండే ఒక హేతుబద్ధమైన వ్యూహము ఇక్కడ ఇవ్వబడింది:

ఫ్యామిలీ–ఫస్ట్ ఫండింగ్: ఇతర ఖర్చుల కంటే ముందు మీ కుటుంబ అవసరాల కోసం మీ ఆదాయములో కొంత భాగాన్ని పక్కన పెట్టడానికి ప్రాధాన్యత ఇవ్వండి. అంటే మీ ఆర్థిక ప్రణాళికలో మొదటి చర్యగా ఆవశ్యక కుటుంబ–సంబంధ ఆర్థిక లక్ష్యాల కొరకు నిధులు కేటాయించడం, ఉదా–తల్లిదండ్రుల ఆరోగ్యసంరక్షణకు పిల్లల చదువు కోసం. ఇన్?కమ్ స్ట్రీమ్: అదనపు ఆర్థిక భద్రతను అందించుటకు, ఆస్తిపై అద్దెలు లేదా ఇతర వ్యాపారాల వంటి అదనపు ఆదాయ వనరులను వృద్ధి చేసుకోండి. దీనిని భవిష్యత్ అవసరాలు లేదా అనుకోని ఖర్చుల కొరకు కేటాయించవచ్చు. ఇది మీరు మీ బాధ్యతలను నిర్వహించుటలో సహాయపడుతుంది. నావిగేట్ ఇన్వెస్ట్మెంట్స్: వివిధ ఆర్థిక లక్ష్యాలను నెరవేర్చుకొనుటకు మీ పెట్టుబడులను ఈక్విటీలు, డెట్ రక్షణ ఉత్పత్తులలో విభజించండి. దీని వలన మీరు మీ డబ్బును అంతటిని ఒకేచోట పెట్టుబడి పెట్టకుండా రిస్క్?లను నిర్వహించుకుంటూ రిటర్న్ ఆప్టిమైజ్ చేయగలుగుతారు డెయిలీ రివ్యూ: కొత్తగా ఏర్పడే అవసరాలకు అనుగుణంగా ఉండేలా ఎప్పటికప్పుడు అంచనావేసుకోండి మీ ఆర్థిక వ్యూహాన్ని సరిచేయండి. జీవితం అనూహ్యమైనది ఒక ఫ్లెక్సిబుల్ ప్లాన్ మీ ఆర్థిక లక్ష్యాలు పట్టాలు తప్పకుండా మార్పులకు అనుగుణంగా ఉండేందుకు సహాయపడుతుంది.

# ది మెంటల్ వెల్‌బీయింగ్ పారడాక్స్: 'ఫీల్ గుడ్ విత్ ఫియామా' మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024



**న్యూఢిల్లీ–నవభూమి:** –మానసిక ఆరోగ్య సంభాషణలుకు సంబంధించిన చర్చలు జరుగుతున్న ఈ సమయంలో, 'ఫీల్ గుడ్ విత్ ఫియామా మెంటల్ వెల్‌బీయింగ్ సర్వే 2024' పేరిట ఐటీసీ భారతదేశంలో మానసిక ఆరోగ్యంపై అవగాహనలు, వాస్తవాలను అన్వేషించడాన్ని నాల్గవ ఏడాది కూడా కొనసాగించింది. నీల్సన్ ఐక్యూ సహకారంతో నిర్వహించిన ఈ సమీక్ష భారతదేశంలో మానసిక క్షేమం కోసం అవగాహన, వైఖరి ప్రవర్తనల ల్యాండ్‌స్కేప్‌ను ఆవిష్కరిస్తుంది. వృత్తిపరమైన మద్దతును పొందడంలో నిరంతర అడ్డంకులను సూచిస్తూ మానసిక క్షేమం అవసరాన్ని గుర్తించడంలో ఇది ప్రగతిశీలతను ప్రతిబింబిస్తుంది.

అవగాహన పెరుగుతున్నప్పటికీ, చాలా మంది వ్యక్తులు ఇప్పటికీ తమ సమస్యను అధిగమించడంలో నిశ్శబ్దంగా పోరాడుతున్నారు. వారి మానసిక శ్రేయస్సు గురించి బహిరంగంగా చర్చించేందుకు లేదా వృత్తిపరమైన సహాయం కోరడానికి వెనుకాడుతున్నారు. పోరాటాన్ని తక్కువ చేసి చూపే ధోరణి ఉంది, లేదా తీవ్రమైన మానసిక అనారోగ్యంతో బాధపడుతున్న వారి కోసం మాత్రమే సహాయం కోరడం అనే నమ్మకం ఉంది. ఇది తరచుగా వృత్తిపరమైన మద్దతును ఆలస్యం చేస్తుంది. అవగాహనకు, చర్య మధ్య ఉన్న అంతరంపై ఒక కీలకమైన ప్రశ్నను లేవనెత్తుతుంది: సమాచారం అంగీకారాన్ని ఇచ్చే తరంలో, నిజమైన శ్రేయస్సుకు మార్గంగా చికిత్సను స్వీకరించేందుకు చాలా మంది ఇప్పటికీ ఎందుకు వెనుకాడుతున్నారు? ఈ సమీక్ష ఈ ప్రశ్నను మరింత లోతుగా పరిశోధించి, వైరుధ్యాన్ని వెల్లడించింది. సమీక్షకు స్పందించిన వారిలో 83% మంది మానసిక ఆరోగ్య సమస్యల విషయాన్ని మాట్లాడేందుకు సిగ్గుపడాల్సిన అవసరం లేదని విశ్వసిస్తే, 81% మంది తాము చికిత్స తీసుకుంటున్నామని ఇతరులకు చెప్పడానికి సిగ్గుపడుతున్నారు. మేము సాధారణంగా మానసిక ఆరోగ్య సమస్యలను ఎక్కువగా అంగీకరిస్తున్నప్పటికీ, సహాయం కోరే చర్య ఇప్పటికీ గ్రహించిన సామాజిక తీర్పు భారీ బరువును కలిగి ఉంటుంది. తీర్పు ఈ స్వాభావిక భయం వ్యక్తులు వారి మానసిక క్షేమం గురించి బహిరంగ సంభాషణలను కలిగి ఉండకుండా నిరోధిస్తుంది. ఈ ఏడాది సమీక్షకు స్పందించిన 80% జెన్ జీ వారి తల్లిదండ్రులు చికిత్సలో తమకు మద్దతు ఇస్తారని విశ్వసిస్తున్నారు. సన్నిహిత సామాజిక వర్గాల్లో పెరుగుతున్న అంగీకారం ఉండగా, మానసిక ఆరోగ్య సంభాషణలను సాధారణీకరించడానికి ఇది ఒక ముందడుగు అని చెప్పవచ్చు. సమీక్షలో పాల్గొన్న వారిలో 77% మంది దీనిని ఖరీదైనదిగా భావిస్తున్నారు. అలాగే చికిత్సను కోరుకోవడానికి ఖర్చు ఒక ప్రధాన నిరోధకంగా ఉంది. వర్చువల్ థెరపీ అనేది మరింత అందుబాటులో సరసమైన ప్రత్యామ్నాయం. ముఖ్యంగా, మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న లేదా కుటుంబ సభ్యులను కలిగి ఉన్న సమీక్షకు స్పందించిన వ్యక్తులలో 52% జెన్ జీ ఇప్పు

# చరిత్ర తిరగ రాసిన హీరో మోటోస్పోర్ట్స్ ఫిమ్ వరల్డ్ ర్యాలీ రెయిడ్ నూతన ఛాంపియన్ రోస్ బ్రాంచ్!




**న్యూఢిల్లీ– నవభూమి:** పపంచంలోనే అతిపెద్ద మోటార్‌సైకిళ్లు స్కూటర్‌ల తయారీదారు– హీరో మోటోకార్ప్ మోటార్‌స్పోర్ట్ బృందం హీరో మోటోస్పోర్ట్స్ టీమ్ ర్యాలీ, నేడు ర్యాలీ డు మారోక్ 2024 చివరి ఫినిష్ లైన్‌ను అధిగమించగా, రాస్ బ్రాంచ్ కొత్త ఫిమ్ వరల్డ్ ర్యాలీ–రైడ్ ఛాంపియన్‌గా నిలిచారు. ఈ రేసు ఫిమ్ వరల్డ్ ర్యాలీ–రైడ్ ఛాంపియన్‌షిప్ 2024లో 5వ చివరి రౌండ్.

అత్యధిక ఛాంపియన్‌షిప్ పాయింట్లతో దృఢంగా ముగించిన హీరో రైడర్ రాస్‌ను అందరూ 'కలహరి ఫెరారీ' అని ముద్దుగా పిలుచుకుం టారు. అతను 2024 సీజన్ ప్రారంభం నుంచి తన కెరీర్–బెస్ట్ పెర్ఫార్మెన్స్‌లలో కొన్నింటిని ప్రదర్శించారు. జనవరిలో, అతను డాకర్ 2024లో మొత్తంగా 2వ స్థానంలో నిలవడం ద్వారా హీరో మోటోస్పోర్ట్స్‌కు మొట్టమొదటి డాకర్ పోడియంను అందించగా, ఇది మొదటి రౌండ్. ఒక నెల అనంతరం, బోట్స్వానన్ అబుదాబి డెసర్ట్ ఛాలెంజ్‌లో ఛాంపియన్‌షిప్‌లో 2వ స్థానంలో నిలిచి, ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో చ1 స్థానానికి చేరుకున్నాడు. అతను ర్యాలీ రైడ్ పోర్చుగల్ (ఏప్రిల్), డెసాఫియో రూటా 40, అర్జెంటీనా (జూన్) రెండింటిలోనూ మొత్తంమీద 5వ స్థానంలో నిలిచాడు. ఈ విశేషమైన పరంపర ఈ వారం మొరాకోలో రౌండ్ 5 ముగిసే వరకు రాస్ ఆధిక్యతను కొనసాగించేందుకు సహాయపడింది. చివరికి అతను గౌరవనీయమైన కిరీటాన్ని బహుమతిగా అందుకునేందుకు బాటలు పరిచింది. మోటార్‌బైక్‌ల ప్రపంచ ఛాంపియన్‌షిప్ ర్యాలీ 2003 నాటిది కాగా, అప్పటి నుంచి 10 మంది రైడర్‌లు తమ పేర్లను ఫిమ్ చరిత్ర పుస్తకాలలో పొందుపరిచారు. రాస్ బ్రాంచ్ ఈ ప్రతిష్టాత్మక జాబితాలో పదకొండవ రైడర్‌గా చేరారు– ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న మొదటి ఆఫ్రికన్ రైడర్ కూడా నిలిచారు. చరిత్రలో తమ చెరగని ముద్ర వేస్తూ, టీమ్ హీరో మోటోస్పోర్ట్స్ వారి 8వ ఏడాది రేసింగ్‌లో రేసింగ్ కీర్తి శిఖరానికి చేరుకుంది. జట్టుకు ఇది మొదటి ఫిమ్ వరల్డ్ టైటిల్. ఇది ఈ ఏడాది డాకర్‌ను గెల్చుకునేందుకు చాలా చేరువలో ఉంది. నేటి విజయం క్రీడా చరిత్రలో భారతీయ తయారీదారుల స్థానాన్ని సుస్థిరం చేసింది. ఇది ఫిమ్ వరల్డ్ టైటిల్‌ను సంపాదించిన ఆరవ తయారీదారుగా నిలిచి, పెద్ద పాత జట్ల పెద్ద లీగ్‌లో చేరింది. అదే విధంగా 2014 నుంచి వారు నిర్వహిస్తున్న కేటీఎం గ్రూప్ (కేటీఎం, గ్యాస్‌గ్యాస్ హుస్క్‌వర్నాతో కూడిన) ప్రపంచ ఛాంపియన్‌షిప్ పరంపరను బ్రేక్ చేసిన మొదటి జట్టుగా కూడా హీరో నిలిచింది.

ర్యాలీ డు మారోక్ 25వ ఎడిషన్‌లో, జట్టు హీరోకి ముగ్గురు రైడర్‌లు ప్రాతినిధ్యం వహించారు: రాస్ బ్రాంచ్, నాచో కార్నెజో సెబాస్టియన్ బుహ్లర్. మరక్కెచ్ వద్ద సూటిగా నాంది పలికిన అనంతరం వర్షాలు, వరదల నుంచి ఊహించని సవాళ్లతో ర్యాలీ సాహసోపేతమైన మలుపు తిరిగింది. కొట్టుకుపోయిన భూభాగం మరింత ప్రమాదకరంగా మారింది. దీని ఫలితంగా అనేక మంది పోటీదారులు ప్రమాదాలు, గాయాలతో మధ్యలోనే పోటీ నుంచి విరమించుకున్నారు. హీరో రైడర్ సెబాస్టియన్ బుహ్లర్ క్రాష్ తర్వాత స్టేజ్ 2లో నిష్క్రమించారు. బ్రాంచ్ కార్నెజో పోరాటాన్ని కొనసాగించారు. గ్రాండ్ సహారా మీదుగా దాదాపు 2500 కిలోమీటర్లు కవర్ చేస్తూ, 6–రోజుల ర్యాలీ అల్జీరియా సరిహద్దుకు సమీపంలో ఉన్న మెంగూబ్–బౌర్ఫా వద్ద ముగిసింది. ఈ వారం హీరో క్యాంప్‌లో నిజమైన టీమ్ స్పిరిట్‌ను, సోదరభావాన్ని హృదయపూర్వకంగా ప్రదర్శించింది. ఛాంపియన్‌షిప్‌లో రాస్ సమీప పోటీదారు గాయం కారణంగా రేసు నుంచి తప్పుకున్న అనంతరం, అతను ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ను గెలిచేందుకు కేవలం ర్యాలీని ముగించాల్సిన అవసరం ఉందని అర్థమైంది. లీడింగ్ స్టార్‌కి సురక్షితమైన ముగింపుని నిర్ధారించేందుకు మొత్తం జట్టు సమలేఖనం చేయడంతో, నాచో కార్నెజో రాస్‌కు వింగ్‌మ్యాన్ విధులను నిర్వహించాలని నిర్ణయించుకున్నాడు. తన స్వంత రేసు ప్రదర్శనను పట్టించుకోకుండా, చిలీకి చెందిన ఔత్సాహికుంతా రాస్ పక్కనే ఉండిపోయారు. రాస్ ఏదైనా సమస్యలో కూరుకుపోయినట్లయితే, ఒక సూచన ఇవ్వగానే క్షణంలో సహకారాన్ని అందించేందుకు సిద్ధమయ్యారు. ఈ ఐకానిక్ విజయంతో, హీరో మోటోస్పోర్ట్స్ గ్లోబల్ స్టేజ్‌ని జయించాలనే తన దృష్టిలో ఒక అడుగు ముందుకు వేసింది. అలాగే, 2016లో రూకీ టీమ్‌గా ప్రారంభించి, 2024లో సాధించిన విజయాల పుష్కలం భారతీయ తయారీదారుల ఇంజినీరింగ్ పరాక్రమం, నిరంతర కృషి క్రీడ పట్ల అంకితభావాన్ని చాటి చెబుతుంది. ప్రపంచ ఛాంపియన్‌షిప్ విజయం 2025 సీజన్‌కు సిద్ధమవుతున్నప్పటికీ, జట్టుకు శక్తివంతమైన ప్రేరణగా ఉపయోగపడుతుంది – ఇది వచ్చే జనవరిలో శక్తివంతమైన డాకర్ ర్యాలీతో ప్రారంభంకునుంది. వోల్ఫ్‌గ్యాంగ్ ఫిషర్, టీమ్ మేనేజర్, హీరో మోటోస్పోర్ట్స్ టీమ్ ర్యాలీ: "ఇది మన కీర్తి క్షణం – క్రీడా చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటుంది. రాస్, మా ప్రకాశించే స్టార్ మా అత్యంత ఖరీదైన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌ని ఇంటికి తీసుకువచ్చారు. పరిమిత వనరులు పెద్ద కలలతో కూడిన చిన్న సెటప్‌గా– ఈ క్షణానికి మా ప్రయాణం సరిగ్గా 8 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. నేను రాస్ పట్ల చాలా సంతోషంగా ఉన్నాను. మా బృందం ఏళ్లుగా స్థిరమైన కృషి, అంకితభావంతో సాధించిన దాని గురించి నిజంగా గర్వపడుతున్నాను. మా అత్యుత్తమ డాకర్ ప్రదర్శన ఆధారంగా, మేము ఏడాది మొత్తం అధిక–పనితీరు పరంపరను కొనసాగిస్తూ, అబుదాబి డెసర్ట్ ఛాలెంజ్‌ను గెలుచుకోవడంతో పాటు ర్యాలీ రైడ్ పోర్చుగల్‌లో 2వ స్థానంలో నిలిచాము.

ర్యాలీ డు మారోక్ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉండగా, చివరి సవాలును ఎదుర్కొనేందుకు మొత్తం జట్టు ముందుకు వచ్చింది.

# ఇప్పట్లో టారిఫ్‌లు పెంచం: బీఎస్ఎన్ఎల్

**న్యూఢిల్లీ– నవభూమి:** ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఇప్పట్లో టారిఫ్ చార్జీలు పెంచేది లేదని స్పష్టంచేసింది. ఇప్పటికే టెలికం దిగ్గజాలు జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు టారిఫ్ చార్జీలను 30 శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే. దీనిపై బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ రవి మాట్లాడుతూ..సమీప భవిష్యత్తులో టారిఫ్ చార్జీలను పెంచాలనుకోవడం లేదని, ప్రస్తుతం కస్టమర్ల సంతోషాన్ని, వారి విశ్వాసాన్ని గెలుచుకోవడానికి ప్రయత్నాలను వేగవంతం చేసినట్లు చెప్పారు. కంపెనీకి చెందిన నూతన లోగోను టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వచ్చే ఏడాది లక్ష 4జీ సైట్లను నెలకొల్పాలనుకుంటున్నట్లు, భవిష్యత్తులో 5జీగా మారనున్నాయన్నారు. నూతన సేవల వివరాలు..

స్పామ్ బ్లాకర్స్: స్పామ్ రహిత నెట్‌వర్క్‌ను అందించేందుకుగాను సంస్థ కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. మోసపూరిత ఎస్ఎంఎస్‌లు, కాల్స్‌ను ముందుగా గుర్తించి, ఆటోమేటిక్ వాటిని బ్లాక్ చేయనున్నది.

ఐపీ టీవీ: ఫైబర్ ఆధారిత ఇంటర్నెట్ లైవ్ టీవీ సర్వీసులను కూడా అందుబాటులోకి తీసుకురాబోతున్నది. దీంతో ఎఫ్‌టీటీహెచ్ యూజర్లకు 500 వరకు ప్రీమియం చానెళ్లను అందించనున్నది.

ఏ సమయంలోనైనా సిమ్: సిమ్‌లకోసం ప్రత్యేక కియోస్క్ కేంద్రాలను నెలకొల్పుతున్నది. ఈ కేంద్రాల్లో సిమ్ యాక్టివేషన్, కేవైసీ ఇంటిగ్రేషన్ చేసుకోవచ్చును.



## 81 వేలకు తులం పుత్తడి..లక్ష రూపాయలు దాటిన కిలో వెండి



**న్యూఢిల్లీ- నవభూమి:** బంగారం ధర భగభగమండుతున్నది. రోజుకొక రికార్డు స్థాయికి చేరుకుంటున్న అతి విలువైన లోహాలు మంగళవారం మరో మైలురాయికి చేరుకున్నాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పుత్తడి ధర మరో రూ.350 ఎగబాకి రూ.81 వేలకు చేరుకున్నది. అలాగే కిలో వెండి ఏకంగా రూ.1,500 అధికమై లక్ష రూపాయలు పలికింది. దేశీయంగా పండుగ సీజన్‌తోపాటు అంతర్జాతీయ మార్కెట్లో ర్యాలీ జరగడం వల్లనే ధరలు పెరుగుతున్నాయని ఇల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. రికార్డు స్థాయికి ధరలు చేరుకోవడంతో కొనుగోళ్లు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉన్నదని బులియన్ వర్తకులు హెచ్చరిస్తున్నారు.

## ఎలక్షన్ సమీపిస్తున్న వేళ.. ట్రంప్ "ఖాతా"లో మరో కలికితురాయి!




**అమెరికా:- నవభూమి:** అమెరికా అధ్యక్ష ఎన్నికల సందడి కేవలం ఆ దేశంలోనే కాకుండా ప్రపంచం మొత్తం చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే. అమెరికా అగ్రరాజ్యం కావడంతో ఈ ప్రెసిడెంట్ ఎలక్షన్ పై ప్రపంచ దేశాల దృష్టి నెలకొంది. ఈ ఎన్నికల్లో గెలుపుపై అటు రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్, డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారీస్ లు ధీమాగా ఉన్నారు. గెలుపు తమదే అంటే తమదే అంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. మరోపక్క ట్రంప్ కు ఎలాన్ మస్క్ భారీ ఆర్థిక సాయం చేయగా!... హారిస్ కు మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ మద్దతుగా నిలిచారు.. భారీ విరాళం ప్రకటించారు! ఈ సమయంలో అత్యంత సంపన్నుల జాబితాలో ట్రంప్ చోటు దక్కించుకున్నారు.అవును... ఎన్నికలు సమీపిస్తున్న వేళ అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కి గుడ్ న్యూస్ వినిపించింది. ఇందులో భాగంగా... ప్రపంచంలోని అత్యంత సంపన్నుల జాబితాలో ట్రంప్ చోటు దక్కించుకున్నారు. ప్రస్తుతం ఈ యూఎస్ మాజీ ప్రెసిడెంట్ సంపద 6.5 బిలియన్ డాలర్లుగా ఉంది.ఈ మేరకు బ్లూమ్ బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం... ప్రపంచంలోని 500 మంది సంపన్నుల జాబితాలో ట్రంప్ 481వ స్థానంలో ఉన్నారు. ట్రంప్ సెప్టెంబర్ చివర్లో మీడియా - టెక్నాలజీ గ్రూపులోని "ట్రూత్" సోషల్ మీడియా షేర్లు మూడు రెట్లు పెరిగాయి. దీంతో.. ఆయన సంపద 6.5 బిలియన్లకు పెరిగింది.ఇక ఈ జాబితాలో 240 బిలియన్లతో.. ట్రంప్ మద్దతుదారుడు ఎలాన్ మస్క్ ఉండగా.. కమలా హారిస్ కు సపోర్ట్ చేసే ఎన్జీవో కు భారీ విరాళం ప్రకటించి, తన మద్దతు తెలిపిన బిల్ గేట్స్ %వి%162 బిలియన్లతో ఆరో స్థానంలో నిలిచారు. ఇక ఈ జాబితాలో టాప్ 10 సంపన్నుల్లో తొమ్మిది మంది అమెరికా నుంచే ఉండటం గమనార్హం.

## "కిల్ మస్క్స్ ట్విట్టర్"... హారిస్ టీమ్ పై సంచలన ఆరోపణలు!



**న్యూఢిల్లీ- నవభూమి:** అధ్యక్ష ఎన్నికల వేళ అగ్రరాజ్యం అమెరికా ఆసక్తికర పరిణామాలు తెరపైకి వస్తున్నాయి. రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు వారి మద్దతు దారుల నుంచి సంచలన ఆరోపణలు తెరపైకి వస్తున్నాయి. ఈ సందర్భంగా... ఎక్స్‌కు చెందిన డెయిలీ న్యూస్ వేదిక ఓ సంచలన విషయాన్ని పంచుకుంది. ఇందులో భాగంగా... ఎక్స్ ని తొక్కేయాలని హారిస్ టీమ్ ప్లాన్ చేస్తుందంట. ఎక్స్ (ట్విట్టర్) ను అణచివేయాలని డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ టీమ్ ప్లానింగ్ చేసిందని.. ఆమె టీమ్ లో బ్రిటన్ కు చెందిన పొలిటికల్ ఆపరేటివ్ మోర్గాన్ మెకస్వీనీ ఒకరని.. అతడు "సెంటర్ ఫర్ కౌంటరింగ్ డిజిటల్ హేట్" అనే సంస్థను నిర్వహిస్తున్నాడని.. ఇదే సమయంలో.. బ్రిటన్ ప్రధాని పార్టీతో కూడా సన్నిహిత సంబంధాలు ఉన్నాయని సంచలన ఆరోపణలు తెరపైకి వచ్చాయి. ఈ నేపథ్యంలో సెంటర్ ఫర్ కౌంటరింగ్ డిజిటల్ హేట్ సంస్థకు చెందిన పత్రాలను "ది డిస్ ఇన్ఫర్మేషన్ క్రానికల్" సంస్థ బహిర్గతం చేసిందని చెబుతున్నారు. ఇదే సమయంలో.. "కిల్ మస్క్స ట్విట్టర్" పేరిట ఉన్న దీనిలో ఎక్స్ ను ఆర్థికంగా స్థిరపరచడంతో పాటు.. ప్రకటనలు ఇచ్చేవారిని భయపెట్టడం వంటివీ ఉన్నాయని పేర్కొన్నారు. దీంతో... ఈ తాజా పరిణామాలపై ఎలాన్ మస్క్ స్పందించారు. ఇందులో భాగంగా... ఇది అమెరికాలో క్రిమినల్ చట్టాలను ఉల్లంఘిస్తూ, ఎన్నికల్లో జోక్యం చేసుకొనే అంశం ఉందని అన్నారు. ఇదే సమయంలో... సెంటర్ ఫర్ కౌంటరింగ్ డిజిటల్ హేట్, దాని దాతలపైనా పోరాడతామని పేర్కొన్నారు. కాగా.. రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కు ఎలాన్ మస్క్ అండగా నిలిచిన సంగతి తెలిసిందే. ట్రంప్ కు మస్క్.. ఫైనాన్షియల్ గా, మోరల్ గా, మెంటల్ గా, మొదలైన విధాలుగా సపోర్ట్ గా ఉంటున్నారని అంటున్నారు! మరోవైపు.. తాను ప్రెసిడెంట్ అయితే మస్క్ ను తన సలహాదారుడిగా నియమించుకోవాలని ట్రంప్ కూడా సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది!

## జగన్‌పై తల్లీ,చెల్లి విజయమ్మ, షర్మిల రాసిన లేఖ విడుదల


12 September 2024

Sri Y.S. Jaganmohan Reddy

Dear Jagan Anna,

**అమరావతి-నవభూమి:** ఆస్తిపాస్తులపై వైఎస్ఆర్ కుటుంబంలో తీవ్ర అలజడి మొదలైందని జగన్ కేసుతో బహిర్గతమైంది. తమపై కేసు వేసిన వైఎస్ జగన్ సొంత చెల్లెలు, తల్లి విజయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రేమ ఆప్యాయతలతో బదిలీ చేసిన ఆస్తులను ఎలా అడుగుతారని ఘాటుగా లేఖ రాశారు. తండ్రి వైఎస్సార్ ఆదేశాలకు అనుగుణంగా తాము నడుచుకుంటుంటే జగన్ మాత్రం ఆస్తులపై కన్నేశారని మండిపడ్డారు. ఈ సందర్భంగా జగన్‌కు తల్లీకూతుళ్లు రాసిన లేఖ తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. అయితే ఆ లేఖను తెలుగుదేశం పార్టీ విడుదల చేయడం కలకలం రేపింది. జగన్ వ్యక్తిగత విషయాలపై టీడీపీ స్పందించడం చర్చనీయాంశమైంది.

ఆస్తి పంపకాలపై వైఎస్ జగన్ బుధవారం కేసు దాఖలు చేయడంతో సాయంత్రం షర్మిల, విజయమ్మ స్పందించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌కు బహిరంగ లేఖ రాశారు. లేఖలో జగన్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తూనే కుటుంబ బంధానికి విలువనిస్తే జగన్ మాత్రం దారుణంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తండ్రి వైఎస్సార్ ఆదేశాలకు తూట్లు పొడుస్తున్నారని జగన్‌పై షర్మిల, విజయమ్మ మండిపడ్డారు.

'మీరు ఇటీవల నాకు పంపిన లేఖపై నేను తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నా. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబ వనరుల ద్వారా సంపాదించిన ఆస్తులన్నింటినీ తన నలుగురు మనవళ్లకు సమానంగా పంచాలని నిర్ద్వంద్వంగా ఆదేశించిన విషయం నేను మీకు గుర్తు చేస్తున్నా. మీరు ఆ షరతుకి అంగీకరిస్తున్నాని ఆ సమయంలో మాకు హామీ ఇచ్చారు. కానీ రాజశేఖర్ రెడ్డి మరణం తర్వాత మీరు ఆ షరతుకి నేను అంగీకరించనంటూ నిరాకరించారు. భారతి సిమెంట్స్, సాక్షి ఇలా తన జీవితకాలంలో రాజశేఖర్ రెడ్డి సంపాదించిన ఆస్తులన్నీ తన నలుగురు మనవళ్లు సమానంగా పంచుకోవాలని ఆనాడే స్పష్టంగా చెప్పారు. వీటన్నిటికీ మన అమ్మ సాక్షి మాత్రమే కాదు మన మధ్య జరిగిన పరస్పర ఒప్పందాలన్నీ గమనించింది కూడా' అని వైఎస్ షర్మిల గుర్తుచేశారు.

## ఓరియంట్‌పై అదానీ కన్ను.. సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యానికి పావులు



**న్యూఢిల్లీ- నవభూమి:** అదానీ కన్ను పడిందంటే చాలు అది భస్మం కావాల్సిందే.. అన్నట్టు సాగుతున్నది ఆయన తీరు. దేశీయ వ్యాపార సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా ఎదుగుతున్న గౌతమ్ అదానీ.. సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే పలు సిమెంట్ కంపెనీలను హస్తగతం చేసుకున్న అదానీ తాజాగా తన కన్ను ఓరియంట్ సిమెంట్‌పై పడింది. దక్షిణాదితోపాటు ఉత్తరాది మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వేగంగా ప్రణాళికలు రచిస్తున్నారు. దీంట్లో భాగంగానే సీకే బిర్లా గ్రూపునకు చెందిన ఓరియంట్ సిమెంట్‌ను రూ.8,100 కోట్లతో కొనుగోలు చేయడానికి ముందుకొచ్చారు.

దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ తయారీగా వెలుగొందుతున్న అంబుజా సిమెంట్.. సీకే బిర్లాతోపాటు నిర్దిష్ఠ వాటాదారులకు చెందిన 46.8 శాతం వాటాను రూ.3,791 కోట్లతో కొనుగోలు చేయబోతున్నది. దీంతోపాటు మరో 26 శాతం వాటాను ఓపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కొనుగోలుకు అయ్యే నిధులను అంతర్గత వనరుల ద్వారా సేకరిస్తున్నది. ఈ ఏడాది అంబుజా కొనుగోలు చేసిన రెండో ఒప్పందం ఇది కావడం విశేషం. ఓరియంట్‌కు దేశవ్యాప్తంగా ఉన్న రెండు ప్లాంట్ల కెపాసిటీ 85 లక్షల టన్నులు. దీంతో అంబుజా సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 97.4 మిలియన్ టన్నులకు చేరుకోనున్నది. 2028 నాటికి దేశవ్యాప్తంగా 140 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న అదానీ గ్రూపు చిన్న స్థాయి సంస్థలను కొనుగోలు చేస్తున్నది. తన పోటీ సంస్థయైన అల్ట్రాటెక్ సిమెంట్ కెపాసిటీ 149.5 మిలియన్ టన్నులు.

**చిన్న సంస్థలే లక్ష్యం**

సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలడం లేదు దేశీయ కుబేరుడు గౌతమ్ అదానీ. ఇప్పటికే పలు చిన్న స్థాయి సంస్థలను తన ఖాతాలో వేసుకున్న ఆయన..ప్రస్తుతం తన కన్ను మధ్యస్థాయి సంస్థలపై పడింది. మూడు నెలల క్రితం హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న పెన్నా సిమెంట్‌ను కొనుగోలు చేసిన ఆయన తాజాగా అతిపెద్ద సంస్థయైన అల్ట్రాటెక్‌ను ఢీ కొట్టడానికి సిద్ధమయ్యారు.

**ఓరియంట్ వివరాలు**

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కర్నాటకలోని చిత్తాపూర్, రాజస్తాన్‌లో ప్లాంట్లు ఉన్నాయి.
ఈ మూడు ప్లాంట్ల కెపాసిటీ 85 లక్షల టన్నులు. మరో 81 లక్షల టన్నుల కెపాసిటీ కలిగిన ప్లాంట్లు సిద్ధమవుతున్నాయి.
రాజస్థాన్‌లోని చిత్రఘడ్ వద్ద అధిక నాణ్యత కలిగిన లైమ్‌స్టోన్ గని కూడా ఉన్నది. దీంతో మరో 60 లక్షల టన్నుల కెపాసిటీ కూడా అందుకోనున్నది.

**అదానీ గ్రూపు కొనుగోలు చేసిన సంస్థలు..**

హైదరాబాద్‌కు చెందిన పెన్నా సిమెంట్‌ను రూ.10,422 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు ఈ ఏడాది జూన్‌లో ప్రకటించింది.
సౌరాష్ట్రకు చెందిన సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను రూ.5,185 కోట్లతో హస్తగతం చేసుకుంటున్నట్లు గతేడాది డిసెంబర్‌లో ప్రకటించింది.
2022లో అంబుజా సిమెంట్‌ను రూ.51 వేల కోట్లతో మెజార్టీ వాటాను కొనుగోలు చేసింది. ఆ తర్వాతి క్రమంలో వాటాను 63 శాతానికి పెంచుకున్నది.
సిమెంట్ విభాగాన్ని మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోళ్లు జరిపాం. దీంతో వచ్చే రెండేండ్లకాలంలో అంబుజా ప్లాంట్ల కెపాసిటీ మరో 30 మిలియన్ టన్నులు పెరగనున్నది. సిమెంట్ వ్యాపారాన్ని విస్తరించడానికి ఇది దోహదం చేయనున్నది.

## ఈ ఉప ముఖ్యమంత్రులు ముఖ్యమంత్రులు అవుతారా ?



**న్యూఢిల్లీ- నవభూమి:** దేశంలో జమిలి ఎన్నికల మీద వాడిగా వేడిగా చర్చ అయితే సాగుతోంది. అది ఎంతవరకూ పాజిబుల్ అన్నది కూడా అంతా తలో రకంగా ఆలోచన చేస్తున్నారు. జమిలి ఎన్నికలు అంటే ఇపుడున్న ప్రభుత్వాలు అయిదేళ్ళ పాటు ఉండవన్న మాట. మధ్యలో కూలుతాయి. మరి అదే జరిగితే తొందరగా ఎన్నికలు వస్తాయి. దాంతో అధికారం మీద కుర్చీల మీద కొత్త వారికి కూడా ఆశలు పెరుగుతాయి. రేసులో కొత్త వారు కూడా దూసుకుని వస్తారు. ఇదిలా ఉండగా దక్షిణాదిన పవర్ ఫుల్ ఉప ముఖ్యమంత్రులు ఉన్నారు. వీరందరినీ ఫ్యూచర్ సీఎంలుగా కూడా వారి అనుచరులు చెప్పుకుంటున్నారు. కాబోయే సీఎంలు వీరే అని కూడా అభిమాన జనం గొంతెత్తి నినదిస్తున్నారు కూడా. చిత్రమేంటి అంటే వీరంతా ఏకైక ఉప ముఖ్యమంత్రులుగా ఆయా రాష్ట్రాలలో చలామణీ అవుతున్నారు. సీఎంలతో సమానంగా గౌరవ మర్యాదలు అందుకుంటున్నారు. హస్తినలో బిజీ బిజీగా ఆంధ్రా మంత్రులు... ఎవరు ఏ పనుల్లో అంటే..? ముందుగా చూస్తే కర్ణాటకలో ముఖ్యమంత్రి అవుతారు అని అంతా అనుకున్న డీకే శివకుమార్ సిద్దరామయ్య ముఖ్యమంత్రిత్వంలో ఉప ముఖ్యమంత్రిగా అయ్యారు. ఆయన ఏనాటికి అయినా సీఎం అవుతారు అని ఆయన అనుచరులు గట్టిగా నమ్ముతూంటారు. 2028లో ఇక్కడ ఎన్నికలు షెడ్యూల్ ప్రకారం జరగాల్సి ఉంది. అయితే జమిలి ఎన్నికలు వస్తే 2026 చివరిలో కానీ 2027 మొదట్లో కానీ ఎన్నికలు తోసుకుని వస్తాయి. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ గెలిస్తే డీకే శివకుమార్ డిప్యూటీ సీఎం నుంచి సీఎం గా ప్రమోట్ అవుతారు అని అంటున్నారు. అదే విధంగా తెలంగాణాలో రేవంత్ రెడ్డి సీఎం అయితే డిప్యూటీ సీఎం గా భట్టి విక్రమార్క ఉన్నారు. ఆయన కూడా సీఎం రేసులో చాలా గట్టిగా నిలబడ్డారు. ఆయనకు చాన్స్ ఉందని అంతా అంటున్నారు కూడా. జమిలి ఎన్నికలు అంటూ జరిగితే ఇక్కడ కూడా 2028లో జరగాల్సిన ఎన్నికలు ముందే వస్తాయి. దాంతో ఉప ముఖ్యమంత్రి సీటు నుంచి భట్టి విక్రమార్క ముఖ్యమంత్రి అవుతారు అని ఆయన అనుచర వర్గం లెక్కలేసుకుంటోంది అని అంటున్నారు. ఇక ఏపీలో చూసుకుంటే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉంటే పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు. పవన్ సీఎం కావాలని ఆయన అనుచరులు బలంగా కోరుకుంటున్నారు. ఈసారికి డిప్యూటీ సీఎం అయినా వచ్చేసారికి పవనే సీఎం అని ఆయన అనుచర వర్గం గట్టిగా నమ్ముతోంది. ఏపీలో 2029లో షెడ్యూల్ ప్రకారం ఎన్నికలు జరగాల్సి ఉంది. జమిలి ఎన్నికలు వస్తే కనుక మరో రెండేళ్ళు ముందుగానే వస్తాయి. దాంతో పవన్ కళ్యాణ్ కి ముఖ్యమంత్రి చాన్స్ కచ్చితంగా ఉంటుందని నమ్ముతున్న వారే హెచ్చుగా ఉన్నారు జనసేనలోపలా బయటా కూడా. తమిళనాడులో చూసుకుంటే ఇటీవలే స్టాలిన్ తన కుమారుడు ఉదయనిధిని ఉప ముఖ్యమంత్రిగా చేశారు. షెడ్యూల్ ప్రకారం 2026లోనే ఇక్కడ ఎన్నికలు జరగాలి. జమిలి ఎన్నికలు జరిగినా జరగకపోయినా తమిళనాడులో అయితే ఆ టైం కి ఎన్నికలు తప్పవు. ఆ ఎన్నికలు జరిగి డీఎంకే మరోమారు అధికారంలోకి వస్తే కనుక ఉదయనిధి ముఖ్యమంత్రి అవడం గ్యారంటీ అని అంటున్నారు. అంటే ఈ నలుగురు డిప్యూటీలలో గ్యారంటీగా ముఖ్యమంత్రి అయ్యేది జమిలితో సంబంధం లేకుండా ఉదయనిధి అని అంటున్నారు. చిత్రమేంటి అంటే ఒకేసారి కీలకమైన నాలుగు రాష్ట్రాలలో ఉప ముఖ్యమంత్రులుగా ఉన్న వారు అంతా అత్యంత శక్తిమంతులు అందరూ సీఎం క్యాండిడేట్లు. చాన్స్ దొరికితే చాలు వారిదే సింహాసనం అన్నట్లుగానే పొలిటికల్ సీన్ అయితే ఉంది మరి. జమిలి ఎంత మంది ఆసలను తీరుస్తుందో చూడాల్సి ఉంది.

## పాక్‌తో సయోధ్యే పరిష్కారం.. మెహబూబా ముఫ్తీ పాత పాట



**శ్రీనగర్-నవభూమి:** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, రక్తపాతంపై పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ పాత పల్లవే అందుకున్నారు. ఉగ్రవాదం, రక్తపాతానికి తెరపడాలంటే భారత్, పాక్ మధ్య సయోధ్య ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు. అక్టోబర్ 20న గందేర్‌బల్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ షానవాజ్ దర్ నివాసానికి మెహబూబా ముఫ్తీ బుధవారంనాడు వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ, ఇరుదేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుపోయారని అన్నారు.

"రెండు దేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. వారి ప్రాణాలు, ఆస్తులు, ప్రతీదీ కోల్పోతూ బాధితులుగా మారుతున్నారు. మన పేద కార్మికులు సైతం బాధితులవుతున్నారు. డాక్టర్ షానవాజ్ కూడా ఈ తరహా బాధితుడే" అని మెహబూబా ముఫ్తీ అన్నారు.మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేసినట్టుగానే ఇరుదేశాలు (భారత్-పాక్) కలిసి కూర్చుని సయోధ్య సాధించడం ఒక్కటే మార్గమని, అలాకాకుంటే ఇలాంటి దాడులు కొనసాగుతూనే ఉంటాయని మాజీ సీఎం అన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగినంత కాలం జమ్మూకశ్మీర్ ప్రజలు బాధితులుగానే మిగిలిపోతారన్నారు. ముఫ్తీ మాత్రమే కాదు...జమ్మూకశ్మీర్‌లోని ప్రతి ఒక్కరూ ఈ యుద్ధానికి తెరపడాలని కోరుకుంటున్నారని అన్నారు. రెండు దేశాలు మాట్లాడుకుని జమ్మూకశ్మీర్‌ను రక్తపాతం చెర నుంచి విడిపించాలని సూచించారు. దీనికి ముందు, డాక్టర్ షానవాజ్ దర్ కుటుంబ సభ్యులను జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సైతం పరామర్శించారు. గందేర్‌బల్‌లోని టన్నెల్ నిర్మాల కార్మికులపై గత ఆదివారంనాడు ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరో నలుగురు, డాక్టర్ షానవాజ్ తీవ్రమైన గాయాలతో చికిత్సపొందుతూ మరణించారు.

## ఉద్ధవ్ ఠాక్రేకి సీఎం పోస్ట్ దక్కేనా ?




**న్యూఢిల్లీ-నవభూమి:** మహారాష్ట్రలో ఎన్నికలు నవంబర్ 20న జరగనున్నాయి. గట్టిగా నెల రోజుల టైం లేదు. అయితే అభ్యర్థుల ఎంపిక దగ్గరే పార్టీలు ఉన్నాయి. కాంగ్రెస్ ఎన్సీపీ శరద్ పవార్ పార్టీ, ఉద్ధవ్ ఠాక్రే శివసేన ఉన్న మహా వికాస్ ఆఘాడీ కూటమిలో సీట్ల పంచాయతీ సాగుతోంది. మొత్తం 288 అసెంబ్లీ సీట్లు కలిగిన మహారాష్ట్రలో సింహభాగం తీసుకోవాలని కాంగ్రెస్ చూస్తోంది.తనకే ఎక్కువ సీట్లు కావాలని కాంగ్రెస్ పట్టుబడుతోంది. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కి ఎక్కువ ఎంపీ సీట్లు దక్కాయి. దాంతో పాటు కాంగ్రెస్ ఇమేజ్ పొలిటికల్ గా పెరిగింది దాంతోనే మహా రాష్ట్ర ఎన్నికలను ఎదుర్కొంటామని భావిస్తోంది. దాంతో పాటు మహా వికాస్ ఆఘాడీ కూటమి గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని తీసుకోవాలని కాంగ్రెస్ పట్టుదలగా ఉంది. ఈ కారణాలతోనే మొత్తం 288 సీట్లలో 125 సీట్లు తమకు కావాలని పట్టుబడుతోంది. అయితే శివసేన నుంచి దీనిని అభ్యంతరం వ్యక్తం అవుతోంది. మొత్తం 288 అసెంబ్లీ సీట్లలో చేరో వంద సీట్లను శివసేన కాంగ్రెస్ తీసుకుని ఆ మిగిలిన 88 సీట్లను ఎన్సీపీ శరద్ పవార్ కి ఇవ్వాలని శివసేన ప్రతిపాదిస్తోంది. అయితే శివసేన బలం ఏక్ నాథ్ షిండే పార్టీని చీల్చిన తరువాత బాగా తగ్గిపోయిందని కాంగ్రెస్ భావిస్తోంది. దాంతో పాటు తమకు గతం కంటే జనాదరణ అధికంగా ఉందని అంచనా వేసుకుంటోంది. మరో వైపు చూస్తే కాంగ్రెస్ సీఎం ఈసారి తప్పనిసరిగా కావాల్సిందే అన్నది ఆ పార్టీ పట్టుదలగా ఉందిట. 2019లో ఎన్నికలు జరిగినపుడు శివసేన బీజేపీ కలసి పోటీ చేశాయి. అపుడు సీఎం పోస్టు దగ్గరే తేడా వచ్చి శివసేన బీజేపీ పొత్తు నుంచి బయటకు వచ్చి కాంగ్రెస్ ఎన్సీపీలతో చేతులు కలిపింది. ఆ విధంగా ఉద్ధవ్ థాక్రేకి అనూహ్యంగా సీఎం సీటు దక్కింది. రెండేళ్ల పాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. కానీ గట్టిగా నిలబెట్టుకోలేక పోయారు. అయితే ఈసారి కూడా తనకే సీఎం పదవి కావాలని ఆయన కోరుకుంటున్నారు. కూటమిలో శివసేన ఆధిపత్యం చూపించాలని చూస్తోంది. దానికి కాంగ్రెస్ నుంచి బ్రేకులు వేస్తున్నారు. మరో రెండు రోజులలో సీట్ల పంపకం ఒక కొలిక్కి వస్తుందని మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ నానా పటోలే చెబుతున్నారు. అయితే శివసేన ఉద్ధవ్ ఠాక్రే వర్గానికి చెందిన సంజయ్ రౌత్ మాత్రం కాంగ్రెస్ శివసేన చెరి సగం సీట్లు తీసుకోవాల్సిందే అని అంటున్నారు. మరి ఈ రకంగా పేచీలు కనుక సాగితే మాత్రం మొత్తం కూటమి ప్రయోజనాలకే ఇబ్బంది అవుతుందని అంటున్నారు. ఏది ఏమైనా మహా ఎన్నికల్లో అటు బీజేపీ కూటమి కూడా సీట్ల సర్దుబాటు చేసుకోలేక సతమతం అవుతోంది. ఆ పార్టీ కూడా 145 సీట్లను తాను తీసుకుని మిగిలినవి మిత్రులైన శివసేన ఏక్ నాథ్ షిండే వర్గానికి అలాగే ఎన్సీపీ అజిత్ పవార్ వర్గానికి ఇవ్వాలని అనుకుంటోంది. ఇలా రెండు జాతీయ పార్టీలు అయిన కాంగ్రెస్ బీజేపీలు సీట్ల సర్దుబాటు విషయంలో రాజీ పడకపోవడమే కాకుండా ఈసారి సీఎం సీటు మాదే అని అంటున్నాయి. ప్రాంతీయ పార్టీల పల్లకీని తాము మోయబోమని తామే ఈసారి పల్లకీ ఎక్కుతామని కాంగ్రెస్ బీజేపీ చేస్తున్న ప్రయత్నాలు మహా ఎన్నికల్లో ఏ మేరకు ఫలిస్తాయన్నది చూడాల్సిందే.

## టెర్రర్ ఫండింగ్‌పై ద్వంద్వ ప్రమాణాలు.. చైనాకు మోదీ చురకలు



**కజాన్‌ - నవభూమి:** ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు."ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్ధవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి" అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని (రాడికలైజేషన్) సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు.

## 77 శాతం చిన్నారులకు పౌష్టికాహారం దూరమే



**న్యూఢిల్లీ-నవభూమి:** డబ్ల్యూహెచ్‌ఓ సూచించినట్లుగా 6-23 నెలల వయస్సు గల 77 శాతం మంది పిల్లలకు(భారత్) పౌష్టికాహారం అందట్లేదని ఓ అధ్యయనం పేర్కొంది. దేశంలోని మధ్య ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా ఉందని చెప్పింది. ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇది మరీ అధికంగా ఉందని చెప్పింది. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను అంచనా వేయడానికి కనీస ఆహార వైవిధ్యం స్కోర్‌ను ఉపయోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. తల్లిపాలు, గుడ్లు, చిక్కుళ్ళు, గింజలతో సహా పోషకాలు కలిగిన ఇతర ఆహార పదార్థాలు అందని వారిని అధ్యయనంలో చేర్చింది. 2019-21 (%చీఖీనూ%-5) నుండి జాతీయ కుటుంబ, ఆరోగ్య సర్వే డేటాను విశ్లేషించడం ద్వారా, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్‌తో పరిశోధకులు ఓ విషయాన్ని కనుగొన్నారు.

## అనుమతి తీసుకోవాలని తెలియదు

**న్యూఢిల్లీ- నవభూమి:** దేశ రాజధాని న్యూఢిల్లీలోని రిడ్జ్ ప్రాంతంలో చెట్లు నరికివేతకు సంబంధించి కోర్టు అనుమతి తీసుకోవాలనే విషయం తనకు తెలియదని సుప్రీంకోర్టుకు లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా తెలిపారు. బుధవారం సుప్రీంకోర్టుకు ఎల్జీ అఫిడవిట్‌ను సమర్పించారు. రిడ్జ్ ప్రాంతంలో చెట్లు నరికివేతకు తాము ఎటువంటి అనుమతి ఇవ్వలేదని కోర్టు స్పష్టం చేసింది. అయినా మీరు చెట్లు ఎందుకు నరికి వేశారని లెఫ్టినెంట్ గవర్నర్‌కు సుప్రీంకోర్టు సూటిగా ప్రశ్నించింది.



ఈ నేపథ్యంలో ఎల్జీ పైవిధంగా సమాధానమిచ్చారు.రిడ్జ్ ప్రాంతంలో 11 వందల చెట్లు నరికి వేసినట్లు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు అయింది. ఈ నేపథ్యంలో అక్టోబర్ 22వ తేదీ లోపు స్పందించాలంటూ ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారటీ(డీడీఏ)కి సుప్రీంకోర్టు డెడ్ లైన్ విధించింది. దాంతో ఎల్జీ అఫిడవిట్ దాఖలు చేశారు. డీడీఏకు చైర్ పర్సన్‌గా లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సెనా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. దాంతో సుప్రీంకోర్టుకు ఆయన అఫిడవిట్ సమర్పించారు.




# 'పుష్ప 2' స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ భామ.?

టాలీవుడ్ స్టార్ దర్శకుడు సుకుమార్ సినిమాలలో స్పెషల్ సాంగ్‌లు ఎంత ఫేమస్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తన మొదటి సినిమా ఆర్యలో మొదలైన ఈ సెంటిమెంట్ నాన్నకు ప్రేమతో సినిమాలో తప్ప ప్రతి సినిమాలో కొనసాగుతుంది. అ అంటే అమలాపురం, 36-24-36, రింగ రింగా, డియాలో డియాలా, జిగేల్ రాణి, లండన్ బాబు, ఊ అంటావా మావ.. సాంగ్‌లతో ప్రేక్షకులకు అలరించాడు. అయితే ఆయన దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం పుష్ప ది రూల్. ఐకానిక్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్ పుష్ప సినిమాకు సీక్వెల్‌గా వస్తుంది. రష్మిక మందాన్న కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 06న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాలో స్పెషల్ సాంగ్‌కు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.

ఈ సినిమాలో బాలీవుడ్ భామ శ్రద్ధ కపూర్ ఐటం సాంగ్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే స్త్రీ 2 సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకుంది ఈ భామ. అయితే పుష్పకి ఉన్న క్రేజ్‌కి శ్రద్ధ కపూర్ అయితేనే సరిగ్గా సరిపోతుందని అందుకనే స్త్రీ భామను ఇందులో తీసుకుబోతున్నట్లు సమాచారం.

నవచిత్ర




సాయి పల్లవి

స్టార్ హీరోయిన్ సాయి పల్లవి.. ప్రస్తుతం చేతి నిండా సినిమాలతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. టాలీవుడ్ లో యంగ్ హీరో నాగ చైతన్యతో తండేల్ చిత్రం చేస్తున్న ముద్దుగుమ్మ.. అటు బాలీవుడ్‌లో రామాయణం మూవీలో నటిస్తున్నారు. వాటితో పాటు మరికొన్ని ప్రాజెక్టుల్లో యాక్ట్ చేస్తున్నారు. ఇప్పుడు అమరన్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 31వ దీపావళి కానుకగా థియేటర్లలో సందడి చేయనున్నారు నేచురల్ బ్యూటీ.
కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్, సాయి పల్లవి లీడ్ రోల్స్ లో నటిస్తున్న అమరన్ మూవీని రాజ్ కుమార్ పెరియస్వామి తెరకెక్కిస్తున్నారు. భారత దివంగత ఆర్మీ మేజర్ ముకుంద్ వరదరాజన్ లైఫ్ స్టోరీ ఆధారంగా రూపొందిస్తున్నారు. ముకుంద్ వరదరాజన్‌గా శివ కార్తికేయన్ నటిస్తుండగా.. ఆయన భార్య ఇందు రెబెకా వర్గీస్‌గా సాయి పల్లవి కనిపించనున్నారు. ఇప్పటికే మేకర్స్ సాయి పల్లవి క్యారెక్టర్ గ్లింప్స రిను రిలీజ్ చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది.
అయితే తమిళంతో పాటు తెలుగులో కూడా అమరన్ మూవీ రిలీజ్ అవ్వనున్న విషయం తెలిసిందే. కా నీ

## సాయి పల్లవి ఉన్నా.. సౌండే లేదేంటి?


మేకర్స్ మాత్రం.. టాలీవుడ్ వెర్షన్ కు గాను ఇంకా ప్రమోషన్స్ స్టార్ట్ చేయలేదు. తమిళ వెర్షన్ పైనే ఎక్కువ ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తోంది. తెలుగులో ఇప్పటి వరకు ఎలాంటి ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించలేదు. మన దగ్గర సాయి పల్లవికి మంచి క్రేజ్ ఉన్నప్పటికీ.. ఆమె బ్రాండ్ ను యూజ్ చేసుకోలేదు! ఆమె ఫాలోయింగ్ ను దృష్టిలో పెట్టుకుని మేకర్స్ ప్లాన్ చేసినట్లు లేరు. తమిళంతో పాటు తెలుగు ట్రైలర్ ను ఈరోజు (అక్టోబర్ 23) సాయంత్రం ఆరు గంటలకు రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ రీసెంట్ గా తెలిపారు. ఆ తర్వాత ఏమైనా ఇంటర్వ్యూలు ఇచ్చే ప్లాన్ లో మేకర్స్ ఉన్నారేమో తెలియదు. ప్రస్తుతానికి మాత్రం ఎలాంటి సౌండ్ లేదు. అదే సమయంలో రజినీకాంత్ వేట్టయన్ మూవీలానే అమరన్ టైటిల్ తోనే సినిమాను తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. వేట్టయన్ మూవీ విషయంలో వచ్చిన కామెంట్లను మేకర్స్ పరిగణనలోకి తీసుకున్నట్లు లేరేమో! మరోవైపు, శివ కార్తికేయన్ కు తెలుగులో క్రేజ్ ఉన్నా.. మిగతా కోలీవుడ్ స్టార్ హీరోలు విజయ్, సూర్య తదితరులకు ఉన్నంత మార్కెట్ లేదు. ఆయన నటించిన సినిమాలు ఒక్కొక్కటి ఒక్క విధంగా రిజల్ట్‌ను అందుకున్నాయి. ఇప్పుడు కంటెంట్ పై నమ్మకంతో అమరన్‌ను తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా శివకార్తికేయన్, సాయి పల్లవితో పాటు అమరన్ టీమ్ తెలుగు ప్రమోషన్స్ పై ఇకనైనా దృష్టి పెట్టాలి.

# మలయాళంలో ఎంట్రీ ఇస్తున్న అనుష్క!



అరుంధతి సినిమాతో టాలీవుడ్ ఇండస్ట్రీని షేక్ చేసింది బెంగళూరు భామ అనుష్కాశెట్టి ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రికార్డుల వర్షం కురిపించడమే కాకుండా.. అప్పటివరకు వస్తున్న హారర్ సినిమాలకు ఒక ట్రెండ్ సెట్టర్‌గా నిలిచింది. ఆ తర్వాత మళ్లీ అలాంటి రేంజ్‌లో బాహుబలిలో కనిపించింది అనుష్కా. దేవసేన పాత్రలో కుంతల రాజ్యం యువరాణిగా.. బాహుబలి భార్యగా అలరించింది. అయితే బాహుబలి తర్వాత ఈ బ్యూటీ చాలా రోజులు గ్యాప్ తీసుకున్న విషయం తెలిసిందే. రీసెంట్‌గా నవీన్ పొలిశెట్టితో కలిసి మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో హిట్ అందుకుంది. ఈ చిత్రంలో పెళ్లి చేసుకోకుండా తల్లి కావాలి అనే కోరికతో ఉన్న యువతి పాత్రలో అనుష్కా అందరిని మెప్పించింది. అయితే ఈ సినిమా అనంతరం వరుస ప్రాజెక్టులను లైన్‌లో పెడుతుంది ఈ భామ. ఇప్పటికే క్రిష్ దర్శకత్వంలో వస్తున్న ఘట్టి సినిమాలో నటిస్తున్న ఈ భామ మలయాళంలో కథనార్‌అనే చిత్రంలో నటిస్తుంది. ఈ రెండు సినిమాలు ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుంది. త్వరలోనే ఈ మూవీ విడుదల తేదీకి సంబంధించి అప్‌డేట్‌లను కూడా ఇవ్వనున్నట్లు సమాచారం. మలయాళం కథనర్ విషయానికి వస్తే ఈ చిత్రం హారర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతున్నట్లు తెలుస్తుంది. జయసూర్య, ప్రభుదేవ, ప్రేమదేశం వినీత్ ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇవే కాకుండా అనుష్క నటించిన బ్లాక్ బస్టర్ మూవీ భాగమతికి కూడా సీక్వెల్ రాబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి పనులు మొదలుపెట్టినట్లు తెలుస్తుంది.

# జక్కన్న వేట మొదలైందిగా..

దర్శక దిగ్గజం రాజమౌళి నెక్స్ట్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో మూవీ చేయబోతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే కంప్లీట్ అయిపోయింది. భారీ బడ్జెట్ తో పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ గా ఈ చిత్రాన్ని కెఎల్ నారాయణ నిర్మించబోతున్నారు. సుమారు 1000 కోట్లకి పైగా బడ్జెట్ ఈ సినిమా కోసం కేటాయిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ మూవీ అఫీషియల్ ఎనౌన్స్‌మెంట్ ఎప్పుడు వస్తుందా అనే ,ఇప్పటికే మూవీ స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ అయిపోయింది. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ నడుస్తున్నట్లు తెలుస్తోంది. ఓ వైపు క్యాస్టింగ్ ఎంపికపై జక్కన్న ఫోకస్ చేస్తూనే మరో వైపు ఇతర పనులలో కూడా వేగం పెంచుతున్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం 29' సినిమాకి కావాల్సిన లొకేషన్స్ వేటలో రాజమౌళి ఉన్నారు. తాజాగా ఆయన ఫారెస్ట్ మధ్యలో జీప్‌లో కూర్చొని ప్రయాణం చేస్తోన్న వీడియోని రాజమౌళి తనయుడు కార్తికేయ షూట్ చేసి ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేశారు. ఈ వీడియోలో రాజమౌళి మహేష్ బాబు 'టక్కరిదొంగ' సినిమాలోని నలుగురికి నచ్చినది నాకసలే ఇక నచ్చదురో పాట వింటూ ప్రయాణం చేస్తున్నారు. సిచువేషన్‌కి తగ్గట్లుగానే ఈ పాటకూడా ఉందనే కామెంట్స్ ఆ వీడియోని చూసిన వారు చేస్తున్నారు. జక్కన్న అయితే విశ్రాంతి లేకుండా ' సినిమాకి సంబందించిన గ్రౌండ్ వర్క్ మొత్తం చేసుకుంటున్నట్లు ఈ వీడియో బట్టి అర్ధమవుతోంది. అయితే జక్కన్న ప్రయాణిస్తున్న ఫారెస్ట్ ఎక్కడిదనేది క్లారిటీ లేదు. - రాజా సాబ్ వచ్చేశాడు.. ఈసారి హారర్ కిక్ సూపర్ స్టార్ మహేష్ బాబు మూవీ కథ అమెజాన్ ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందని ఇప్పటికే చెప్పారు. అలాగే వరల్డ్ అడ్వాంచర్ ట్రావెలర్‌గా మహేష్ బాబు పాత్ర ఉండబోతోందని కన్ఫర్మ్ చేశారు. దానికి తగ్గట్లుగానే రియల్ లొకేషన్స్ లోనే మూవీ షూటింగ్ చేయడం కోసం ప్లాన్ చేస్తున్నారు. అందుకే లొకేషన్స్ వెతికే ప్రయాణం జక్కన్న మొదలెట్టినట్లు తెలుస్తోంది. ఇండియన్ బాక్సాఫీస్ హిస్టరీలోనే అత్యధిక బడ్జెట్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాతో రాజమౌళి వరల్డ్ వైడ్ గా ఎలాంటి అద్భుతాలు చేస్తాడనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ సినిమా కోసం చాలా మంది హాలీవుడ్ యాక్టర్స్ పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే పృథ్వీరాజ్ సుకుమారన్ పేరు ఓ కీలక పాత్ర కోసం వినిపించింది. ఈ సినిమా గురించి పూర్తిస్థాయిలో అప్డేట్ రావాలంటే జక్కన్న నుంచి క్లారిటీ వచ్చే వరకు వెయిట్ చేయాల్సిందే.

# ప్రభాస్ బర్త్ డే స్పెషల్.. ప్రశాంత్ నీల్ సలార్ 2 షూట్ షెడ్యూల్ ఇదే



క్రేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్ సలార్ ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటించిన సలార్ పార్టు 1 గ్రాండ్‌గా విడుదలై బాక్సాఫీస్ వద్ద వసూళ్ళ సునామి సృష్టించింది. ప్రభాస్ ఫ్యాన్స్‌తోపాటు మూవీ లవర్స్ సీక్వెల్ ప్రాజెక్ట్ సలార్ 2 ఎప్పుడు సెట్స్‌పైకి వెళ్తుందా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. సలార్ 2 అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోసం గ్లోబల్ స్టార్ పుట్టినరోజు సందర్భంగా ఆసక్తికర వార్త ఒకటి బయటకుంది.
ప్రభాస్ అభిమానులకు భారీ న్యూస్. ప్రభాస్ పుట్టినరోజు సందర్భంగా సలార్ 2 షూటింగ్ మొదలైంది. హెూంబలే ఫిలిమ్స్ ప్రకటించిన మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ సలార్ 2 చిత్రీకరణలో ప్రశాంత్ నీల్, ప్రభాస్, పృథ్వీరాజ్.. ప్రభాస్ ఈ షెడ్యూల్‌లో 20 రోజులపాటు పాల్గొనబోతున్నాడు.. అంటూ ఫిల్మ్ క్రిటిక్ తరణ్ ఆదర్శ్ ట్వీట్ చేశారు. సీక్వెల్‌ను హెూంబలే ఫిలిమ్స్ బ్యానర్‌పై విజయ్ కిరంగదూర్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. సలార్ 2ను 2025 డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నట్టు ఫిలిం నగర్ సర్కిల్ టాక్. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. త్వరలోనే సెట్స్‌లో కలుద్దాం.. అంటూ నటి శ్రియారెడ్డి ట్వీట్ చేసింది. సలార్ 2లో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. శ్రియారెడ్డి, టిన్ను ఆనంద్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మాలీవుడ్ యాక్టర్ షైన్ టామ్ చాకో కీలక పాత్రలో నటిస్తున్నాడని వార్తలు వస్తుండగా.. మేకర్స్ ఋంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# రేపటి నుంచి న్యూజిలాండ్‌తో రెండో టెస్టు.. టీమ్ఇండియా స్టార్ బ్యాటర్లు గిల్, పంత్ ఫిట్



**పూణె-నవభూమి:** స్వదేశంలో న్యూజిలాండ్‌తో గురువారం నుంచి పూణె వేదికగా జరగాల్సి ఉన్న రెండో టెస్టుకు భారత స్టార్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌తో పాటు వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఫిట్‌గా ఉన్నారని టీమ్ఇండియా అసిస్టెంట్ కోచ్ రియాన్ టెన్ డస్కటె అన్నాడు. తొలి టెస్టుకు ముందు గిల్ మెడ కండరాలు పట్టేయగా అదే మ్యాచ్‌లో కీపింగ్ చేస్తూ పంత్ మోకాలికి గాయమైంది. డస్కటె మాట్లాడుతూ.. 'జట్టులో అందరూ ఫిట్‌గా ఉన్నారు. గిల్ గత వారం బ్యాటింగ్ చేశాడు. కొంత అసౌకర్యంగా ఉన్నప్పటికీ రెండో టెస్టు నాటికి అతడు పూర్తిస్థాయిలో సిద్ధమవుతాడు. పంత్ ఫిట్‌గా ఉన్నాడు' అని తెలిపాడు. గిల్ రాకతో మిడిలార్డర్‌లో సర్ఫరాజ్ ఖాన్, రాహుల్ మధ్య తీవ్ర పోటీ నెలకొన్న నేపథ్యంలో పిచ్, పరిస్థితులకు అనుగుణంగా తుది జట్టును ఎంపికచేస్తామని డస్కటె తెలిపాడు.

ఢాకా: సొంతగడ్డపై దక్షిణాఫ్రికాతో ఢాకా వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో బంగ్లాదేశ్ కష్టాల్లో పడింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆతిథ్య జట్టును 106 పరుగులకే ఆలౌట్ చేసిన సఫారీలు బ్యాట్‌తోనూ మెరిశారు. వికెట్ కీపర్ బ్యాటర్ కైల్ వీరేన్ (114) శతకంతో విజృంభించగా వియాన్ మల్డర్ (54) హాఫ్ సెంచరీ చేశాడు. దీంతో ఆ జట్టు తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌటై 202 పరుగుల కీలక ఆధిక్యాన్ని దక్కించుకుంది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన బంగ్లా.. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 27.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 101 రన్స్ చేసింది. బంగ్లాదేశ్ ఇంకా 101 పరుగుల వెనుకంజలో ఉంది.

# టీడీసీఏ వల్లే హెచ్‌సీఏలో చలనం: అల్లీపురం వేంకటేశ్వర రెడ్డి

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధిని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదని తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) వ్యవస్థాపక అధ్యక్షుడు అల్లీపురం వేంకటేశ్వర రెడ్డి ఆరోపించారు. సోమవారం పాలమూరు స్టేడియంలో టర్ఫ్ వికెట్ నిర్మాణ పనులకు హెచ్‌సీఏ భూమి పూజ చేసిన నేపథ్యంలో ఆయన స్పందిస్తూ.. '60 ఏండ్లుగా హెచ్‌సీఏ ఏనా డూ తెలంగాణ జిల్లాలలో క్రికెట్ అభివృద్ధిని పట్టించుకోలేదు. క్రికెట్‌లో సత్తా, నైపుణ్యం కలిగిన గ్రామీణ క్రీడాకారులను విస్మరించింది. కానీ టీడీసీఏ ఏర్పడటంతోనే హెచ్‌సీఏలో చలనం వచ్చింది' అని అన్నారు.

నవక్రీడ

# తెలుగు టైటాన్స్‌కు వరుసగా రెండో ఓటమి..



**హైదరాబాద్-నవభూమి:** ప్రో కబడ్డీ లీగ్ 11వ సీజన్‌లో ఆతిథ్య తెలుగు టైటాన్స్‌కు వరుసగా రెండో పరాభవం ఎదురైంది. మంగళవారం రాత్రి స్థానిక జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో టైటాన్స్ 22-52తో జైపూర్ పింక్ పాంథర్స్ చేతిలో ఓడింది. జైపూర్ సారథి అర్జున్ దేశ్వాల్ ఏకంగా 19 పాయింట్లతో విజృంభించాడు. అతడితో పాటు అభిషేక్ (8), సుర్జీత్ (4) రాణించారు. వీళ్ల ధాటికి టైటాన్స్ నాలుగు సార్లు ఆలౌట్ అయింది. టైటాన్స్ తరఫున పవన్ సెహ్రావత్ (7), విజయ్ మాలిక్ (5) పోరాడారు. ఆట తొలి అర్ధభాగం మొదటి పది నిమిషాల్లో టైటాన్స్ ఆధిపత్యం ప్రదర్శించినా తర్వాత మ్యాచ్‌పై పట్టు కోల్పోయింది. రెండో భాగంలో జైపూర్ విజృంభణతో టైటాన్స్ డీలా పడింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**